


01-02-2026 సంపుటి -1 మార్చి సంచిక-3 రూ50/-



# సుమబాల

**అంతర్జాల పిల్లల మాసపత్రిక**




## సుమబాల పరివారం


సంపుటి :1 ఫిబ్రవరి 2026 సంచిక:2

**సంపాదకురాలు :అవుతు శ్రీవిద్య**

**సహ సంపాదకులు :ఈ శ్రీనివాస రెడ్డి**

**ముఖచిత్రం & ఏ ఐ చిత్రాలు :మోక్షదేవ్**

**గ్రాఫిక్స్:జ్ఞానిక**

**చందా వివరాలు:**

సంవత్సర చందా రూ 500 (ఆన్లైన్ )

సంవత్సర చందా రూ 1000 (ప్రింట్)

ప్రకటనలు , చందాలకు మరియు రచనలు ,అభిప్రాయాలు

పంపవలసిన చిరునామా

sumathibalapatrika@gmail.com

ప్రచురణ

**సుమతి పబ్లికేషన్స్**

(RC NO.:538/2006 )

హౌస్ నం :26 -46 -79,వేణుగోపాల నగర్,
గుంటూరు ,ఆంధ్రప్రదేశ్




# మా విన్నపం ...






**సుమబాల.. బాలల చేతిలో సుమమాల**

చక్కని కథలతో.. ధారావాహికలతో.. అందమైన రంగురంగుల బొమ్మలతో జనవరి – 2026 సంచిక మీ ముందుకు వచ్చేసింది.

అచ్చులో కూడా అందుబాటులో వుంది మీ అభిమాన సుమబాల పత్రిక.

అప్పటి చందమామను గుర్తుకు తెచ్చేలా ఉత్తమ సంస్కారాలతో, అలనాటి చందమామకు రచనలు చేసిన అతిరథ మహారథుల సహకారంతో సుమబాల సృష్టి జరిగింది.

మీ అందరి ప్రోత్సాహ సహకారాలతో ఈనాటి బాలలకు కూడా, ఆనాటి చందమామను పోలిన సుమబాల పరిచయం చెయ్యడం సాధ్య పడుతుంది. ఈ బాలలు కూడా తమ బాల్యంలోని మధురిమలను మరువలేని జ్ఞాపకాలుగా మనలాగే మార్చుకోనివ్వండి.

ఈ సందర్భంగా గాలిబ్ పలుకులు స్ఫురణకు వస్తున్నాయి –

దేవుడితో అంటాడు – ఉందో లేదో తెలియదు నీ స్వర్గం తిరిగిచ్చేయ్ నా బాల్యం. తిరిగిచ్చేద్దాము వారికి ఆ అందమైన బాల్యాన్ని సుమబాల వారి చేతికి అందించి.

మీ ప్రియమైన చిన్నారులకు ఈ సాహితీ చందమామను కానుకగా అందివ్వండి. వారి ముఖంలోని సంతోషపు వెలుగులను మీ గుండెల్లో నింపుకోండి.





# లోపలి పేజీలలో .....


## చిన్నకధలు:

1. మార్పు

2.సంకల్ప బలం

3.ముగ్గురు కొడుకులు

4.ఎవరు గెలిచారు

5. ముందడుగు

6. నీ స్నేహమే కావలి నాకు

7. అసూయ చాల చెడ్డది

8.హితోక్తి

9.గోతిలో నీతులు

10. పిచ్చమ్మ పంపకం

## పెద్ద కధలు :

1. ఆపరా బడవా

2. రామాయణం

## బాల గేయాలు:

1.ఆధునిక ఝాన్సి రాణులు

2.మాతృ భాష

3. వెలుగుకి వేకువళం

## బొమ్మల కధలు:

అల్లాఉద్దీన్ అద్భుత దీపం

పంచతంత్రం

రాము & రోబో

## సైన్సు కధలు:

గెలీలియో

## నీతి కధలు:

అక్బర్ బీర్బల్ కధలు

తెనాలి రామకృష్ణ కధలు

ముల్లా నసీరుద్దీన్ కధలు

నీతి చంద్రిక కధలు

భేతాళ కధలు

## ధారావాహికలు :

అంగదుడు

శివాజీ

## పోటీలు:

1.బొమ్మకు కధ

2.బొమ్మలు వేసి పంపండి

3. పజిల్





## ఇంకా ...

1.రోబో సంగతులు ,2.విహారి ,3.మెదడుకు మేత 4.వేమన పద్యాలు 5. సుమతీ శతకం 6.బొమ్మలు చేద్దాం 7. రంగులు వేద్దాం 8. కనుక్కోండి చూద్దాం 9. తేడాలు కనిపెట్టండి 10.చూడాల్సిన సినిమా 11.వండర్ కిడ్స్ 12. డబ్బు విలువ నేర్పుదాం






# వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడటం నేర్పుదాం

జంతువులు కాని, పక్షులు కాని వయసురాగానే తమంతట తాము బతకటం నేర్చుకుంటాయి. మనిషి కూడా అందుకు మినిహాయింపేమి కాదు. ఎవ్వరూ శాశ్వతంగా తమ తల్లిదండ్రుల మీద ఆధార పడి బతకాలని అనుకోరు. కాని దురద్రుష్ట వశాత్తూ నేటి యువతలో ఎక్కువ మంది తల్లిదండ్రల మీదే ఆధారపడి, ఏ పని చేయకుండా బ్రతికే వాళ్ళు ఎక్కువ అవుతున్నారు.

కంగారు జాతిలో పిల్లల్ని ఎక్కువ కాలం మోసే కంగారులను చూస్తుంటాము. అటువంటి కంగారు తల్లి దండ్రులు మన దేశం లో ఎక్కువ ఆవుతున్నారు. దీనికి కొంత కారణం మన సంస్కృతిలో భాగమైన కుటుంబ వ్యవస్థ, కుటుంబ సభ్యుల మధ్య నెలకొన్న బంధాలు, అనుబంధాలూ. ఎదిగి వచ్చి, ఎందుకు పనికి రాని బిడ్డలను నెత్తి మీద మోస్తూ అప్పుల పాలవుతున్న వాళ్ళు అనేక మంది ఉన్నారు .

15 సంవత్స రాలు వచ్చాయంటే, ఓటు హక్కు వస్తుంది అంటే నిన్ను ఈ దేశం పౌరుడిగా గుర్తించింది. దీని అర్ధం నీకాళ్ళ మీద నీవు నిలబడి నవ్వు బతకటమే కాక, నలుగురికి సహాయపడతావని.

చిన్నతనం నుంచే పిల్లలకు డబ్బు విలువ, శ్రమ విలువ తెలియచేప్పండి . గారాబం చెయ్యటం వాళ్ళ వాళ్ళు బాధ్యతలు తెలుసుకో లేరు .

శలవలు వచ్చినప్పుడు పిల్లలను ఏదన్న పనిలో పెట్టండి .దీనికి ఏమాత్రం నామోషి అవ్వకండి .వాళ్లకు వృత్తి విద్యలు కుడా అవసరం.

–సుమబాల



# తమాషాలెక్కలు



## గణిత వినోదం-1

పిల్లలూ!

మీకు తెలుసు కదా, మనమందరం గర్వించదగ్గ మన భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్తలు ఆర్యభట్ట, బ్రహ్మగుప్త,భాస్కరాచార్య,పింగళ, రామానుజన్ వంటి వారు ఎందరో ఉన్నారు. సరే వారిలో ఇపుడు రామానుజన్ గురించిన ఒక సంఖ్యా విశేషం తెలుసుకుందాం. బహుశా మీకందరికీ తెలుసనుకుంటున్నాను1729 ని రామానుజన్ సంఖ్య అంటారని. ఆ సంఖ్యని ఇపుడు మీ అందరి చేత రాబట్టిస్తాను చూడండి.మీ అందరూ చిన్న తెల్ల కాగితం, కలం పట్టుకుని సిద్ధమైపోండి లేదూ మీ దగ్గర మొబైల్ ఉంటే కాలిక్యులేటర్ ఆప్ ఓపెన్ చేయండి.

ఇపుడు పజిల్ ఏంటంటే మీకు నచ్చిన ఏ మూడు అంకెల సంఖ్య అయినా ఆ కాగితంపై వ్రాయండి( లేదూ మొబైల్ లో కాలిక్యులేటర్ లో టైప్ చేయండి). ఒక మూడు నాలుగు స్టెప్స్ లో మీరు ఎవరు ఏ మూడంకెల సంఖ్యను తీసుకున్నా చివరకు అందరిచే రామానుజన్ సంఖ్యను రాబట్టిస్తాను.

స్టెప్-1: ఆ మూడంకెల సంఖ్య పక్కన అదే మూడంకెల సంఖ్య వ్రాయండి.ఇపుడు అది ఒక ఆరంకెల సంఖ్య అవుతుంది.

స్టెప్-2: ఈ సారి ఈ ఆరంకెల సంఖ్యను 11 చే భాగించండి.

స్టెప్-3: భాగఫలాన్ని 19 చే గుణించండి.

స్టెప్-4: ఇప్పుడు వచ్చిన భాగఫలాన్ని మొట్టమొదటి గా తీసుకున్న మూడంకెల సంఖ్య చే భాగించండి.

అంతే రామానుజన్ సంఖ్య (1729) మీ అందరికీ ప్రత్యక్షం



ఉదా: మూడంకెల సంఖ్య= 521

ఆరంకెల సంఖ్య: 521521

ఈ ఆరంకెల సంఖ్యను11 చే భాగించగా భాగఫలం-47411

దీనిని 19 చేగుణించగా-900809

దీనిని మొదట తీసుకున్న 521 చే భాగించగా భాగఫలం- 1729

మరి మీరు మరికొన్ని మూడంకెల సంఖ్యలతో ప్రయత్నించండి

-కొమ్ముల వెంకట సూర్యనారాయణ

★★★



## కథ




# మార్పు

బలబద్రపురంలో బంగారయ్య అనే షావుకారు ఉండేవాడు. ఒక కొట్టుతో వ్యాపారం మొదలుపెట్టి సంవత్సరం పూర్తి కాకముందే మూడు కోట్లు ఏర్పాటు చేసి గొప్ప ధనవంతుడిగా మారాడు. రామయ్య అనే బీదవానికి తన కొట్టులో ఉద్యోగం ఇచ్చాడు. వ్యాపారం సజావుగా సాగిపోతుంది. ఒకరోజు అనుకోకుండా బంగారయ్య ఇంట్లో ఓ రాత్రి దొంగలు పడి బీరువాలో దాచిన పది తులాల బంగారు నగలు, ఓ లక్ష యాభై వేల నగదు దొంగిలించుటపోయారు. బీరువా తాళం చేతులు పెట్టే చోటు ఒక్క రామయ్యకు తనకు మాత్రమే తెలుసు. కాన రామయ్యనే దొంగతనం చేశాడని తలంచి షావుకారు అతన్ని పోలీసులకు పట్టించాడు. దాంతో రామయ్య జైలు పాలయ్యాడు. రామయ్య భార్య తన పుట్టింటికి వెళ్ళిపోయింది. చేయని దొంగతనానికి దొంగగా ముద్రపడిన రామయ్యను నేరం రుజువు కానందున కోర్టు నిర్దోషిగా భావించి అతన్ని విడుదల చేసింది.

విడుదలైన రామయ్య గ్రామం చేరుకున్నాడు. కానీ గ్రామస్తులంతా అతన్ని దోషిగానే చూస్తున్నారు. ఒంటరైనా తనకు బ్రతికే భారమైంది. ఇక అక్కడ ఉండబుద్ధి కాలేక భార్య గ్రామం కు పోదామని నిశ్చయించుకుని ఓ రాత్రి తెల్లవారుజామున ఆ గ్రామం విడిచి తాను అంగడి వీధిలో నుండి నడుచుకుంటూ పోతుండగా ఎవరో కొంతమంది ముసుగులు ధరించి బంగారయ్య ప్రధాను కొట్టు ముందు తచ్చాడటం గమనించాడు. వారు కొట్టు తాళాలను పగలగొట్టడం చూసి వెంటనే ఫోన్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాడు.

అంతేకాకుండా చుట్టుపక్కల ఇళ్ళ లోని వారందరినీ తలుపు కొట్టి నిద్రలేపి సమాచారం వారికి అందించాడు. జనమంతా కొట్టు దగ్గరికి వచ్చారు. అప్పటికే అక్కడ పోలీసులు, షావుకారు బంగారయ్య ఉండడం చూసి వారి దగ్గరికి వెళ్లారు. వచ్చిన జనాన్ని కొట్టు చుట్టుపక్కల కాపలాగా పెట్టి పోలీసులు కొట్టు లోపలికి ప్రవేశించి ఆ ముసుగు దొంగలను పట్టుకున్నారు. వారికి బేడీలు వేసి బయటకు తీసుకు వచ్చారు. అప్పుడు బంగారయ్య" మా కొట్లో దొంగలు పడ్డారని విషయం మీకు ఎలా తెలిసింది అని పోలీసులను ప్రశ్నించగా, రామయ్య ఫోన్ చేసిన విషయం మాకు తెలిపినందున మేము వచ్చి వెంటనే ఈ

# కథ

ముసుగు దొంగలను పట్టుకున్నాం. మరి మీరేంటి? మేము వచ్చిన తక్షణమే మీరు కూడా మీ కొట్టు కాడికి రావడం మాకు ఆశ్చర్యం కలిగించింది అనగా నాకు రామయ్య ఫోన్ చేశారని బంగారయ్య చెప్పాడు. విషయం సంపూర్తిగా తెలుసుకున్న ఆ ఊరి ప్రజలు రామయ్యను తెగ మెచ్చుకున్నారు.

పోలీసులు ముసుగు దొంగలను అరెస్టు చేసి తీసుకెళ్లారు. వారిని నయానో భ యానో ఒప్పించి దొంగలించిన వాటిని అస్తగతం చేసుకున్నారు. గతంలోనూ బంగారయ్య ఇల్లును మేమే దోచామనీ, ఇప్పుడు కూడా ఈ దొంగతనం చేసింది మేమేయని, బీరువాలో ఉన్న పదితులాల బంగారు నగలు , లక్ష యాభై వేల నగదు దొంగిలించామని ఒప్పుకున్నారు. డబ్బులు అన్ని ఖర్చయిపోయాయని, బంగారు నగలు మాత్రం గ్రామంలోని కంసాలి కృష్ణయ్యకు ఇచ్చామని చెప్పారు. వెంటనే పోలీసులు కంసాలి దగ్గరికి వెళ్లి నగలను స్వాధీనం చేసుకున్నారు. నగలను పరీక్షించి చూడగా ఐదు తులాల చంద్రహారం లాకెట్లో బంగారయ్య ఫోటో ఉన్నది. అంతే కాకుండా హారంపై పేరు వ్రాయబడి ఉన్నది. తక్కిన ఐదు తులాల బంగారు గాజులు. వాటి పైన బంగారయ్య భార్య తండ్రిగారైన రంగరాజు పేరు ఉన్నది.

వెంటనే పోలీసులు వాటిని స్థానిక కోర్టులో జడ్జి సమక్షంలో బంగారయ్యకు అప్పగించారు. అంతేకాకుండా దొంగలను పట్టించిన రామయ్యను పిలిపించి కోర్టులోనే జడ్జి గారితో అతనికి ఓ ప్రశంసా పత్రం, పదివేల నగదు బహుమతి ఇప్పించారు. నగలను తీసుకున్న బంగారయ్య జరిగిన నిజం తెలుసుకొని నన్ను క్షమించమని రామయ్యను ప్రజల సమక్షంలోని కోరాడు. నిజం తెలియక నే తప్పు చేశానని, ఇప్పుడు నిజం తెలుసుకొని నేను మారిపోయానని ఒప్పుకొని రామయ్యను ఆలింగనం చేసుకొని మన్నించమని వేడుకున్నాడు బంగారయ్య. బంగారయ్యలో వచ్చిన మార్పును గమనించిన ప్రజలు అతన్ని, రామయ్యను వేనోళ్ళ పొగిడారు

-. గుర్రాల లక్ష్మారెడ్డి



# కథ




# సంకల్ప బలం

ఒక ఊరిలో ఒక టెడ్డీబేర్ రోడ్ పైన అలా నడుచుకుంటూ వెళుతుండగా తనకు ఫుట్ పాత్ పైన ఒక పుస్తకం కనిపించింది. టెడ్డీబేర్ ఆ పుస్తకాన్ని తన చేతుల్లోకి తీసుకుని ఇంత కొత్తగా ఉన్న పుస్తకం ఇక్కడ ఎవరు పడేసారు?.. అసలు ఈ పుస్తకం ఏంటి?.. ఇందులో ఏమ్ రాసుంది? అని అనుకుని పుస్తకాన్ని పట్టుకుని ముందుకు నడిచింది.

టెడ్డీబేర్ కు చదువు రాకపోవడంతో ఆ పుస్తకం ఏ భాషలో ఉన్నాదో, ఏమ్ రాసుందో తెలీక? .. ఆ పుస్తకాన్ని పట్టుకుని వెళుతున్న దారిలో ఒక చెట్టు కింద ఒక సాధువుని చూసి తన వద్దకు వెళ్ళి 'స్వామి ఈ పుస్తకం ఏమిటి అనేది ఒక్కసారి చూసి చెపుతారా?' అని అడిగింది. ఆ సాధువు ఘోర తపస్సులో ఉండి టెడ్డీబేర్ మాట అస్సలు పట్టించుకోలేదు. టెడ్డీబేర్ 'సాధువు ఎప్పటికీ కళ్లు తెరిచి చూడకపోవడంతో 'ఆ పుస్తకాన్ని పట్టుకుని ముందుకుసాగింది. అలా ముందుకు వెళుతున్న టెడ్డీబేర్ కి పంటని జాగ్రత్త చేసుకుంటున్న ఒక రైతు కనబడ్డాడు అతని దగ్గరకు వెళ్ళి తన చేతిలో ఉన్న పుస్తకాన్ని చూపించి ఇందులో ఏమిటి రాసుంది ? అని అడిగింది. ఆ రైతు నాకు చదువు రాదు అని అని అనుకొని అక్కడనుంచి ముందుకు సాగింది. కొంచెం దూరం నడిచాక చెట్టు కింద పిల్లలకు పాఠాలు చెపుతున్న ఒక బడిపంతులు కనిపించాడు.. టెడ్డీబేర్ ఆ పుస్తకాన్ని పట్టుకుని బడిపంతులు అయితే తప్పకుండా చెప్పగలరు అనే నమ్మకంతో ఎంతో ఆనందంతో అతని దగ్గరకు వెళ్ళి.. పుస్తకాన్ని చూపించి ఈ పుస్తకంలో ఏమిటి రాసుంది? అని అడిగింది. పంతులుగారు టెడ్డీబేర్ చేతిలోంచి పుస్తకాన్ని తన చేతిలోకి తీసుకుని చూసి.. పక్కన పెట్టి నేను నా పాఠం చెప్పడం అయ్యాక నీతో మాట్లాడుత పక్కన కూర్చో అన్నారు. సరే అని కూర్చుంది. చాలాసేపు కూర్చున్నాక పంతులుగారు టెడ్డీబేర్ దగ్గరకు వచ్చి ఈ పుస్తకం ఏమిటి అంటే అని అన్నారు టెడ్డీబేర్ తెలుసుకోవాలి అనే కుతూహలంగా చెప్పండి అని అంది ఇంతలో పక్కన ఆడుకుంటున్న పిల్లాడు ఒకడు ఆటలో కాలుజారి పడిపోయి నొప్పి అని ఏడవసాగాడు. పంతులుగారు వెంటనే టెడ్డీబేర్ చేతిలో పుస్తకాన్ని పెట్టేసి పడిపోయిన పిల్లాడి దగ్గరకు వెళ్ళిపోయారు. టెడ్డీబేర్ అయ్యో ఇక్కడకు రావడం కూడా వృధా అయింది అనుకుంటూ మెల్లిగా నడుచుకుంటూ తన ఇంటికి చేరుకుంది. ఇంటికి చేరుకున్న టెడ్డీబేర్ ఆ పుస్తకాన్ని పట్టుకుని ఇంటి గుమ్మంలో బాధగా కూర్చుంది.

# కథ

గుమ్మంలో కూర్చున్న టెడ్డీబేర్ వద్దకు వాళ్ళ అమ్మ వచ్చి ఇక్కడ ఎందుకు ఇంత బాధగా కూర్చున్నావు? అని అడిగింది. టెడ్డీబేర్ తనకి దారిలో పుస్తకం దొరకడం దగ్గరనుంచి మొదలు పెట్టి తను ఇంటికి చేరుకునే వరకు దారిలో జరిగింది అంతా చెప్పి బాధ పడింది. వాళ్ళ అమ్మ సరే నువ్వు ముందు లోపలకు రా అని పిలిచి తన చేతిలో ఉన్న పుస్తకం తీసుకుని.. అసలు ఈ పుస్తకం ఏమిటి?.. అని పుస్తకం తెరిచి చూసింది. ఆ పుస్తకంలో ఏవో బొమ్మలు ఉన్నాయి, బొమ్మల కింద ఏవో రాసి ఉన్నాయి. టెడ్డీబేర్ వాళ్ళ అమ్మకి కూడా ఏమీ అర్థం కాలేదు. టెడ్డీబేర్ ఆ పుస్తకాన్ని చాలా జాగ్రత్తగా ఇంట్లో దాచుకుంది.

చాలా రోజులు తరువాత టెడ్డీబేర్ తన తల్లితో పంతులుగారు చెట్టుకింద పాఠాలు చెప్పే దారిగుండా వెళుతుండగా.. పంతులుగారు దూరంనుండి టెడ్డీబేర్ ని చూసి పరిగెత్తుకుంటూ తన దగ్గరకు వచ్చి.. కొన్ని రోజులు కిందట నా దగ్గరకు ఒక పుస్తకం పట్టుకు వచ్చావు కదా ఆ పుస్తకం ఏది? ఆ పుస్తకం నీకు ఎక్కడ దొరికింది? అని అడిగారు. ఆ పుస్తకం నేను మా ఇంట్లో దాచాను. పుస్తకం నాకు ఫుట్పాత్ పైన దొరికింది అని బదులు ఇంచింది టెడ్డీబేర్. ఆ పుస్తకం నాకు ఇస్తావా ? అని అడిగారు పంతులుగారు. టెడ్డీబేర్ ఆ పుస్తకం అంత గొప్పదా? అసలు ఏమిటి ఆ పుస్తకం? అని అడిగింది టెడ్డీబేర్.

ఆ పుస్తకం పట్టుకుని సాయంత్రం మా ఇంటికి రా అక్కడ చెపుతా అని అన్నారు పంతులుగారు.. తెలుసుకోవాలి అనుకుంటున్న పుస్తకం గురించి తెలుసుకునే అవకాశం వచ్చినందుకు చాలా సంతోషంగా సరే అన్నాది టెడ్డీబేర్. టెడ్డీబేర్ ఆనందాన్ని చూసి వాళ్ళ అమ్మ ఎంతో సంతోషించింది.

సాయంత్రం అవ్వగానే ఆ పుస్తకాన్ని పట్టుకుని పంతులుగారు ఇంటికి బయలుదేరింది టెడ్డీబేర్. దారిలో ఒక పిల్లాడు తాటి చెట్టు ఎక్కే ప్రయత్నం చేస్తున్నాడు కాని ఎక్కడం రాక కింద పడిపోతున్నాడు వంటికి గాయాలు అవుతున్నాయి అయినా లెక్కచెయ్యకుండా మళ్ళీ మళ్ళీ పయత్నం చేసి చివరిసారి తాటి చెట్టుపైకి ఎక్కి విజయం సాధించాడు. టెడ్డీబేర్ అక్కడే నిలబడి ఆ పిల్లాడి విజయాన్ని మెచ్చుకుంటూ.. ముందుకు నడిచింది.



దారిలో వెళుతుండగా ఒక పిల్ల కళ్ళకు గంతలు కట్టుకుని తొక్కుడుబిల్ల ఆట ఆడుతోంది. టెడ్డీబేర్ ఆ పిల్ల చూడకుండా ఎలా ఆడుతుంది అనుకుని ఆ ఆట అంతా ముగిసేదాకా అక్కడ నిలబడి పిల్ల గెలిచాక అబ్బో చూడకుండా ఆడి ఎలా గెలిచిందో..!అనుకుంటూ ముందుకు సాగింది. అలా కొంచెం ముందుకు వెళ్ళగానే చాలామంది పిల్లలు ఒక పద్యాన్ని చూడకుండా తమ గురువుకి అప్పచెపుతున్నారు. చూడకుండా, తప్పు రాకుండా, మర్చిపోకుండా ఎలా చెపుతున్నారు పిల్లలు అని అనుకుని అక్కడే నిలబడి పిల్లలు చెప్పేది విని ముందుకు సాగింది.

బాగా చీకటి పడిన తరువాత టెడ్డీబేర్ పంతులుగారి ఇంటికి చేరుకుంది. ఆలస్యంగా వచ్చిన టెడ్డీబేర్ ని చూసి ఇంత ఆలస్యం ఎందుకు అయింది ?, మా ఇంటి ఆచూకీ తెలుసుకోవడం కష్టం అయిందా? అని అడిగారు పంతులుగారు. అది ఏమీ లేదు అని చెప్పి.. తనకి దారిలో ఎదురైన సంఘటనలు అని చెపుతూ.. తను తెచ్చిన పుస్తకాన్ని పంతులుగారి చేతిలో పెట్టింది. పంతులుగారు పుస్తకాన్ని తెరిచి .. ఈ పుస్తకం పేరు "సంకల్ప బలం"



# కథ

.. ఇందులో సంకల్ప బలం ఎంత గొప్పదో, సంకల్ప బలంతో ఏమిటి సాంధించగలమో అన్న విషయాలు క్షుణంగా రాసి ఉన్నాయి అని చెప్పారు. ఆ మాటలు విన్న టెడ్డీబేర్ "సంకల్ప బలం" అంటే ఏమిటి?, సంకల్ప బలం అంత గొప్పదా? అని అడిగింది. "మనం ఏపనియైన సాధించాలి అని మనసులో గట్టిగా అనుకుని .. ఆ పనివైపు అలుపన్నది ఎరుగక, ఎన్ని కష్టాలు వచ్చినా ఆగకుండా, ఎన్ని బాధలు వచ్చిన భగ్న పడకుండా, ఎన్ని అవాంతరాలు వచ్చినా ఆగిపోకుండా ముందుకు సాగి ఆ పనిని పూర్తిచెయ్యాలి అనుకోవడమే సంకల్పం".. "మనసులో పనిని పూర్తి చెయ్యాలి అనే సంకల్పం ఆ పనిని పూర్తి చెయ్యడానికి ఇచ్చే బలం చాలా గొప్పది.. ఆ బలం వల్లే మనం అనుకున్న పనిని పూర్తిచేయగలం"అని చెప్పారు పంతులుగారు.

సంకల్ప బలం వల్ల మనం ఏమిటి సాధించగలం? అని అడిగింది టెడ్డిబేర్. నువ్వు మా ఇంటికి వచ్చే దారిలో ఒక పిల్లాడు చెట్టు ఎక్కడానికి ప్రయత్నం చేసి సాధించాడు అని చెప్పావు.. ఆ పిల్లాడు చెట్టుని ఎలాగైనా ఎక్కాలి అని మనసులో సంకల్పించుకున్నాడు అందుకు ఎంత కష్టమైనా ఆగిపోకుండా ప్రయత్నం చేసి చివరికి చెట్టుని ఎక్కాడు. కళ్ళకు గంతలు కట్టుకుని నేను ఎలాగైనా ఆడి గెలవాలి అని మనసులో గట్టిగా అనుకుంది ఆ పిల్ల అందుకే చూడకుండా కూడా ఆడి గెలిచింది. పిల్లలు అందరూ ఎలాగైనా సరే చూడకుండా పద్యాలు అప్పచెప్పాలి అని మనసులో అనుకుని దానికోసం ఎంతో సాధన చేసి చూడకుండా అప్పచెప్పారు. ఆ పిల్లలు సంకల్పించుకోవడం వల్లనే ఆ బలంతో వాళ్ళు అనుకున్నవి సాధించగలిగారు అని చెప్పారు పంతులుగారు.

టెడ్డీబేర్ నిజంగా 'సంకల్ప బలం' ఉంటే ఏదైనా సాధించవచ్చా?, నేను ఇప్పుడు చదువు నేర్చుకోవచ్చా ? అని అడిగింది. పంతులుగారు సంకల్ప బలంతో ఎవరైనా, ఎప్పుడైనా, ఏదైనా సాధించవచ్చు, నేర్చుకోవచ్చు అని చెప్పారు. అయితే నేను ఇప్పుడు చదువు నేర్చుకుంటా అని టెడ్డీబేర్ సంకల్పించుకుని పంతులుగారి వద్ద అక్షరాలు నేర్చుకుని.. "సంకల్ప బలం" వల్ల ఏదైనా సాధించవచ్చు అని నిరూపించింది.

**-గంటి ఆశ పద్మిని**

### బాల గేయం

## ఆధునిక ఝాన్సీ రాణులు

నేటి..బాలికలు.. ఆధునిక

ఝాన్సీ లక్ష్మీబాయి లు.

ధైర్యం, శౌర్యం,తెగువ

మొదలైన లక్షణాలు పుణికి పుచ్చుకున్న

' నయా ' వీర, విప్లవ వనితలు.

నాడు..బేల, అబల లాంటి

బిరుదులను ఆపాదించి

మూలన కూర్చోబెట్టిన

సనాతన ఆచారాలు, కట్టు బాట్ల

శృంఖలాలను తెంచుకొని..

నేడు..అవనిలో సగం గా

ఆకాశమే హద్దుగా..

అన్ని రంగాలలో , అందలం

అంది పుచ్చుకున్న ..వనితలు

మగ జాతికి ఏమాత్రం తీసిపోని

విధంగా తీర్చిదిద్దబడ్డారు.

విద్య.. అన్న ఆయుధం తో

అవనినే ఏలుతున్నారు.

రాకెట్లలో విను వీధిలో

విహరిస్తూ.. శాస్త్ర పరిశోధనలు

కొనసాగిస్తున్నారు.

**విజయకుమార్ గడియా**



# ఆపరా బడవా !

"అబ్బబ్బా ఏంటో విరామం ఇవ్వకుండా ఇలా చంపుకు 'తింటున్నాడు'" అని తిడుతూ తన పనిలో తాను నిమగ్నమయ్యింది.

"నేనైతే భారాన్ని మోయలేక సతమతమైపోతున్నాననుకో" అంటూ మరోటి ఢీలాపడింది.

ఈ మాటలన్నీ వినబడని త్రయాక్ష్ ఫోన్లో మునిగిపోయి మరో చిప్స్ ప్యాకెట్టును తెరిచాడు. హైదరాబాద్‌లోని ఓ విల్లాలో నివసించే త్రయాక్ష్‌కు పన్నెండేళ్లు. తల్లీదండ్రులిద్దరూ ఉద్యోగాలు చేస్తుండడంతో స్కూలు నుంచి రాగానే ఇంట్లో ఒంటరిగా ఉండేవాడు. చదువుసంధ్యలను పక్కనబెట్టి, బైటికెళ్లి ఆడుకోవడం మానేసి, ఎంచక్కా టివి చూస్తూ కడుపు పగిలేలా తినడమే పనిగా పెట్టుకున్నాడు. ప్రస్తుతం అతడిని తిట్టుకుంటున్నది మరెవరో కాదు అక్షరాలా అతడి శరీర అవయవాలు.

త్రయాక్ష్‌ను పట్టించుకునేవారు లేకపోవడంతో ఇష్టానుసారంగా ఉండేవాడు. ఆదివారాలు, సెలవు రోజుల్లో కూడా బద్ధకంగా మంచానికి అతుక్కుపోయేవాడు. ఉదయమే నిద్రలేవాలని, యోగా లేదా ఇతర వ్యాయామాలు చేయాలన్న ధ్యాసే ఉండేదికాదు. అసలు బ్రష్ చేయాలంటే బద్ధకం, స్నానం చేయాలంటే నీరసం ఆవహించేవి. కేవలం సోఫాకు అతుక్కుపోయి అడ్డమైన జంక్ తినడం, ఆరోగ్యాన్ని పాడుచేసే రకరకాల కూల్‌డ్రింక్స్ తాగడమంటే అతడికి మహా ఇష్టం. పిల్లాడే కదానని అమ్మానాన్నలు అడిగిందల్లా కొనివ్వడంతో త్రయాక్ష్ వయసుకు మించిన అధిక బరువును సొంతం చేసుకున్నాడు.

ఫలితంగా ... పాపం అతడి శరీరం శతవిధాల అలసిపోయింది. విశ్రాంతి అంటూ లేకుండా త్రయాక్ష్ తింటూనే ఉండడంతో, అతడి ఉదరం ఆ అతి ఆహార సరఫరాతో నానా అవస్థలు పడుతోంది. అడ్డూ అదుపు లేకుండా పెరిగే అతడి దేహాన్ని మోయలేక కాళ్లు, కీళ్లూ వంకర్లుపోతున్నాయి. దీంతో అతడి శరీర అవయవాలు ఇలా మాట్లాడుకోసాగాయి.

"ఏంటీ మరో చిప్స్ ప్యాకెటా?" అని దవడలు దడదడలాడగా ... కిడ్నీ కిలకిలా నవ్వింది.

"ఏంటీ అంత నవ్వు వస్తోంది నీకు?" అని కాలేయం కోపంగా చూసింది.

# పెద్ద కథ

"ఏం లేదు 'బ్రో', ఈ మనుషులు తినడంలో చూపించినంత ఉత్సాహం, ఆత్రుత నీళ్లు తాగడంలో చూపించట్లేదు. అందువలనచేత మాకు పనీపాటా లేక ఎంత ఉల్లాసంగా ఉన్నామో ఎంత సంతోషంగా ఉన్నామో చూడు" అంది కిడ్నీ, మరో కిడ్నీకి హైఫై ఇస్తూ.

"చాలురా .. ఆపరా అన్నా ఆపకుండా అలా ఏదో ఒకటి నములుతూనే ఉంటారేంటో ఈ జనాలు. అరే అప్పటికీ వార్నింగ్ ఇస్తూ .. కడుపును కుండలా పెంచేస్తున్నానా, అయినా 'ఆపేదేలే' అంటారే తప్ప .. మింగడం మాత్రం మానరు. అబ్బబ్బా ఈ జీర్ణప్రక్రియ ఉద్యోగం చేయాలంటేనే యమా చిరాగ్గా ఉందనుకో" అంటూ చిన్న పేగు నీరసపడిపోయింది.

"అప్పట్లో ఎంత ఆరోగ్యంగా ఉన్నాం. ఇప్పుడు ఈ కల్తీ ఆహారాలు, రంగు కలిపిన ద్రవాలు, విషపదార్థాలు వెరసి కొవ్వు కొండలా పేరుకుపోతుంటే .. వందేళ్లు కాదుకదా కనీసం అందులో సగమైనా పనిచేస్తామా లేదా అన్న అనుమానం వస్తోంది" అంటూ అన్నవాహిక ఆవేదనగా చెప్పింది.

"ఈ కుంభాలు కుంభాలు తినడం .. అర అంగుళం కూడా కదలకుండా గంటలు గంటలు కూర్చోవడం మనుషులకు బాగా అలవాటైపోయిందిరా. మన ప్రాణాలకు యముడిలా ఈ ఫోన్లు, టివిలు, ట్యాబ్స్ తగలడ్డాయి. ఇవన్నీ మూగబోతే తప్ప మనకు విరామం, విశ్రాంతి, వందేళ్ల ఆయుష్షు ఉండదు" అని గొంతు బాధగా మూలిగింది.

"అంటే అదెప్పటికీ జరగని పనే అన్నమాట!" అని నరాలు కెవ్వుమన్నాయి.

"ఈమధ్య రీల్స్, షార్ట్స్ అంటూ గంటలు గంటలు కళ్లప్పగించీ కదలకుండా చూస్తునే ఉన్నారు. అరే కళ్లు టమాటాల్లా ఎర్రబడినా, కళ్ల నుంచి నీళ్లు కారినా పట్టించుకోవట్లేదు. నిద్రలు కూడా మాని ఈ దరిద్రపు జాగారాలు ఏంటో అర్థమే కావట్లేదు. అదే పరీక్షల సమయంలో చదవండ్రా అంటే మాత్రం అబ్బో ఎక్కడా లేని కుంభకర్ణుడి నిద్ర వచ్చేస్తుంది పిల్లబుడుంకాయలకు" అంటూ కళ్ల కండరాలు కోపంగా




అన్నాయి.

"అంతేగా. మూర్ఖుల మనసు రంజింపజాలము" అని పాయువు అనగానే అన్నీ ఢీలాపడ్డాయి.

"ఇలా కాదు. మనమే ఏదో ఒకటి చేయాలి. ఈ భావి తరాల ఆరోగ్యం భద్రంగా ఉండాలంటే మనమే పూనుకోవాలి. ఓ పని చేద్దామా" అంటూ అందరికీ ఓ విషయం చెప్పింది మెదడు.

"బ్రహ్మాండమైన ఆలోచన, అందుకే పుర్రెకో బుద్ధి అన్నారు పెద్దలు" అంటూ మెదడును తెగ మెచ్చుకుంది మనసు.

"మరి ఎప్పుడు ప్రారంభిద్దాం" తెగ ఉత్సాహపడిపోయింది ముక్కు.

"మంచి పనికి ఆలస్యమెందుకు. ఇప్పుడే మొదలెట్టేద్దాం" అన్నాయి చెవులు చలాకీగా.

# పెద్ద కథ



అనుకున్నట్టుగానే అన్నీ మూకుమ్మడిగా రంగంలోకి దిగాయి. త్రయాక్ష్ భరతం పట్టేందుకు పూనుకున్నాయి.

టివిలో లీనమైన త్రయాక్ష్ యధావిధిగా కూల్‌డ్రింక్ మూతతీశాడు. నోట్లో పెట్టుకుని తాగేందుకు ప్రయత్నించాడు. కానీ గొంతు సహకరించలేదు. ఏమైందో అర్థంకాక .. వెంటనే కూల్‌డ్రింక్ అంతా బైటికి ఉమ్మేశాడు. సరేలే చిప్స్ అయినా తిందామని నోట్లో వేసుకున్నాడు. కానీ నాలుక, పళ్లు కదలనే లేదు. ఏం జరుగుతుందో త్రయాక్ష్‌కు తెలియలేదు. అలవాటైన ఆకలి వేయసాగింది, దాహం దహించసాగింది. మెల్లిమెల్లిగా చేతులు, కాళ్లు కదలనంటూ మొండికేశాయి. చెవులు వినిపించడం మానేశాయి. కళ్లు రెప్పలు వేయడం ఆపేశాయి. కనీసం ఫోన్ తీసుకుని అమ్మానాన్నలకు ఫోన్ చేద్దామన్నా అతడి వల్ల కాలేదు. ఇంతకింతకు శరీరం సహకరించడం ఆపేస్తూ వచ్చింది. త్రయాక్ష్‌కు భయం వేయసాగింది. తనకేమవుతోందో అవగతమవక అవస్థలు పడసాగాడు.

రాత్రి ఇంటికి వచ్చిన తల్లిదండ్రులు త్రయాక్ష్ పరిస్థితిని చూసి కలత చెందారు. వెంటనే డాక్టర్‌కు ఫోన్ చేయగా .... డాక్టర్ వచ్చి త్రయాక్ష్‌ను పరీక్షించాడు. పన్నెండేళ్ల వయసులో దాదాపు డెబ్బై కిలోల బరువు తూగుతున్న త్రయాక్ష్‌ను చూసి ఆశ్చర్యపోయాడు. అతడి దినచర్యను తల్లిదండ్రుల ద్వారా తెలుసుకుని ముందు వారిని మందలించాడు. త్రయాక్ష్‌కు ఇంజెక్షన్ ఇచ్చాడు.

ఇకపై త్రయాక్ష్‌కు ఫోన్, ట్యాబ్, టివి వంటివి ఇవ్వకుండా ఆరుబయట కనీసం రెండు గంటలు ఆడుకునేలా చూసుకోవాలని చెప్పాడు. ఇంటి ఆహారం తప్ప బయటి జంక్, కూల్‌డ్రింక్స్ ఇవ్వొద్దని, ఇస్తే ఇక త్రయాక్ష్ పరిస్థితి ఎప్పటికీ ఇలానే ఉండిపోతుందని, మంచానికే పరిమితమవుతాడని హెచ్చరించాడు. ఎక్కువసేపు స్క్రీన్ టైమ్ కావడంతో కళ్లు ఎర్రబడ్డాయని, కంట్లో తడి తగ్గిపోయి రెప్పలు కూడా వేయలేకపోతున్నాడని చెప్పి ... కంట్లో రెండు రకాల ఐడ్రాప్స్‌ను వేశాడు.

డాక్టర్ చెప్పిన విషయాలన్నీ విన్న తర్వాత త్రయాక్ష్ తల్లిదండ్రులు ఇకపై కొడుకు ఆరోగ్య, ఆహార్య విషయంలో చాలా అప్రమత్తంగా ఉంటామని చెప్పారు.

ఈలోగా త్రయాక్ష్ మాములు స్థితికి వచ్చాడు. కళ్లు తెరవగానే ఎదురుగా అమ్మానాన్నలు కనిపించడంతో సంతోషపడ్డాడు. మళ్లీ తనలో కదలిక వచ్చినందుకు ఆనందాశ్చర్యాలకు లోనయ్యాడు.

త్రయాక్ష్‌ను దగ్గరకు తీసుకున్న అతడి తల్లిదండ్రులు జరిగిన విషయమంతా చెప్పారు. భవిష్యత్తులో ఇలా జరగకుండా ఉండాలంటే, అతడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయాల్సిన పనులను వివరించారు. డాక్టర్ కూడా త్రయాక్ష్‌కు తగు సూచనలు చేశారు. డాక్టర్ చెప్పినట్టుగా చేస్తానని, మరోసారి జంక్ ముట్టనని త్రయాక్ష్ అనడంతో అందరూ సంతృప్తిగా తలాడించారు. వెంటనే త్రయాక్ష్ నాన్న .. జంక్‌ను చెత్తబుట్టలో పారేశాడు.

ఈ విషయమంతా మెదడు .. ఇతర శరీర అవయవాలకు చేరవేసింది. అన్నీ ఎంతో సంతృప్తిగా హమ్మయ్య అనుకున్నాయి.

పిల్లలూ ... త్రయాక్ష్‌కు ఏం జరిగిందో అర్థమైంది కదా, ఇకపై మీరు కూడా ఫోన్లు, టివి, ట్యాబ్స్ జోలికి వెళ్లకుండా జంక్‌ను ముట్టకుండా, కూల్‌డ్రింక్స్ సాఫ్ట్ డ్రింక్స్‌ను తాగకుండా జాగ్రత్తగా ఆరోగ్యాన్ని కాపాడుకోండి.

అమ్మ చేతి ఇంటి వంటను హాయిగా ఆరగిస్తూ, కొబ్బరినీళ్లు, చెరుకురసం వంటివి తాగుతూ, పళ్లు తింటూ ఆరోగ్యంగా ఉండండి. అన్నట్టు ఆరుబయట కచ్చితంగా కాసేపైనా ఆడుకోండి. మళ్లీ మరో కథతో కలుద్దాం. సెలవు

**-శ్రీమతి మంజీత కుమార్**



# విమాన ప్రదర్శన శాల , కాకినాడ

కాకినాడ సముద్రతీరంలో సందర్శకులకు ఎంతో ఆకర్షణీయంగా, కనువిందు చేసే విధంగా ఏర్పాటు చేసిన పర్యాటక యుద్ధ విమాన పార్కు చూడ చక్కగా ఉంటుంది. భారత నావికాదళం యొక్క రద్దు చేయబడిన విమానం TU-142 M ను ఈ మ్యూజియంలో ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ ఈ ఎయిర్‌క్రాఫ్ట్ మ్యూజియంను అభివృద్ధి చేయడానికి ఆసక్తి చూపింది మరియు 2020 నాటికి తమిళనాడు రాష్ట్రంలోని INS రాజలి నావల్ ఎయిర్ స్టేషన్ నుండి TU-142 M క్రాఫ్ట్‌ను కాకినాడ నగరానికి తరలించడానికి భారత నావికాదళం నుండి అనుమతి పొందింది. భారత నావికాదళంలో 29 సంవత్సరాల సేవల తర్వాత నాలుగు ఇంజిన్లతో కూడిన టర్బోప్రాప్ విమానం మార్చి 2017లో INS రాజాలి నావల్ ఎయిర్ స్టేషన్‌లో నిలిపివేయబడింది. GUDA విడుదల చేసిన అధికారిక విడుదల ప్రకారం, ఈ విమానం యొక్క ముఖ్య లక్షణాలు దాని గరిష్ట వేగం గంటకు 925 కి.మీ మరియు పోరాట పరిధి 6,500 కి.మీ


రాష్ట్రం నలుమూలల నుండి సముద్ర తీరానికి రోజు వేలాది మంది సందర్శకులు సేదతీరడానికి వస్తూ ఉంటారు. చక్కని వాతావరణం ఉంది. అందుకు తగ్గ ప్రదేశాలతో చూడదగినవి ఏర్పాటు చేశారు.కాకినాడ రూరల్లో ఎన్టీఆర్ బీచ్, గ్లాస్ బ్రిడ్జి, శిల్పారామం వంటివి కోట్లాది రూపాయలతో ఏర్పాటు చేశారు..అలాగే సూర్యారావుపేట బీచ్‌లో కూడా రూ. 4.96 కోట్లతో పార్కును నిర్మించారు. ఆ పార్కులో ప్యాసింజర్ విమానం, యుద్ధవిమానంతో పాటు చిన్న పిల్లలను ఆకర్షించే పలు రకాల పండ్ల ఆకృతులను నిర్మించారు.

ఈ ఎయిర్‌క్రాఫ్ట్ మ్యూజియం ప్రాజెక్ట్ కాకినాడ బీచ్‌కు అందాన్ని జోడిస్తుంది మరియు యువత రక్షణ సేవల గురించి మరింత తెలుసుకోవడానికి ప్రేరణకు చిహ్నంగా మారుతుంది. యువతలో సాయుధ దళాల పట్ల ఆసక్తిని కలిగించడం మ్యూజియం అభివృద్ధి వెనుక ఉన్న ప్రధాన నినాదం.

★★★

# విహారి





## సుమతీ శతకం

బలవంతుడు నాకేమని
పలువురితో నిగ్రహించి పలుకుట మేలా
బలవంతమైన సర్పము
చలిచీమలచేత జిక్కి చావదె సుమతీ !

తా. నేను బలవంతుడను నాకేమి భయమున్నది అని చాలామందితో నిర్లక్ష్యముచేసి పలికి విరోధము తెచ్చుకొనుట మంచిదికాదు. అది యెప్పుడును హానిని కలిగించును. మిక్కిలి బలముగలిగిన సర్పముకూడా చలిచీమలకు లోబడి చచ్చుచుండుటలేదా?

## అక్బర్-బీర్బల్ కథలు



# ప్రియమైన వస్తువు

ఒకరోజు అక్బరు చక్రవర్తికి తన రాణి పట్ల చాలా కోపం వచ్చింది. ఆ కోపంలో ఆయన రాణిని అంత:పురం విడిచి పుట్టింటికి వెళ్ళిపొమ్మని, ఇంకెప్పుడూ తిరిగి రావద్దని ఆజ్ఞాపించాడు.

రాణి అక్బరు కోపం పోగొట్టడానికి ఎన్నో రకాలుగా ప్రాధేయపడింది. కాని, ఆయన రాణి మాటలు వినే స్థితిలో లేడు. ఏం చేయాలో పాలుపోక రాణి బీర్బలు కు కబురు పంపింది.

బీర్బల్ వచ్చాక జరిగినదంతా చెప్పి ఆ సంకటంలోంచి తనను గట్టెక్కించమని ప్రాధేయపడింది. బీర్బల్ ఆమెను ఓదార్చి, కొద్దిసేపు ఆలోచించి ఒక ఉపాయం చెప్పాడు. అది విన్న రాణి మనసు కొంత కుదుటపడింది.

వెంటనే రాణి కోపంగా ఉన్న అక్బరు దగ్గరకి వెళ్ళి "ప్రభూ, మీ ఆదేశానుసారం నేను రేపు ఈ కోటను వదిలి వెడుతున్నాను. ప్రభువుల వారు అనుమతి ఇస్తే నాకు ప్రియమైంది నాతో తీసుకువెళ్ళాలనుకుంటున్నాను." అని వినయంగా చెప్పింది. "ఈ కోట నుండి నీకేం కావాలో అది తీసుకువెళ్ళు" అని జవాబిచ్చాడు అక్బరు. ఆ మరునాడు రాణి తన ప్రయాణానికి సిద్ధం అయ్యింది.

అప్పుడు బీర్బల్ అక్బర్ దగ్గరకు వెళ్ళి "ప్రభూ, రాణీగారు కోటను వదిలి వెళ్ళి పోవాలనుకుంటున్నారు కాని వారికి ప్రియమైన వస్తువు ఒకటి ఉందని, అది లేనిదే వెళ్ళలేనని అంటున్నారు." అని చెప్పాడు. "తనకేం కావాలో అది తీసుకుని తక్షణం ఇక్కడుంచి వెళ్ళిపోమని చెప్పు." "అలాగే జహాపనా. ఆవిషయంలోనే వారు మిమ్మల్ని కలవాలనుకుంటున్నారు" సరే రమ్మని చెప్పు" అని ఆదేశించాదు అక్బరు.

రాణి సరాసరి అక్బరు ముందు నిలబడి "ప్రభూ మీరు నా ప్రియమైన వస్తువు నాతో తీసుకెళ్ళవచ్చని అనుమతి ఇచ్చారు. మీరు నాతో కలిసి మా పుట్టింటికి రమ్మని మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను.మీకంటే ప్రియమైనది ఈ ప్రంపంచంలో నాకు ఇంకొకటి లేదు," అంది రాణి వణికే కంఠంతో.రాణి మాటలు వినగానే అక్బరులోని కోపం ఒక్కసారిగా చల్లారింది. రాణి తనను ఎంతగానో ప్రేమిస్తోందన్న విషయాన్ని గ్రహించాడు.

ఈ తెలివైన ఆలోచన ఎవరిదో అక్బరుకు తెలుసు. అందుకే నవ్వుతూ బీర్బల్ వైపు చూశాడు.

★★



# జామ చెట్టు

ఒకసారి రోజు లాగే తెనాలి రామలింగడు ఇంటి నుండి రాజ సభకు నడుచుకుంటూ వెళ్తున్నాడు. కొద్ది దూరం నడవగానే, ఒక ఇంటి బయట కొంతమంది వ్యక్తులు గొడవ పడుతున్నారు.

రామలింగడు ఏంటా అనుకుంటూ, కొద్ది సేపు దారిలో ఆగగానే. ఆ గుంపులో ఉన్న ఒక వ్యక్తి పరిగెత్తుకుని రామలింగడి దగ్గరకు వచ్చి, "అయ్యా నమస్కారం, వచ్చారా మీకోసమే ఎదురు చూస్తున్నాం, మహారాజు గారికే సలహాలు ఇస్తారు కదా, ఈ గొడవకు కూడా పరిష్కారం చెప్పిపొండి" అని బతిమాలుతూ, రామలింగడి కాళ్ళపై పడబోతాడు.

వెంటనే రామలింగడు అతడిని ఆపి, "ప్రజల సంక్షేమమే మన మహారాజు శ్రీకృష్ణదేవరాయుల వారి ప్రధాన కర్తవ్యం, అది నిర్వర్తించడానికేగా మేమున్నది. పదండి మీ సమస్యను తీర్చడానికి మా వంతు ప్రయత్నం చేస్తాం" అంటూ ఆ వ్యక్తితో కలిసి గొడవ జరుగుతున్న చోటుకి వెళ్తాడు.

రామలింగడిని చూసిన అక్కడివారు గొడవ పడటం ఆపి, అందరూ రామలింగడికి నమస్కరిస్తారు. వెంటనే, ఆ గుంపులో ఉన్న ఒక పెద్దాయన మాట్లాడుతూ, "అయ్యా రామలింగడు గారు, ఈ గొడవకు కారణం ఈ రెండిళ్ల మధ్యలో ఉన్న ఈ జామ చెట్టు. కుడి పక్క ఇల్లేమో అన్న రామయ్యది, ఎడమ పక్క ఇల్లేమో తమ్ముడు సోమయ్యది. పదేళ్ల క్రితం, వీళ్ళ నాయన పైకి పోతూ ఇద్దరికీ చెరొక ఇల్లు కట్టుకోమని చెరు సగం స్థలం ఇచ్చాడు. అలాగే, ఏ విషయంలోనైనా ఇద్దరు సమానంగా వాటాలు పంచుకోండి. కానీ, ఎప్పుడూ ఒకరి సొమ్మును ఇంకొకరు ఆశించకండి. ఇద్దరు కలిసి మెలిసి ఉండండి అని అన్నదమ్ములు ఇద్దరి దగ్గర మాట తీసుకుని దేవుడి దగ్గరకు వెళ్ళిపోయాడు. పోతూ పోతూ రెండిళ్ళ మధ్యలో నా గుర్తుగా ఒక జామ చెట్టు నాటమని చెప్పాడు. కాల క్రమంలో రామయ్య, సోమయ్య లకి పెళ్ళిళ్ళు అయ్యి, పిల్లలు పుట్టడంతో ఇద్దరి ఇళ్ల మధ్య ఈ గోడ కూడా వచ్చి చేరింది. ఇన్నేళ్లకి ఈ జామ చెట్టు కూడా పెద్దది అయింది కానీ, చెట్టు మొదలు ఏమో రామయ్య ఇంట్లో, చెట్టు కొమ్మలు ఏమో సోమయ్య ఇంట్లో ఉన్నాయి. ఇక అక్కడి నుండి మొదలైంది ఈ గొడవ, రోజురోజుకి

# తెనాలిరామకృష్ణ కథలు


గొడవ పెరుగుతుందే గానీ, అసలు తగడం లేదు" అని చెబుతాడు. అంతా విన్న రామలింగడు, "అసలు గొడవకు కారణం ఏమిటో చెప్పండి" అని అడగ్గానే, వెంటనే రామయ్య రామలింగడి ముందుకు వచ్చి, "అయ్యా, ఈ చెట్టు వేసినప్పటి నుండి రోజూ చెట్టుకి నీళ్ళు పోసింది నేను, చెట్టు ఇంత పెద్ద అవడానికి కారణం నేను. అలాంటిది, ఈరోజు చెట్టు నుండి ఒక్క జామకాయ కోసుకోవడానికి కూడా వీలు

లేకుండా పోయింది. కొమ్మలు సోమయ్య ఇంట్లో ఉండడంతో, కనీసం నేను నా పిల్లలు అటువైపు గోడ చూడడానికి కూడా వీల్లేదు అంటున్నారు సోమయ్య, అతడి పెళ్ళాం చంద్రమ్మ. దీనికి మీరే న్యాయం చెప్పాలి" అని అడుగుతాడు.

వెంటనే సోమయ్య మాట్లాడుతూ, "అయ్యా రామలింగడు గారు, మా అన్న నీళ్ళు మాత్రమే పోసాడేమో. నేను నా పెళ్ళాం, రాలిన ఆకుల్ని రోజూ ఊడుస్తున్నాం కదా. అందుకే మా వైపు ఉన్న జామ కాయలు అన్నీ మావి, మా అన్న ఇంటి స్థలం వైపు ఉన్న జామకాయలు వాళ్ళవి. మీరే న్యాయం చెప్పండి" అని అడుగుతాడు.

వెంటనే ఆ పెద్దాయన, "ఇదండీ వరస, ఆ చెట్టు జామ కాయలు నాకు చెందాలంటే నాకు చెందాలి అని ఇద్దరూ రోజూ గొడవ పడుతున్నారు. వీరిద్దరి వల్ల, వీరి పిల్లలు కూడా చిన్న వయసులోనే ఒకరిపై ఒకరు కోపం పెంచుకుంటున్నారు. ఎంత చెప్పినా ఎవ్వరూ వినడం లేదు" అని చెబుతాడు.

రామలింగడు కాసేపు ఆలోచించి, రామయ్య సోమయ్యల వైపు చూస్తూ, "నాకు తెలిసి దీనికి ఒకటే పరిష్కారం ఉంది. మీ నాన్న మీకు చెప్పిన విషయం, దేన్నైనా సరి సమానంగా పంచుకోమని చెప్పాడు కాబట్టి. ఈ జామ చెట్టును కూడా సమానంగా పంచుకోవలసిందే. చెట్టు వేసింది మీరైనా, ఈ స్థలం మీ నాన్న గారిది కాబట్టి, ఈ జామ చెట్టును కూడా చెరి సగం పంచుకోవలసిందే, కాబట్టి అన్నదమ్ములు ఇద్దరూ పలుగు పార తీసుకుని ఎవరింటి వైపు వారు, చెట్టు దగ్గర తవ్వడం మొదలుపెట్టండి" అని చెబుతాడు. ఆ మాటలు విన్న రామయ్య, సోమయ్య ఏం చేయాలో అర్థం కాక అయోమయంగా రామలింగడి



వైపు చూస్తారు.

వెంటనే రామలింగడు, "మీ నాన్న చెప్పినట్టు చెరి సగం చెట్టును పంచుకోవాలి అంటే, భూమిలో చెట్టు వేర్లు మీ స్థలాల్లో ఎంతవరకు వెళ్ళాయో తెలుసుకోవాలి కదా, అందుకే తవ్వమని చెబుతున్నాను. అప్పుడే కదా, జామ చెట్టును ఇద్దరికీ సమానంగా వేర్లతో సహా వేరు చేసి ఇవ్వగలను" అని అంటాడు.

ఆ మాటలు విన్న రామయ్య సోమయ్య లతో పాటు, అక్కడున్న వారందరూ ఆశ్చర్యపోతారు. వెంటనే రామయ్య నసుగుతూ, "అట్టా చేస్తే, చెట్టు చచ్చిపోతుంది కదయ్యా. వద్దులెండి, నా పిల్లలకు జామ కాయలు లేకపోయినా పర్వాలేదు, ఈ చెట్టు మా నాయన గుర్తుగా ఉంటుంది. చెట్టు కాయలు తింటుంది నా తమ్ముడి పిల్లలేగా" అని అంటాడు.

అప్పుడు రామలింగడు, "అలా అనుకున్నా, నీ పిల్లలు పెద్దయ్యాక ఈ చెట్టు మొదలు మా స్థలంలో ఉంది కాబట్టి మేము నరికేస్తాం. కావాలంటే, మీ స్థలంలో ఉన్న చెట్టు కొమ్మలు మీరు నరికేసుకోండి అంటే మీరు ఏం సమాధానం

చెబుతారు. కాబట్టి, ముందు చెట్టు వేర్లు ఎక్కడి వరకు

# తెనాలిరామకృష్ణ కథలు

ఉన్నాయో చూస్తేనే చెట్టును సమానంగా ఇద్దరికీ పంచొచ్చు" అని చెబుతాడు.

వెంటనే సోమయ్య ఆవేశంగా తన చేతిలో ఉన్న పలుగుతో చెట్టు దగ్గరకు వచ్చి, చెట్టు దగ్గర తవ్వడం మొదలు పెడతాడు. అందరూ వీడు నిజంగానే వేర్లు చూడడానికి తవ్వుతున్నాడు అనుకుని, గబగబా గోడ దగ్గరకు వచ్చి సోమయ్య ఇంటి లోకి తొంగి చూస్తారు. చూసాక, అక్కడ సోమయ్య చేస్తున్నది చూసి, హమ్మయ్య అని సంతోషంగా నిట్టూరుస్తారు. సోమయ్య ఏం చేస్తున్నాడో చూసిన రామయ్య కూడా, తన పలుగు తీసుకుని చెట్టు దగ్గర తవ్వడం మొదలు పెడతాడు. కాసేపటి తర్వాత చూస్తే, అన్నదమ్ములు ఇద్దరూ చెట్టు వేర్ల కోసం తవ్వడం లేదు. చెట్టు పక్కన ఉన్న గోడను తవ్వేస్తున్నారు. తర్వాత, అందరూ తలా ఒక చెయ్యి వేయడంతో, రెండిళ్ల మధ్య ఉన్న గోడలా, అన్నదమ్ముల మధ్య ఉన్న అడ్డుగోడ కూడా కూలిపోతుంది.

అప్పుడే సోమయ్య పిల్లలు తమ ఇంట్లోకి వెళ్లి జామ కాయలు తీసుకుని వచ్చి, రామయ్య పిల్లలకు ఇస్తారు. దానితో, పిల్లలందరూ ఒకరితో ఒకరు కలిసి నవ్వుతూ ఆడుకోవడం మొదలు పెడతారు.

తమ పిల్లలు కలిసి మెలిసి నవ్వుతూ ఆడుకోవడం చూసిన రామయ్య, సోమయ్య లు ఒకరిని ఒకరు చూసుకుని, కళ్ళనిండా కన్నీళ్ళతో తలదించుకుంటారు.

అప్పుడు రామలింగడు నవ్వుతూ, "చూడండి, మీ నాన్న గారు ఈ జామ చెట్టు నాటమని చెప్పింది. దీన్ని హద్దుగా పెట్టుకుని ఇళ్ల మధ్య గోడ కట్టుకోమని కాదు. ఈ చెట్టు నిలబడినట్లు, ఏ సమస్యలు వచ్చినా ఒకటిగా ఉండమని, అంతేగానీ ఇలా జామ కాయల కోసం గొడవ పడమని కాదు. పెద్ద వాళ్ళని చూసే పిల్లలు కూడా ఎలా ఉండాలో నేర్చుకుంటారు. చిన్న పిల్లల్లా జామ కాయల కోసం గొడవపడుతున్న మిమ్మల్ని చూసి, మీ పిల్లలు ఏం నేర్చుకోవాలి" అని అడుగుతాడు.

వెంటనే సోమయ్య ఏడుస్తూ వచ్చి, తన అన్న రామయ్య కాళ్ళ మీద పడి, "అన్నా నన్ను క్షమించు, చిన్నప్పుడు మనం ఎలా కలిసి మెలసి ఉన్నామో నేను మర్చిపోయాను. నాన్న చెప్పిన మాటలు కూడా నేను వినలేదు. ఈ చెట్టును మనం ఇద్దరం కలిసి నాటాం కానీ, చెట్టు పెరిగి పెద్దవడానికి నువ్వే కారణం. నేను మాత్రం చెట్టుకు కాసిన కాయలతో పాటు, చెట్టు నీడలో మంచం వేసుకుని, పిల్లల కోసం చెట్టు ఉయ్యాల కట్టి ఇలా నా అవసరాలకే వాడుకున్నాను" అని బాధపడతాడు. వెంటనే రామయ్య, తన తమ్ముడు సోమయ్యను పైకి లేపి కౌగిలించుకుంటాడు. దానితో, రామలింగడితో పాటు అక్కడున్న వారంతా, సంతోషంగా తమ పనులు చూసుకోవడానికి బయటకి వస్తారు.

తర్వాతి రోజు రామలింగడు రాజ సభకు వెళ్తూ, రామయ్య సోమయ్య ఇద్దరూ తమ పిల్లలతో జామ చెట్టు పక్కనే, మామిడి మొక్కను నాటిస్తూ ఉండటం చూస్తాడు.

**-ప్రవీణ్ నిజమాల**

★★★★★★



# పిల్లలకు డబ్బు విలువ నేర్పు దాం

పిల్లలూ!వస్తువు అంటే ఏమిటి ఏమిటి?

ఏదో ఒక ' వస్తువు' ని తీసుకోవాలి. | 'చొక్కా' ని చూద్దామా? అది ఒక వస్తువే కదా? చొక్కాని ఎలా తయారుచేస్తారు? మొదట 'బట్ట' కావాలి. అంతేనా? బట్ట ఉంటే చాలా? దానితో చొక్కా తయారై పోతుందా? అవదు. ఇంకా 'సూది' కావాలి, 'దారం' కావాలి, 'గుండీలు' కూడా కావాలి. బట్టని కత్తిరించడానికి 'కత్తెర ' కావాలి.

సరే, బట్టా, సూదీ, దారం, కత్తెరా వీటిని ఒక చోట పెడదాం. మనం దూరంగా కూర్చుందాం. కాస్సేపు అటు చూడకుండా ఊరుకుందాం. తర్వాత అటు చూస్తే, చొక్కా తయారైపోయి ఉంటుందా? అలా జరగదు. అక్కడ పెట్టిన వస్తువులన్నీ అలాగే చెక్కు చెదరకుండా వుంటాయి. ఎక్కడివి అక్కడే పడి వుంటాయి.

మరి చొక్కా తయారవ్వాలంటే, ఇంకేం కావాలి? – ఒక 'మనిషి' కూడా కావాలి. ఆ మనిషికి బట్టని కత్తిరించే పనీ, కుట్టే పనీ, తెలిసి ఉండాలి.

పార్వతికి ఆ పనులు చక్కగా తెలుసు ననుకుందాం. చొక్కా కుట్టమంటే, ఆ అమ్మాయి ఏం చేస్తుంది? చొక్కా కొలతలు ఎలా వుండాలో ఆ ప్రకారం, ఆ బట్లని, ఆ కత్తెరతో మొదట కత్తిరిస్తుంది. కత్తెర లేకపోతే, ఆ పని జరుగుతుందా? జరగదు. కత్తెర, ఉండి తీరాలి. బట్టని కత్తిరించిన తర్వాత, ఇక దాన్ని కుట్టాలి. మొదట సూది లోకి దారం ఎక్కించుకోవాలి. కుట్టు పని రాని వాళ్ళకి సూదిలోకి దారం ఎక్కించడం రాదు. అది వస్తేనే కుట్టు పని వస్తుంది. ఆ కుట్టే పని, చేతి కుట్టుతో అయినా చెయ్యవచ్చు, కుట్టు మిషను మీద అయినా చెయ్యవచ్చు. మిషను మీద చెయ్యాలంటే, అక్కడ కుట్టు మిషను కూడా కావాలి.

కానీ పార్వతికి చేతి కుట్టే వచ్చు నను కుందాం. ఆ బట్టని చేతి కుట్టుతోనే చొక్కాగా కుట్టేసింది. ఆ చొక్కాకి గుండీలు కూడా కుట్టింది. పని అంతా అయ్యాక, చొక్కాని గట్టిగా దులిపి చక్కగా మడతలు పెట్టి అక్కడ పెట్టింది. ఆ రకంగా, కొత్త చొక్కా తయారైంది. అది, కొత్తగా తయారైన వస్తువు. అది, 'పూర్తి అయిన వస్తువు'. ఇక దాన్ని వాడుకోవచ్చు.

ఇప్పుడు చెప్పండి! చొక్కా ఎలా తయా రైంది? దాని కోసం బట్టా, సూదీ, దారం, గుండీలూ, కత్తెరా, కావాలి కదా? ఇవన్నీ ఏమిటి? – ఇవి కూడా వస్తువులే. ఇవన్నీ చొక్కా కన్నా ముందే తయారై వున్నాయి. ఇప్పుడు చొక్కా ఎలా

# ఆర్థిక శాస్త్రం




బట్టని కత్తిరించినట్టూ, కుట్టినట్టూ, కనపడు తుంది.
అయితే ఆ పనులు ఎవరు చేశారో, ఆ మనిషి కనపడదు.
– కత్తిరించే పని ఎవరు చేశారు? పార్వతి చేసిందా, కత్తెర చేసిందా? కుట్టే పని ఎవరు చేశారు? పార్వతి చేసిందా, సూది చేసిందా? ఆలోచించండి!

(ఇంకా ఉంది )

రామలక్ష్మి గారి “పిల్లలకు ఆర్థిక శాస్త్రం నుండి ....

# "రోబో "సంగతులు



రోబోల చరిత్ర పురాతన ప్రపంచంలో మూలాలను కలిగి ఉంది. క్రీస్తుపూర్వం 4వ శతాబ్దంలోనే గ్రీకు గణిత శాస్త్రజ్ఞుడు ఆర్కిటాస్ ఆఫ్ టారెంటమ్ ఆవిరితో నడిచే యాంత్రిక పక్షిని "ది పావురం" అని పిలిచాడని ప్రతిపాదించినప్పుడు రోబోట్ లాంటి భావనలు కనిపిస్తాయి .

లియోనార్డో డా విన్సీ 1495 ప్రాంతంలో మొట్టమొదటిసారిగా రికార్డ్ చేయబడిన హ్యూమనాయిడ్ రోబోట్ (1452–1519) డిజైన్లలో ఒకదాన్ని తయారు చేశాడు. 1950లలో తిరిగి కనుగొనబడిన లియోనార్డో నోట్‌బుక్‌లలో, కవచంలో కూర్చొని, చేతులు ఊపుతూ, తల మరియు దవడను కదిలించగల యాంత్రిక గుర్రం యొక్క వివరణాత్మక డ్రాయింగ్‌లు ఉన్నాయి.

1700 ప్రాంతంలో, అనేక ఆటోమేటాలు నిర్మించబడ్డాయి, వాటిలో కొన్ని నటించగలవు, గీయగలవు, ఎగరగలవు లేదా సంగీతాన్ని ప్లే చేయగలవు; ఆ కాలంలోని అత్యంత ప్రసిద్ధ రచనలలో కొన్నింటిని జాక్వెస్ డి వాకన్సన్ 1737లో సృష్టించాడు, వాటిలో ఆటోమేటన్ ఫ్లూట్ ప్లేయర్, టాంబురైన్ ప్లేయర్ మరియు అతని అత్యంత ప్రసిద్ధ రచన " ది డైజెస్టింగ్ డక్ " ఉన్నాయి. వాకన్సన్ బాతు బరువుల ద్వారా శక్తిని పొందింది మరియు దాని రెక్కలను ఆడించడం ద్వారా (ఒక్కొక్క రెక్కలో 400 కంటే ఎక్కువ భాగాలు ఉన్నాయి), ధాన్యం తినడం, దానిని జీర్ణం చేయడం మరియు దాచిన కంపార్ట్‌మెంట్‌లో నిల్వ చేసిన పదార్థాన్ని విసర్జించడం ద్వారా నిజమైన బాతును అనుకరించగలదు. "జపాన్ ఎడిసన్" అని పిలువబడే జపనీస్ హస్తకళాకారుడు హిసాషిగే తనకా , చాలా క్లిష్టమైన యాంత్రిక బొమ్మల శ్రేణిని సృష్టించాడు, వాటిలో కొన్ని టీని అందించడానికి, వణుకు పుట్టించే గుత్తి నుండి తీసిన బాణాలను కాల్చడానికి లేదా జపనీస్ కంజి పాత్రను చిత్రించడానికి కూడా ఉపయోగపడతాయి.మొట్టమొదటి హ్యూమనాయిడ్ రోబోట్ ట్రంపెట్ ఉన్న సైనికుడు, దీనిని 1810లో జర్మనీలోని డ్రెస్డెన్‌లో ఫ్రెడరిక్ కౌఫ్‌మాన్ తయారు చేశాడు. ఈ రోబోట్ కనీసం ఏప్రిల్ 30, 1950 వరకు ప్రదర్శనలో ఉంది.

1928లో, లండన్‌లో జరిగిన మోడల్ ఇంజనీర్స్ సొసైటీ వార్షిక ప్రదర్శనలో మొట్టమొదటి హ్యూమనాయిడ్ రోబోట్‌లలో ఒకటి ప్రదర్శించబడింది. WH రిచర్డ్స్ కనిపెట్టిన ఈ రోబోట్ – ఎరిక్ – పదకొండు విద్యుదయస్కాంతాలతో కూడిన అల్యూమినియం సూట్ ఆఫ్ ఆర్మర్ మరియు 12–వోల్ట్ పవర్ సోర్స్‌తో నడిచే ఒక మోటారును కలిగి ఉంది. రోబోట్ దాని చేతులు మరియు తలను కదిలించగలదు మరియు రిమోట్ కంట్రోల్ లేదా వాయిస్ కంట్రోల్ ద్వారా నియంత్రించబడుతుంది.



# ముగ్గురు కొడుకులు

ఒక ఊరిలో రామయ్య మరియు జానకమ్మ అనే భార్య, భర్తలు ఉండేవారు. వారికి రవి, రమణ, రాజు అనే ముగ్గురు కొడుకులు ఉన్నారు.రామయ్య మరియు జానకమ్మ వ్యవసాయం చేసుకుంటూ జీవించే వారు.

రవి పట్టణంలో పెద్ద కంపెనీ లో ఇంజనీర్ గా పని చేస్తున్నాడు, మరియు రమణ అమెరికా లో డాక్టర్ గా పనిచేస్తున్నాడు . రాజు మాత్రం డిగ్రీ పూర్తి చేసి సొంత ఊళ్ళోనే వ్యవసాయం చేస్తున్నాడు.

ఒక రోజు రామయ్య ఇంటికి తన స్నేహితుడు భీమయ్య వచ్చాడు. భీమయ్య ఆ ఊరిలోనే అందరికంటే ధనవంతుడు. తనకు ఒక్కగానొక్క కుమార్తె ఉంది. తనకి పెళ్ళిసంబంధాలు చూస్తున్నాడు.

ఆ పని మీద ఒకరోజుభీమయ్య, రామయ్య ఇంటికి వచ్చాడు. రామయ్య విచారంగా ఉండటం చూసి, ఏమిటి రామయ్య విచారంగా ఉన్నావు అని అడిగాడు భీమయ్య.

ఏమిలేదు భీమయ్య, నా ఇద్దరు కొడుకులు ప్రయోజకులైతే అయ్యారు గాని మూడో వాడి గురించే నా దిగులంతా, వాడి సంపాదన అంతంత మాత్రంగానే ఉంది అని అన్నాడు.

అప్పుడు భీమయ్య డబ్బుదేముంది మిత్రమా ఈరోజు ఉంటుంది రేపు పోతుంది గుణము ముఖ్యం గాని అంటాడు. నేను నీ ముగ్గురుకొడుకులను గమనించాను, నీ ముగ్గురుకొడుకుల్లో ఉత్తముడు, నీ మూడవ కొడుకే. రవి కి నోటిదురుసు ఎక్కువ, తోటివారిని, పెద్దవారిని మర్యాదలేకుండా మాట్లాడుతుంటాడు. రెండవ కుమారుడు తల్లిదండ్రులు ఎలాఉన్నారో పట్టించుకోని స్వార్థ పరుడు. అమెరికా వెళ్లి ఐదు సంవత్సరాలైనా ఒక్కసారికూడా మిమ్మల్ని చూడటానికి రాలేదు.సంస్కారం లేని చదువు , తల్లిదండ్రుల మీద ప్రేమ లేని పిల్లలు ఉన్నా ఒక్కటే, లేకున్నా ఒక్కటే రామయ్య. కానీ నీ మూడవ కుమారుడికి పెద్దలపట్ల గౌరవం, తల్లిదండ్రులంటే ప్రేమ, గౌరవం ఉన్నాయి. ఇవన్నీ చూసి నేను నీ మూడవ కొడుక్కి నా కూతురిని ఇచ్చి వివాహం చేయాలనుకుంటున్నాను.మరి నీ అభిప్రాయం ఏమిటో చెప్పు అని అడిగాడు భీమయ్య.

అవును భీమయ్య నువ్వు చెప్పినది నిజమే, నేను ఈ విషయాన్ని గ్రహించనేలేదు. నువ్వు ఇంతలా చెప్పాలా, మంచి ఏదో చేడు ఏదో నాకన్నా నీకే బాగా తెలుసు. నీ ఇష్ట ప్రకారమే చేద్దాం అన్నాడు రామయ్య.

ఆ మరుసటి రోజు తన కొడుకులందరిని ఇంటికి రమ్మని పిలిచి, తాము చేసిన పొరపాట్లను వారికీ వివరించాడు రామయ్య. తమ తప్పు తెలుసుకున్న కొడుకులు క్షమించమని తల్లి తండ్రులని అడిగారు.



# కథ

ఆ తరువాత కొన్ని రోజులకి అందరికి వివాహాలు జరిగి సంతోషంగా జీవించ సాగారు.

నీతి: సంస్కారము లేని చదువు బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది, మరియు మంచి ఆలోచనలు కలిగిన వారికి ఆ దేవుని కృప తప్పకుండా ఉంటుంది

(అయిపోయింది)

-P.Shanmthura,7th class

swaminaarayan gurkul

## బాల గేయం

## మాతృ భాష

అడుగడుగు...
మన గిడుగునడుగు..?
తొడుగు తొడుగు
తెలుగు భాషకు
రక్షణకవచం తొడుగు...
కడుగు కడుగు
తెలుగు భాషపై పడిన
పరభాషా మురికిని కడుగు...
అడుగు అడుగు...
మన గిడుగును అడుగు...
తెలుగంటే..?
మీకెందుకింత మమకారమని..?
పరభాషలంటే..?
మీ కెందుకింత వికారమని...?
తెలుగు భాషా ప్రియుడు...
పరభాషలపై పడిన పిడుగు...
అమ్మ అమృతభాషకు గొడుగు...
ఆంధ్ర భాషా పితామహుడు....
గ్రాంథికాన్ని గంగలో కలిపిన ఘనుడు...
మన గిడుగు పలికే సత్యమొక్కటే...!
తెలుగు భాష...నా శ్వాస..!
తెలుగు తల్లి....నా కన్నతల్లి..!
ఆ తల్లి రుణం తీర్చుకోవడానికే..!
నా పోరాటమంతా...
నా ఆరాటమంతా...
నా తపనంతా...
నా తపస్సంతా..!

పోలయ్య కూకట్లపల్లి

# మెదడుకు మేత – 1

## పొడుపు కథలు :


1కడుపులో పిల్లలు, అరుపేమో ఉరుము ,ఎరుపంటే భయం ,ఎవరు ?.

2.ఆకువేసి అన్నం పెడతారు , ఆకు తీసి అన్నం తింటారు ,ఎవరు ?

## కనుక్కోండి చూడడం :

ఎన్ని పాచికలు

ఉన్నాయో చెప్పండి ?



## కొంటె ప్రశ్నలు :

1. భార్య తన భర్తకు వడ్డిస్తోంది. భర్త 'పశువ' అన్నాడు. భార్య నవ్వుతూ 'కోతి' అంది ఏమిటిది?

2. బోడిగుండుకు, మోకాలికి ముడిపెడతారెందుకు?







# రామో విగ్రహవాన్ ధర్మః.

సీతాన్వేషనార్ధం సుదూర ప్రాంతం నడక సాగిస్తూ అలసిన రామలక్ష్మణులు దండకారణ్యంలోని ఋషి మూక పర్వతము చేరుకుని అక్కడున్న ఒక వృక్షము క్రింద విశ్రమించినారు .సుదీర్ఘంగా నడక సాగించిన కారణంగా వారి దేహాలు అలసిపోయి స్వేదంతో తడిసి ముద్దయిపోయాయి. దప్పికతో గొంతు పిడచకట్టుక పోయింది. నీరసంతో వారి పాదాలు ముందుకు సాగలేకపోతున్నాయి. వారి దేహాలు ఆయాసంతో ఒకింత కునుకు తీయమంటుంది కానీ సీత అన్వేషణ కార్య కంకణబద్ధ రామ లక్ష్మణులు విశ్రమించడానికి మానసికంగా సిద్ధంగా లేరు .పాపం అరాచకాలతో అట్టుడికి పోతున్న భూమాత భారాన్ని మాపడానికి ఈ భూమ్మీద అవతరించిన  నారాయణుడికి ఎంతకష్టం ప్రాప్తించినది ..? కనుసైగ మాత్రమునే విశ్వక్సేనాధి భ టవర్గం ఎదుట నిలిచి ఎంతటి అసాధ్యము నైనా నైనా

సుసాధ్యం చేసి వచ్చే పటిష్ట వ్యవస్థ కలిగిన వైకుంఠ వాసుడిలా కేవల మానవ మాతృడిలా తన భార్య అన్వేషనార్థమై అడవిలో చెట్టు పుట్టలు పట్టుకుని తిరగడమేమిటి..?  విధి ఎంత బలీయము..!బాల్యమంతా ఋషుల యాగ సంరక్షణ కొరకు కాననవాసము చేయనేల...? తదనంతరం సీతా సమేత లక్ష్మణునితో పదు నాలుగేళ్లు వనవాసము చేయనేల...? ఇది ఎంతటి బలీయము !

ఉన్నట్టుండి వారు విశ్రమించిన వృక్షము మీద సంభవించిన అలికిడికి జాగరుకుడైన లక్ష్మణుడు చేత ధనుర్భావనములు ధరించి ఆ వైపునకు దృష్టి సారించినాడు. అక్కడ ఒక చతుస్పాద వానరం కూర్చుని ఎండు కొమ్మలను విరిచి కింద పడవేయుచున్నది . కొంత మానవ మరికొంత జంతు లక్షణములు కలగలసిన యా ఆకారమునులక్ష్మణుడు చూచుచు మరుక్షణమునే కర్తవ్యా నిబద్ధుడై ధనుర్భానములతో ఆ వానరమును వధించ  గురి పెట్టినాడు. అది చూసిన శ్రీరాముడు

“వలదు లక్ష్మణ ఆ వానరమును వధించవలదు “

“సోదరా అది చూడుము. ఇదివరకేన్నడును ఇట్టి ప్రాణిని చూసి ఉండలేదు. ఏమిటి వింత రూపము! ఇది మానవ అపకారి కాబోలు కాన దీని వధించెదను” అని పా బాణాన్ని

# రామాయణం

గురి పెట్టాడు .

“వలదు సౌమిత్రి... అది మానవాపకారి కాదు .ఇది మనకు సహాయార్థం అరుదించిన నేస్తం . కావున దీనిని వధించవలదు అన్న “ గారి ఆజ్ఞతో ఆ ప్రయత్నమును విరమించుకున్నాడు.

“హనుమా ..! ఇంకనూ ఎందుకు జాబు చేయుచుంటివి..? క్రిందికి దిగి రమ్మన్న” శ్రీరాముని పలుకులతో అదిరే గుండెని రెండు చేతులతో అదుపుకుంటున్న హనుమంతుడు వీరలెవరో కారణజన్ముల వలె కనపడుతున్నారు ! లేకున్నచో తన నామధేయమేలాగు తెలియును అని ఆశ్చర్యములోమునిగిపోతూ మెల్లగా వృక్షము దిగి భయం భయంగా బెదురు చూపులు చూస్తూ రామలక్ష్మణుల చెంతకు చేరినాడు హనుమంతుడు .



“హనుమా కుశలమా “అన్న శ్రీరాముని ప్రేమ పూర్వక పిలుపునకు ఒకింత ఆశ్చర్య చకితుడైన హనుమంతుడు

“ఓ మహానుభావులారా మీరలు ఎవరో పురాణ పురుషులవులే కనపడుతున్నారు. మీ వేష భాషలు ఒకింత చిత్రంగా నున్నవి ..! ఇదివరకు మిమ్ములనీ ప్రాంతంలో గాంచలేదు. జడదారులైన మీరు ధనుర్బాణములను ధరించి ఉన్నారు. దయవుంచి మీ విలాసము తెలుపవలసినది “ అని కరములు ముకులించి వినమ్రతతో పలికిన ఆంజనేయునిగాంచి శ్రీరాముడు ఇలా అన్నాడు .

“హనుమా ! మేము కోసల రాజ్యాధిపతులకు దశరథ మహారాజ కుమారులము. సీతా అన్వేషణ కార్యమున కాననసీమల వెతుకుతూ వచ్చినారము సాక్షాత్తు రుద్రాంశ సంభూతుడగు నీకు మా అవతార దర్శనము అంతుచిక్క లేదంటే ఒకింత ఆశ్చర్యము కలుగుచున్నది !

అప్పుడు దివ్య దృష్టి ద్వారా రామలక్ష్మణుల అవతార విశేషమును గాంచిన హనుమ అపార భక్తి పారవశ్యముతో స్తోత్రము చేసి పూజించినాడు. అనంతరం

“స్వామీ ఇచ్చటికి కొలది దూరంలో ఉన్న రుశ్య మూక పర్వతముపైన నా ప్రభువకు సుగ్రీవుడు తన సోదరుడగు వారి చేత ఈతిబాధలనుభవించుచూ నానా ఇక్కట్ల పాలై ఉన్నాడు. నాతో వత్తురేని యాతని సముఖమనకు కొంపోయేద” అని హనుమంతుడు పలుకగా రామలక్ష్మణులు సమ్మతించినారు. హనుమ ముందు దారి చూపుతుండగా రామలక్ష్మణులు యా పర్వతము వైపుగా నడక సాగించినారు.

“మిత్రమా..! నా సోదరుడు వాలి చేత పడరాని పాట్లు పడుతుంటిని . ఈ కిష్కింద ప్రజలనూ వాలి చేత అనేక బాధలకు గురి అవుతున్నారు. అకారణముగా నా పైన రాజద్రోహనేరం మోపి నన్ను రాజ్య బహిష్కరణ చేయుటయే గాక ,నా భార్యను సైతము చెరబట్టినాడు “అంతటి నీచ కార్యము నీవేల చేసితివి సుగ్రీవా అని శ్రీరాముడు అడుగగా సుగ్రీవుడు ఈ విధముగా చెప్ప సాగెను

“రామచంద్ర ఏకోదరులైనమేము ఇరువురము మా తండ్రి గారిచే సంక్రమించినఈ కిష్కింధ రాజ్యమును పరిపాలించుచూ ప్రజలను కన్నబిడ్డలవలే చూసుకొని చుంటిమి. ఇట్టిఎడ ఒకనాడు దుందుభి యను రాక్షసుడు మా రాజ్యమున ప్రవేశించి పొలిమేరల నిలిచి దిక్కులు పిక్కటిల్లు లాగున అతి భీకరముగా సింహనాదం చేసెను అంతట వాలి యా మాయావి రాక్షసుని సంహరించెదనని



# రామాయణం

నాతో పలికి బయలుదేరేను. అంత వారిరువురునూ ఘోరాతి ఘోరంగా దిన ,వార, మాసంబుల గణింపక పోరు సలుపుతున్నారు .అంతట ఒకనాడా రాక్షసుడు వాలి ప్రతాపంబునకు ఓర్వజాలక అచట నుండి పారిపోతూ ఒక బిలంబున జొచ్చెను.అంత వాలియు నాభిలంబున కేగుచూ నన్ను పిలిచి నేను ఈ బిలంబున చేరి యారాక్షసుని మట్టుపెట్టి వచ్చేద. అంతవరకు కిష్కిందను కాయుచుండు మని చెప్పి యా సోరంగమున జొచ్చె ..! అట్టితరి నేనా బిలంబు చెంతనే కొన్ని దినంబులు గడిపినను వాలి గాని, యా రాక్షసుడు గాని వెలుపలికి రాలేదు .ఒకనాడు రక్త ప్రవాహం యా బిలంబు నుండి పైకి ఎగదన్న, అది వాలి దేనని భావించి ఆ మాయారాక్షసుడు వాలిని సంహరించి నాడేమో....! మరల వాడు పైకి వచ్చి మా రాజ్యముపై బడునని వెరచి ఒక బండరాయినా బిలంబునకు అడ్డుగా నిలిపి కిష్కింద చేరి రాజ్య పాలనము చేయుచుంటిని .

" పిదప నేమి జరిగినది సుగ్రీవా " లక్ష్మణుడు అడిగినాడు .

" ఒకనాడు బండరాయిని పెకలించుకుని వచ్చిన వాలి నన్ను చూసి ఆగ్రహోదగ్రుడై "ఓరి బాత్రుద్రోహి నా కింత ద్రోహం తల పెట్టెదవా అనేక ముష్టి ఘాతంబుల నాపై ప్రయోగించుచు , నాపై రాజ్య ద్రోహ నేరము మోపి నన్ను రాజ్యము నుండి వెడలగొట్టి ,నా భార్యనుసైతం చెరపట్టెను. ఇచ్చట నేను తల దాచుకొనుటకు కారణం వాలి ఈ పర్వతం మీదికి రాజాలడు.అతనీ పర్వతము మీదికి వచ్చిన మరుక్షణమే మరణించెడి శాపముకలదు అందువలన ఈ పర్వతము పైకి జాలడు. అందుచేతనే నేనీ పర్వతము మీద దాచుకొనుటకు వీలు కలిగినది మా సంబుల పర్యంతము భార్యాబిడ్డలను విడిచి ఏకాంత జీవనము గడపవలసి వచ్చేనని నేత్ర ధ్వయంబుల నుండి జాలువారెడి భాష్ప బిందువుల హస్తములతో తుడుచుకున్నాడు సుగ్రీవుడు.

"బాధపడకు మిత్రమా ...! నీకు తగిన సహాయము నేను చేసేదనని సుగ్రీవుని భుజంబులపై తన దక్షిణ హస్తంబు మోపి ధైర్య వచనంబులను పలికినాడు శ్రీరాముడు .చాలు మిత్రమా ఈ జన్మకుఈ మాట చాలును మీ సూర్యవంశ రాజులు ఆడి తప్పరని వింటిని ఈ కార్యమున నాకు తగిన సహాయము చేసిరేని తమ సీత అన్వేషణ కార్యమున నీకు కొలంది సహాయము చేసేద......కానీ రామా నాకు ఒక సందేహము... మధ్యలో ఆపినాడు సుగ్రీవుడు.

"ఏమిటది మిత్రమా అన్నాడు శ్రీరాముడు సుగ్రీవుని సందేహమునకు కారణం ఏమై ఉండునా అని ఆలోచిస్తూ "రామచంద్ర ....వాలి మహాబలశాలి వెయ్యి ఏనుగుల బలం కలవాడు. వంటి చేత్తో మహాబల వంతుడైన దుందుభిని ఆ యమపురి కంపిన బాహు విక్రమశాలి . అటువంటి వాలిని ఎదుర్కొనవలెనన్న ......అంటూ ఆపినాడు సుగ్రీవుడు .

"నీ అనుమానం అర్థమైంది సుగ్రీవా ..నా శక్తిని నీకు ఎరుక పరచ వలెనన్న నేనేమి చేయవలెనోతెలుపుము ". అన్నాడు ఇతనికి తన పరాక్రమం ఎలా తెలియజేయవలెను అని ఆలోచిస్తూ . అప్పుడు సుగ్రీవుడు పైకి లేచి రామలక్ష్మణులను వెంటబెట్టుకుని ఆ పర్వతపు అంచుకు చేరినాడు. అచ్చటి నుండి ప్రక్కకు చూడగా ఎదురుగా ఉన్న కొండల నడుమ ఏపుగా పెరిగిన ఏడు తాటిచెట్లు ఒకే వరుసలో కనిపిస్తున్నాయి . వాటిని చూపిస్తూ

"రామచంద్రా... సుదూరమునుండి కానుపించెడి యా సప్త తాలంబుల నేక కాలమున ఖండించుడి అన్నాడు .వెంటనే శ్రీరాముడు కోదండమును ఎక్కుపెట్టి బాణం వదిలినాడు. రెప్పపాటులో ఆ సప్త తాలంబులు ఒక్కవేటున తెగిపడినవి. సుగ్రీవుని నేత్రములు ఆనందముతో వెలిగిపోయినవి. శ్రీరాముడు సామాన్యుడు కాదు.అమిత పరాక్రమవంతుడు .ఈ భూమిపై ధర్మంబును పరిరక్షింప అవతరించిన వైకుంఠ వాసుడని గ్రహించినాడు .

"రామచంద్ర ..నీ బలసంపత్తి నాకిప్పుడు పూర్తిగా అవగతమైనది . ఇక వాలివధ తధ్యము" అన్నాడు ఆనందంతో

"సుగ్రీవా...తెలిసినది కదా నా ప్రతాపము. ఇక తక్షణం కిష్కిందాపురంబునకు బయలుదేరుము అనినట్టి శ్రీ రాముని వద్ద సెలవు గైకొని కిష్కిందకు బయలుదేరినాడు సుగ్రీవుడు. కిష్కింద పొలిమేరల నిలిచి దిక్కులు పిక్కటిల్లు విధముగా సింహనాదం చేసినాడు . ఆ కేకకు కిష్కిందతో పాటు యావత్ దండకారణ్యం సైతం ఉలిక్కిపడినది. ఆ సమయంలో నిద్రించుచున్న వాలి చెవుల్లో జోరీగ లాగున గింగిరులు



# రామాయణం

తిరిగినది . అది సుగ్రీవుని సింహనాదం అని గ్రహించిన వాలి తన చేత ఎన్ని మార్లు చావు దెబ్బలు తిన్ననూ వీడికి బుద్ధి రాలేదు ఈసారి వీనిని సంహరించాలని నిర్ణయించుకుని ఉన్న ఫలముగా కిష్కింద పొలిమేరల బయలుదేరినాడు .

“ ఓరీ దుర్బల సుగ్రీవా .. ఈ వాలి చేత చావు దెబ్బలు తిని పోలోమంటూ యా పర్వతము చేరి ప్రాణంబు నిలుపుకున్న నీవు మరలా బుద్ధిలేక నా ఎదురు నిలిచి మాట్లాడు చుంటివా ..ఇదిగో నిన్ను ఇప్పుడే యమపురి కంపెద “ అన్నాడు వాలి ఒక పెద్ద తింత్రిని వృక్షమును ఊడబెరికి సుగ్రీవుని పైకి విసురుతూ

“ ఓరి కామాంధుడా..ఇక నీ ఆటలు సాగవు. ఈసారి నిన్ను నేనే ఆ యమపురంబుకంపెద కాచుకొమ్ము” అంటూ నొక మద్దివృక్షంబును సిద్ధంగా ఉంచుకున్నాడు విసరడానికి

ఎన్నో మార్లు తన చేత చావు దెబ్బలు తిన్న సుగ్రీవుడు తనంటే ఏమాత్రం బెదురులేకుండా ఇంత మాటలు అనేసరికి వాలి కోపం అరికాలికి చేరింది. ఏమిటి ఇతని ధైర్యంబు...? ఎవరి అండతో ఇట్లు కారు కూతలు కూయుచున్నాడు?

“ఓరీపిరికిపందా ..! ఈ వాలినే యమపురి కంపునంత బలశాలి వైతివా ..నీకింతటి తెగు వెచ్చటి నుండి వచ్చెను. అనుచుతన చేతనున్న తింతిరిని వృక్షమును సుగ్రీవుని మీదికి విసిరెను .దానిని తప్పించుకుని తన చేతులలో సిద్ధముగా ఉంచుకొనిన మద్ది వృక్షమును వాలి మీదికి విసిరినాడు సుగ్రీవుడు. ఇటులవారి పోరు ప్రళయ భీకరముగా సాగుచుండెను. అందిన కాడికి వృక్షంబులను, శాఖలను ఒకరిపై ఒకరు విసిరి వేయికొనుచుండిరి. యుద్ధముచే దట్టమైన దండకారణ్యం లోని ఆ ప్రదేశమంత బోసిగా మారిపోయినది .ఒకరి మీద మరొకరు పడి పిడిగుద్దులు గుద్దుకొనుచున్నారు.వెయ్యి ఏనుగుల బలం కలిగిన వాలి పరాక్రమం ముందు బలహీనుడైన సుగ్రీవుడు బేలగా మారిపోతున్నాడు అయినా శ్రీరాముని అభయం గుర్తుకొచ్చి శక్తి కొలది పోరుచున్నాడు .పిడికిట మట్టిని బిగించి ప్రత్యర్థి కళ్ళలోకి సూటిగా విసురుకుంటున్నారు. అలసిపోతున్నాడు ,ఆయాస పడుతున్నాడు,పడుతూ లేస్తూ వాలితో పోరాడుతున్నాడు. వాలిని సంహరిస్తానని మాట ఇచ్చిన శ్రీరాముడు సమయం కొరకు వేచి ఉన్నాడని భావించిన సుగ్రీవుడు వాలి చేత చావు దెబ్బలు తింటున్నాడు. భయంకరముగా పోరాడుతున్న వారిలో వాలి ఎవరోసుగ్రీవుడు ఎవరో అర్థం కాని డోలాయమాన పరిస్థితుల్లో శ్రీరాముడు ఊగిసలాడుతున్నాడు .వ్యక్తి నిర్ధారణ చేయకుండా త్వరపడి శరసంధానము కావించినచో వాలికి మారుగా సుగ్రీవునికే తగిలినచో అంతకన్నను ఘోర తప్పిదము మరి ఒకటి ఉండదు. అందువలన వాలిని గుర్తుపట్టడం వీలుకాక అలాగే అచేతనముగా నిలుచుండిపోయాడు శ్రీరాముడు. రాముని భరోసా కరువైన సుగ్రీవుడు వాలి చేత చావు దెబ్బలు తిని ఇక ప్రాణ రక్షణార్థమై బలాన్నంతా కూడగట్టుకుని బ్రతుకు జీవుడా అని యా పర్వతము వైపుగా పరుగు తీశాడు.

“రామచంద్రా .. వాలిని అంత మొందించేదనన్న నీ పలుకులిని వాలితో కలబడి చావు దెబ్బలు తింటినికదా ఇదేనా మీ రఘువంశ రాజులు మాట నిలబెట్టుకునే తీరు అంటూ వాపోయిన సుగ్రీవుని ఓదారుస్తూ పరితాప భరిత హృదయంతో శ్రీరాముడిట్లనెను.

“ సుగ్రీవా .. మర్కట జాతశ్యులైన మీ మొఖాలన్నీ ఒకే విధముగా ఉండుట వలన ఆ సంగ్రామందున మీ ఇరువురిలో వాలిని కనుగొనుట బహు కష్టతరమాయెను. త్వరపడి శరసంధానం కావించినచో ఏమి జరుగునోఅని అచేతనముగా యూరుకుంటిని నన్ను క్షమించు” అని లక్ష్మణుడి వైపు తిరిగి ఒక పుష్పమాలను ఈ సుగ్రీవుని కంఠ సీమను అలంకరింపుడు అన్నాడు శ్రీరాముడు అన్నగారి ఆజ్ఞలను అనుసరించి లక్ష్మణుడు ఒక పూలమాలను సుగ్రీవుని కంఠంలో వేసినాడు .

“సుగ్రీవా…..!ఇప్పుడు మరలా వాలితో యుద్ధము చేయుము. నీకు విజయం చేకూర గలదు. అన్న శ్రీరాముని భరోసాతో మరల సుగ్రీవుడు యుద్ధ నిమిత్తమై కిష్కింద పొలిమేరలకు చేరి ఒక్కసారిగా సింహనాదం చేశాడు. ఆ అలికిడికి వాలి తటాలున లేచి యుద్ధమునకు బయలుదేరాడు.అడ్డువచ్చిన భార్య తారా దేవి ఇట్లనెను “నాదా నా ఎడమ కన్ను అదురుతున్నది. ఏదో కీడును సూచించుచున్నది .కావున ఈవేళ తమరు యుద్ధమునకు పోతగదని వారించెను .బల గర్వోన్నతుడైన వాలి యా పలుకులను పెడచెవిని పెట్టి ఈ దెబ్బతో సుగ్రీవుని

# రామాయణం

మరణం ఖాయమని పలికి హుటాహుటిని కిష్కింద పొలిమేరలకు బయలుదేరాడు.

"ఓరీ పిరికిపందా..ఈ వాలి ముష్టి ఘాతంబులకు వెరచి బతుకు జీవుడా అని పారిపోయి అరగంట అయినా కాలేదు .ఇంత సమయములోకే తగదునమ్మాయని మరలా సంగ్రామ మునకు సిద్ధమైతివా అన్నాడు కోపంతో బుసలు కొడుతూ

"ఓరీ ఒదరబోతా ..అన్ని దినంబులు నీదేనని విర్రవీగ వద్దు. ఈ పర్యాయం నన్ను గెలిచి నీ పరాక్రమంబును నిరూపించుకొమ్ము అన్నాడు సుగ్రీవుడు శ్రీరాముడిచ్చిన భరోసాతో తన విజయం తధమని భావిస్తూ

"ఒరేయ్ సుగ్రీవా ..ఆత్మవిశ్వాసం ఒక్కటే జాలదు యుద్ధరంగమున శత్రువులనుజయించెడి బుద్ధి బలమును వలయును .అట్టి భుజ బలంబు నీకున్న ఇప్పుడు నిరూపించు కొనుము. చేవగలిగిన జోదు వైన ఈ జగజ్జెట్టీని మట్టికరిపించి నీ ఆత్మవిశ్వాసమును నిరూపించుకుము అంటూ తొడగొట్టినాడు వాలి. ఆ పలుకులకు అంతఎత్తున మండిపడిన సుగ్రీవుడు

"ఓరీ బల గర్వోన్మత్త కేవలం బలం ఒక్కటే విజయమునకు సరిపోదు . అందుకు తగిన బుద్ది కుశలత లేకున్నాచో ఆ బలం బూడిదలో పోసిన పన్నీరు చందమని గుర్తించుకోనుము సుగ్రీవుని హిత వచనములు వాలి చెవికి  సోకిన

మరుక్షణం ఆవేశంతో ఊగి పోయినాడువాలి.ఒక్క ఉదుటన లంగించి సుగ్రీవుని శిరస్సు వంచి తన చేతితో అతని వీపు మీద బలంగా గుద్దాడు. ఆ విధముగా ఇద్దరూ కలబడి పోరు సలుపుతున్నారు

. ఈ త తంగమంతా చెట్లు చాటునున్న శ్రీరాముడు గమనిస్తూ సరిగ్గా శ్రీరామునికి ఎదురుగా వాలి వచ్చిన సమయంలో బాణాన్ని సంధించి విడిచాడు . మరుక్షణం పెద్ద పెట్టున హాహాకారం చేయుచూకుప్పకూలిపోయాడు వాలి. ఒక మహా వృక్షం నేలకొరిగిన విధముగా కూలిపోయాడు వాలి.  బాణం చేసిన గాయం వలన రక్తం  శుభా చివాలున  ఎగ జిమ్మి ప్రాంతమంతా ఎరుపు రంగు  అద్దుకుంది.దేహమంతా




నీరసం ఆవహిస్తుండగా తనను బాణంతో కొట్టినది ఎవరా అని ఆలోచిస్తుండగా కనులు మూతలు పడుతున్న తరుణంలో ఎదురుగా చెట్టు చాటు నుండి వెలుపలికి వస్తున్న శ్రీరాముని రూపం లీలగా కనిపించింది . పట్టు తప్పుతున్న  జవసత్వాన్ని కూడా తీసుకుని ఇలా అన్నాడు

"రామా నీవేనా నన్ను ఈ విధముగా చెట్టు చాటు నుండి పరిమార్చినది...,!  ధర్మసంస్థాపనార్థమై దివి నుండి భువి కరుగు దించన వైకుంఠ వాసుడవని అంటారే...! "రామో విగ్రహవాన్ ధర్మః "అంటారే...! శ్రీరాముడు ఏ కార్యము చేసిననూ అది ధర్మబద్ధం అంటారే...! ఈ విధముగా ఒక వానరమును వృక్షము చాటు నుండి సంహరించడం ధర్మబద్ధమేనా... ఏ వైరము లేని నన్ను  ఈ విధముగావధించుట ధర్మబద్ధమంటారా... చెప్పురామా... ఇది నీకు ధర్మమా? నన్ను వధించునంతటి ద్రోహం నేనేం చేసితిని..? తెలుపుము రామ అన్నాడు వాలి . బాధాతప్త హృదయంతో.. అందుకు శ్రీరాముడిట్లనెను

"వానరేశ్వరా..వెయ్యి ఏనుగుల బలం కలిగిన వాడివని, నీతి నిజాయితీ కలిగిన వానరసంతతిన జనించిన వాయు తను జుడవని విన్నాను .నీ బలాన్ని శౌర్యమును సత్క్రియల

# రామాయణం



కోసం వినియోగించక ఇటువంటి ప్రజాపకార కార్యము నేల సల్పితివి..?

“రామచంద్ర.. ఈ వాలి గురించి తప్పుగా వినినట్లు ఉన్నావు. నేనెప్పుడూ నా బలాన్ని దౌర్జన్యంబులకు, అక్రమాలకు వినియోగించలేదు. అన్నాడు బాధతో మెలికలు తిరుగుతూ

“వాలీ ..తోపుట్టువైన ఈ సుగ్రీవుని రాజ్య బహిష్కరణ కావించుట దౌర్జన్యం కాదా... మరి యాతని భార్యను పరిగ్రహించుట అన్యాయం కాదా ..?

“రామా... ఈ సుగ్రీవుడు నా కొనరించిన ద్రోహం అంతా ఇంతా కాదు .

“ఏమిటది ..?”

“నాడా దుందుభితో పోరు సలుపుతరి యా బి లంబునకు బండరాయిని నిలిపి ఈ కిష్కిందకు రాజుగా ప్రకటించుకొనుట ద్రోహం కాదా ..?

“బహుకాలము వరకును నీవు వెలుపలికి రాకపోయినందున నీవే మరణించి యుందువని తలంచి ఆ రాక్షసుడు మరలా అరుదించి కిష్కింద పైన పడునని తలంచి నాడా కార్యము సల్పినాడు సుగ్రీవుడు అందులకని నీవు సుగ్రీవుని పై ఆగ్రహించి తోబుట్టువును సైతం రాజ్య బహిష్కరణ గావించి అతని భార్యను సైతము చెరబట్టితివి .తమ్ముని భార్య కుమార్తె సమానమని బుధులు తెలిపిన విషయము ఏల మరచితివి ...? ఏ కారణం లేకుండగా నన్నేల చంపితివని పలికితివి కదా... ఈ కిష్కింద రాజ్యము రఘుకుల రాజగు నా సోదరుడు భరతుడు పాలించే కోసల రాజ్యములో అంతర్భాగము .అట్టి కోసల రాజ్యములో అశాంతి ,అలజడి కలిగించే వారిని సంహరించి ప్రజలకు సుఖశాంతున కల్పించుట మా రఘువీరుల కర్తవ్యం అందుకే కోసల రాజ్యంలో జరిగే అలజడులను అరికట్టడంలో భాగంగా నిన్ను సంహరించితిని. చెట్టు చాటు నుండి ఎందుకు వధించితి వంటివి.. నేను మానవుని. నీవు వానరుడవు.మానవుడు జంతువులను పక్షులను వేటాడు సమయమున పలు విధముల పద్ధతుల నవలంబిస్తారు . వేటాడు పద్ధతులు వేరైనా వారి అంతిమ లక్ష్యం లక్ష్యసాధనమే అంటూ సుదీర్ఘముగా సెలవిచ్చిన శ్రీరాముని చూస్తూ పశ్చాత్తాపహృదయయుడైన వాలి

“రామచంద్ర బల గర్వంతో విర్రవీగుతూ సోదరుని రాజ్య బహిష్కరణ గావించి , వాడి భార్యను సైతము చెరబట్టితివి. నేను మహా పాపిని నా పాపముల క్షమించి నాకు కైవల్య ప్రాప్తిని ప్రసాదించుము రామా.. నాదొక విన్నపము అంటూ ఆగినాడు వాలి

“ఏమిటది వానరేశ్వరా..?

“నా కుమారుడైన అంగదునికి ఈ కిష్కింద రాజ్య పట్టాభిషేకము సల్పుడి “

“అటులనేవాలీ ..నీ కుమారుడు పసివాడైనందున వానికి యుక్త వయస్సు వచ్చునంత వరకును ఈ సుగ్రీవుడు అతని పేర రాజ్యము చేయును .అన్న శ్రీరాముని పలుకు లాలించి సంతృప్తికరంగా కళ్ళు మూసినాడు వాలి .అంతవరకు తన్ను మించిన బలశాలి లేరని విర్రవీగిన వాలి శకం ముగిసినది.

సమాప్తం

**-ఆవుల వెంకటరమణ**

## కథ

# ఎవరు గెలిచారు?

సూర్యగిరిని జయంతుడు పాలించేవాడు. అతని మంత్రి రామశర్మ. తన రాజ్యంలో సహాయ సైన్యాధికారి కొలువుకు ఒకరిని నియమించాలని చాటింపు వేయించాడు. గురుకులాలలో బాగా శిక్షణ పొందిన పది మంది యువకులు వచ్చారు. వివిధ పరీక్షల తరువాత రామయ్య,శివయ్య,చంద్రయ్య అనే ముగ్గురు మిగిలారు. వారికి చివరి పరీక్ష పెట్టి ఒకరిని ఎన్నిక చేసే బాధ్యతను మంత్రికి అప్పగించాడు రాజు.

మంత్రి ఆ ముగ్గురికీ పూల తోటకు పక్కగా ఉన్న గదులను కేటాయించి, భోజనం చేసిన తరువాత అందులో విశ్రాంతి తీసుకోమని చెప్పాడు. వారు భోజనం చేసి ఆ గదులకు వెళ్ళాక బయట నుండి గడియ పెట్టించాడు. వారు ముగ్గురూ నిశ్రాంతి తీసుకుంటుండగా తలుపు గడియలు తీయించి ముందుగానే సిద్ధం చేసిన ధూపం వేసిన మట్టి పాత్రలను వారి మంచాల వద్ద పెట్టించి, మళ్ళీ తలుపుల గడియలు వేయించాడు మంత్రి.


కాసేపటికి మూడు గదులలో పొగ అలుముకుంది. గదిలో నిప్పు అంటుకుని ప్రామాదం జరిగిందని శివయ్య,చంద్రయ్యలు తలుపులు పగులగొట్టి బయట పడ్డారు. రామయ్య మాత్రం రాలేదు. కాలి బూడిద అయిఉంటాడు అనుకున్నారు శివయ్య,చంద్రయ్యలు.


ఎప్పటికోగాని, ఏమీ ఎరగనట్టు బయటకు వచ్చాడు రామయ్య. 'నీ గదిలో నిప్పు అంటుకోలేదా?' అన్నారు వారు. 'అది సాంబ్రాణి పొగ గదిలో దట్టంగా అలుముకుంది... పక్కనే ఉన్న నీళ్ల కుండలోని నీళ్లతో మండుతున్న బొగ్గులను ఆర్పాను' అన్నాడు రామయ్య.


అప్పుడు మంత్రి వచ్చి 'దూపం వేసిన పాత్రలు పెట్టించాను.. ఇది కూడా పరీక్షలో భాగమే, మీరు ప్రమాదామని తలుపులు పగులగొట్టి బయట పడ్డారు.

రామయ్య ఎంతో తెలివిగా ఆ బొగ్గులను ఆర్పాడు. పోటీలో రామయ్య గెలిచాడు, పదవి ఆయనకే వచ్చింది' అన్నాడు మంత్రి. రాజు,మంత్రిని మెచ్చుకున్నాడు.


**-యు.విజయశేఖర రెడ్డి**



వారు ముగ్గురూ నిశ్రాంతి తీసుకుంటుండగా...



...తలుపు గడియలు తీయించి ముందుగానే సిద్ధం చేసిన ధూపం వేసిన
వారి మంచాల వద్ద పెట్టించి, మళ్ళీ తలుపుల గడియలు వేయించాడ




# మెదడుకు మేత – 1

ఈ లెక్కల లెక్క తెల్చేయండి ......


| | | | | |
|---|---|---|---|---|
| 9 | + | 3 | = | |
| + | | – | | + |
| 6 | – | | = | 4 |
| = | | = | | = |
| | + | 1 | = | 16 |

| | | |
|---|---|---|
| 18 | 30 | 12 |
| 16 | ? | 24 |
| 28 | 50 | 22 |





# Cooking verbs with Sentences









# “ముందడుగు”

“అమ్మా! ఈసారి దసరా సెలవలకి నేను, తమ్ముడు ఎక్కడికీరాలేము. అమ్మమ్మావాళ్ళ దగ్గరకో, అత్తావాళ్ళ ఊరికో వెళ్ళాలని నువ్వు నాన్నగారిని అడగటం విన్నాను. అందుకే ముందుగానే నీకు చెపుతున్నాను” అన్నాడు వసంత్.

“ఏమయ్యిందిరా మీకు? సెలవలొస్తే చాలు, ఊరెళ్ళాలని నేను చెప్పకుండానే బట్టలు సర్దుకుని, చెప్పుల్లో కాళ్ళు కూడా పెట్టుకునే మీరేనా ఈసారి ఎక్కడికీ రామంటున్నారు. కారణమేమిటి?” అని ఆశ్చర్యపోతూ కొడుకునడిగింది కళ్యాణి.

“అమ్మా! నేను, తమ్ముడుతో కలిసి ఈ సెలవలు పదిరోజులలో మన కాలనీలోని స్నేహితులందరినీ కలుపుకుని కాలనీలోని వీధులప్రక్కన మొక్కలునాటి ఆ పచ్చదనంతో మన పరిసరాలను ఆహ్లాదంగా ఉంచటానికి ప్రయత్నించటంతోపాటు, ఇంటింటికి వెళ్ళి ఆరోగ్యానికి ఆ మొక్కలు ఏవిధంగా ఉపయోగపడతాయో పెద్దలందరికి వివరంగా చెప్పి, ఎవరింటి ముందున్న మొక్కలకు వారే నీరుపోసి, మేము నాటిన మొక్కలను సంరక్షించాలి” అని చెప్పాలనుకుంటున్నాం.

మాలో చాలామందికి ఈతకూడా వచ్చు. అందుకే వారితో కలిసి మన ఊరిచెరువుని శుభ్రంచేసి, దానిలో తామర మొక్కలు పెంచాలని అనుకుంటున్నాం. అందువల్ల చెరువులోని నీళ్ళు కూడా స్వచ్ఛంగా ఉంటాయి.

మా సైన్స్ మాష్టారు మా అందరికీ ఈ విషయాలను చెప్పి, ఈ సెలవలలో మాకు ప్రోజెక్ట్‌వర్క్‌గా ఈ పనులను చేయమని చెప్పారు. చక్కని పూలను ఇస్తూ, మనకి ఆక్సిజన్ కూడా అందించే మొక్కలు మన ఊరిలోని నర్సరీలో దొరుకుతున్నాయని కూడా చెప్పారు మా మాష్టారు. నాన్నగారిని అడిగి కొన్ని డబ్బులు తీసుకుని అవసరమైన విత్తనాలను, మొక్కలను, వాటికి వాడవలసిన ఎరువులను కొని తెచ్చుకుంటాం” అన్నాడు వసంత్.

“సరేరా! రాత్రికి నాన్నగారింటికి రాగానే ఈ విషయం గురించి మనం మాట్లాడుకుందాం. ఇంతకీ తమ్ముడేడిరా?” అని అడిగింది కళ్యాణి.

“వాడు రోహిత్‌వాళ్ళింటికి ఈ విషయాలు మాట్లాడటానికే



# కథ

వెళ్ళాడమ్మా" అన్నాడు వసంత్.

"నువ్వు కూడా వెళ్ళి కాసేపు ఆడుకోరా" అంది కళ్యాణి.

"లేదమ్మా! చేయవలసిన పనులను రాసుకుని మాకు కావలసిన వస్తువులను సమకూర్చుకోవటానికి నా స్నేహితులు వస్తున్నారు" అన్నాడు వసంత్.

వసంత్ బయిటకు వెళ్ళాక ఆలోచనలో పడింది కళ్యాణి. "ఏమిటీ పిల్లల వరస? వార్డ్‌మెంబర్లో, పురపాలక సంఘంవాళ్ళో చేయవలసిన ఈ పనులను సెలవల్లో హాయిగా ఆడుకోవలసిన పిల్లలెందుకు చేయాలనుకుంటున్నారో? ఏమైనాసరే ఆయన ఇంటికి వచ్చాక పిల్లలు ఇలాంటి శారీరక శ్రమ చేయటానికి ఒప్పుకోవద్దని చెప్పాలి" అని గట్టిగా అనుకుంది కళ్యాణి.

రాత్రికి భర్త శ్రీనివాస్ రాగానే "పిల్లలు దసరా సెలవలకి ఎక్కడికీ రానంటున్నారండీ. శ్రమదానం చేస్తూ కాలనీ అంతా మొక్కలు నాటాలని అనుకుంటున్నారు. హాయిగా ఆడుతూపాడుతూ సినిమాలకో, ఊళ్ళకో తిరగాల్సిన పిల్లలు అలా ఎక్కడికీ రామంటున్నారేమిటి? వీళ్ళేమన్నా కూలీలనుకుంటున్నారా?" అంటూ ఉక్రోషంతో అడిగింది కళ్యాణి.

ఇంతలో వసంత్, శ్రీకర్‌లు తండ్రి దగ్గరకొచ్చి ఉత్సాహంతో ఉదయం తల్లికి చెప్పిన విషయాలనే తండ్రికి కూడా చెప్పి "నాన్నగారు రేపు మార్కెట్‌కి వెళ్ళి మొక్కలు, మిగిలిన సామాన్లు కొని పనులు ప్రారంభిస్తాం. మా స్నేహితులందరం కలిసి ఈ పనులు చేయబోతున్నాం. మేం చేయబోయే ఈ 'పచ్చదనం' కార్యక్రమంలో మీరు కూడా చేతనైన సాయం మాకు అందించండి" అన్నారు.

"ఏమండీ! మీరు పిల్లలని ఈ విషయంలో ప్రోత్సహించకండి. వాళ్ళు అంతలా కష్టపడటం నాకు నచ్చదు" అంది కోపంగా కళ్యాణి.

"అమ్మా! నువ్వు క్రిందటి వేసవి సెలవల్లో ఊటీ వెడదామని నాన్నగారితో కలిసి మమ్మల్ని అక్కడికి తీసుకెళ్ళి, ఆ అందమైన ప్రకృతిని, పూలతోటలను చూస్తూ, మాకు చూపిస్తూ ఎంతో ఆనందించావుగా. ఆ ఊటీలోని ఉద్యానవనాలను, వెళ్ళే త్రోవలో అడవుల్లోని చెట్లను మొక్కలను ఆ దేవుడేమైనా మంత్రదండంతో సృష్టించాడనుకున్నావా?

లేదమ్మా! చాలా కాలంక్రితమే మానవ మనుగడ గురించిన ఆలోచించినవారే అక్కడ విత్తనాలను నాటి, మొక్కలు పెంచితేనే అంతటి అందమైన ప్రకృతికి బాటలు పడ్డాయి. చూపరులకు కనుల విందుచేసే ఉద్యానవనాలు అభివృద్ధిచెందాయి. మరి మనం మాత్రం మన ప్రాంతాలను, పరిసరాలను కాంక్రీట్ అరణ్యాలుగా మార్చి, దూరప్రాంతాలలోగల అడవులకు, ఉద్యానవనాలకు విహారయాత్రలంటూ వెళ్ళి 'ఆహా! ఏం తోటలు? ఏం పచ్చదనం' అనుకుంటూ మురిసిపోతున్నాం.

ఎవరో వచ్చి ఏదోచేసేవరకూ ఎదురుచూస్తూ చేతులుముడుచుకుని ఉందామా? చెప్పమ్మా! మేమిప్పుడు చేసే ఈ పనులవల్ల మన ప్రాంతమంతా పచ్చదనంతో, పరిశుభ్రతతో మరో పదేళ్ళకైనా ఆ ఊటీతో పోటీపడేలా తయారవ్వదా? ఆలోచించమ్మా" అన్నాడు వసంత్.

"ఔను కళ్యాణీ! వాళ్ళ మాష్టారి ప్రోద్బలంతో పిల్లలంతా చక్కని ఆలోచనలతో ముందుకెడుతున్నారు. వాళ్ళ ప్రణాళిక మంచిదేకదా. శ్రమదానం మన పిల్లలొక్కరే చేయటం లేదు. అందుకవసరమయ్యే డబ్బును కూడా పిల్లలందరూ కలిసే సమకూర్చుకోవాలనుకుంటున్నారు. దీన్లో మన పిల్లలకే వచ్చే కష్టమేముంటుంది చెప్పు?

పిల్లలంతా కలసిమెలసి ఐకమత్యంతో ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నారు. తమ సెలవల్ని ఇంతకాలానికి సద్వినియోగం చేసుకోవటానికి ప్రయత్నం చేస్తున్నారు. మనం పెద్దలుగా ఆలోచించలేని విషయం, వారు ఆచరణలో పెట్టాలనుకుంటున్నారు. పెద్దలందరం కూడా వారికి చేయూతనివ్వటంలో తప్పులేదుగా?" అన్నాడు శ్రీనివాస్.

"నా మాటను మీరెప్పుడు విన్నారు? చిన్నప్పటినుండి వాళ్ళను గారాబంచేసి పెంచటంతోనే వాళ్ళు 'ఆడింది ఆట పాడింది పాట'గా తయారయ్యారు. ఇప్పుడు నేను వద్దన్నా మీరు ఆగుతారా? ఏమన్నానా? మీ ఇష్టం వచ్చినట్లు చేసుకుని ఆ కష్టమేదో మీరే పడండి" అంది కళ్యాణి.



# కథ

"అమ్మ అలాగే అంటుందిరా! రేపు మీరు పెట్టిన మొక్కలు పెద్దవై పూలను, కాయలను ఇస్తూంటే అమ్మే మిమ్మల్ని ముద్దు చేస్తుంది. రేపటినుండే మీరంతా కలసి మీ పనులను మొదలుపెట్టండి. అందుకవసరమైన డబ్బు కూడా ఇస్తాను. మనం నర్సరీకి వెళ్ళి మీకు కావలసిన మొక్కలు కొని తీసుకువద్దాం. నేను కూడా మన కాలనీలో ఉన్న పెద్దవారికి మీ కార్యక్రమం గురించి చెప్పి, వారి సహకారం కూడా తీసుకొస్తాను. 'All the best'" అని చెప్పాడు శ్రీనివాస్.

విజయదశమి పండుగరోజున పిల్లలు నాటిన మొక్కలతో కలసి కాలనీలోని పిల్లలు, పెద్దలు, వార్డ్‌మెంబర్‌తో కలిసి ఫోటోలు తీయించుకున్నారు. మర్నాడు లోకల్ ఏరియా పేపర్లలో ఈ వార్త ప్రముఖంగా వచ్చింది.

సెలవలు పూర్తయ్యాక పిల్లలు స్కూలుకెళ్ళి తాముచేసిన మొక్కల కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలను, తాము బాగుచేసిన చెరువులో పూచిన తామర పూవులను, పేపర్‌లో వచ్చిన వార్తల కటింగ్స్‌ను ప్రధానోపాధ్యాయులకి, మిగిలిన టీచర్స్‌కి చూపించారు. అంతా పిల్లలు చేసిన పనులను మెచ్చుకుంటూ, పిల్లలను అభినందించారు. మిగిలిన పిల్లలకు వీరిని స్ఫూర్తిగా చూపిస్తూ, అంతా వీరిని అనుసరిస్తే నగరంలో కాలుష్యం తగ్గి పర్యావరణం బాగుపడుతుందని, మిగిలిన నగరాలకు ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు.

వసంత్, శ్రీకర్‌ల కాలేజీ చదువులు పూర్తయ్యేటప్పటికి కాలనీలో పిల్లలు నాటిన చెట్లు కూడా పెరిగి అక్కడో ఉద్యానవనం ఏర్పడింది.

**-ఉప్పులూరి మధుపత్ర శైలజ**

★★★★★

## వెలుగుకి వేకువులం

పిల్లలం పిల్లలం
వెలుగుకి వేకువులం
చీకటి చీల్చు
చిరు దివ్వెలం
ఆటపాటల
అరుణ కిరణాలం
వివేక సూర్యులం
మట్టిలో మాణిక్యాలం
రాటుదేలిన
రత్నాలం
సూర్యోదయం
పూర్వం నిద్రలేస్తాం
పొద్దున్నే పుస్తకాలు
చదువుతాం
చక్కగా స్నానం చేసి
ఉతికిన బట్టలు కట్టుకుంటాం
తలను దువ్వుతాం

అందంగా ముస్తాబు
అవుతాం
తల్లితండ్రులకు
నమస్కరించుతాం
వడి వడిగా
బడికి పోతాం
పలక బలపం
చేత పట్టేస్తాం
అక్షరాలతో
దేశ భవిష్యత్తు
దిద్దుతాం
అసమానతలను
సరిచేస్తాం

**రాళ్లబండి సంగం నాయుడు**



# రాత్రి ఆకాశం

రాత్రి సమయంలో, ముల్లా నస్రుద్దీన్ వెల్లికిలా పడుకుని నక్షత్రాలతో నిండిన ఆకాశం వైపు చూస్తూ, తన సంచార సంవత్సరాల సంఘటనలను గుర్తుచేసుకున్నాడు.

అప్పుడే, ఎవరో పిలుస్తున్నట్లు అనిపించింది

"ఎవరైనా మేల్కొని ఉన్నారా? అలా అయితే, దయచేసి నా దగ్గరకు వచ్చి నాకు సహాయం చేయండి." అంటూ

ముల్లా గుడారాల వైపు నడిచాడు . ఖరీదైన కార్పెట్ మీద పడుకున్న వ్యక్తిని చూశాడు.

"నీకు చెడు కల వచ్చిందా?" ఆ వ్యక్తిని అడిగాడు.

"లేదు! నువ్వు చూశావా; నేను ఇప్పటికే నిద్రపోతున్నప్పుడు అకస్మాత్తుగా మేల్కొని ఆకాశాన్ని చూసి భావోద్వేగానికి గురయ్యాను" అని ఆ వ్యక్తి అన్నాడు.

"ఓహ్!" ముల్లా ఆశ్చర్యపోయాడు.

"చంద్రుడు నా అందమైన భార్యను గుర్తుకు తెస్తాడు. విశ్వం ఎంత మర్మమైనదో నక్షత్రాలు మనకు చెబుతున్నాయి! చంద్రుడు మరియు నక్షత్రాలు నీకు ఏమి చెబుతున్నాయి?" అని ఆ వ్యక్తి అడిగాడు.

ముల్లా, "నువ్వు నిద్రపోతున్నప్పుడు నీ గుడారాన్ని ఎవరో దొంగిలించారని వాళ్ళు నాకు చెబుతున్నారు!" అని అన్నాడు. ముల్లా,

తన గుడారాన్ని ఎవరో ఎత్తుకేల్లరని అర్ధమైన ఆ వ్యక్తి లబోదేబో మంటూ అరవసాగాడు

ముల్లా తిరిగి తన స్థలానికి వెళ్లి నిద్రకు ఉపక్రమించాడు
★★★★

# కథ



# నీ స్నేహమే కావాలి నాకు

శిథిలావస్థలో వున్న ఓ ఇంటి గోడ తొర్రలో ఒక పావురము, ఆ ఇంటికి ఎదరేవున్న వేప చెట్టు కొమ్మ మీద ఓ కాకి గూళ్ళు కట్టుకొని స్నేహంగా జీవనాన్నిసాగిస్తున్నాయి.

అయితే రూపంలో నల్లగా వుండే కాకికన్నా తనే అందగత్తె అనుకొంటూ కాకిని చులకన చూస్తూ వచ్చేది పావురము. ఆ సంగతి కాకికి తెలియదు.

ఓ రోజు వున్నట్లుండి పెద్ద ఈదురు గాలితో వాన రావటంతో కాకి కాపురం వుంటు న్న చెట్టు నేలకు ఒరిగి గూడు చిన్నాభిన్నమై పోయింది. కాకి ఇక చేసేది లేక ఆ వానలోనే తడుచుకొంటూ ఆశ్రయం కొరకు స్నేహితురాలు పావురము వద్దకు వెళ్ళింది .

“మిత్రమా!ఈ గాలి వానకు నేను కాపురముంటున్నచెట్టు నేలకు ఒరిగి పోవటంతో నా గూడు చిన్నాభిన్నమై పోయింది.నన్ను ఈ రోజు రాత్రికి నీ గూటిలో తల దాచుకోనివ్వు. రేపు ఉదయం మరో చెట్టును వెతుక్కొని వెళ్ళిపోతాను” అని ప్రాధేయ పడింది.

అప్పుడు...వానకు బాగా తడిచి ముద్దయి వచ్చిన ఆ కాకి రూపం పావురానికిఅసహ్యాన్ని కలిగించింది. అలా కనబడిన కాకికి తన గూటిలో ఆశ్రయాన్ని కల్పించకూడదనుకున్న పావురము

“నా గూటిలో నీకు ఆశ్రయం కల్పించటం నాకు ఇబ్బం దికరంగా వుంటుంది. దయచేసి మరో చోటికి వెళ్ళిపో”అంటూ ముఖం చాటేసింది.

పావురమన్న ఆ మాటలకు కాకి చిన్నబుచ్చుకొని బాధ పడుతూ అక్కణ్ణుంచి వెళ్ళిపోతూవుంటే...కాస్త దూరంలో దానికి ఓ రావి చెట్టు కనబడింది.ఆ చెట్టే తనకు అనువైనదని భావించుకున్న కాకి ఆ రాత్రికి ఆ చెట్టు కొమ్మ మీద ఆకుల నడుమ తల దాచుకొంది.

మరుసటి రోజు ఉదయం కాకి యథావిధిగా పొట్ట కూటి కోసం ఆ చుట్టుప్రక్కల ప్రాంతాలకు వెళ్ళి తనకు కావలసిన తిండిని సంపాయించుకొని తింటూనే తను వుండటానికి మంచి గూడు కట్టుకోవాలనుకొంది.అందుకు అనువైన చోటు రాత్రి తను తల దాచుకున్న ఆ రావి చెట్టే మంచిదనుకొంది.వారం రోజుల వ్యవధిలో ఆ చెట్టుమీద గూడు కట్టుకొని అక్కడే కాపురం వుండ సాగింది.

కొన్ని రోజులు గడిచాయి.....

ఓ రోజు వున్నట్లుండి దిగాలు పడ్డ ముఖంతో కాకి వద్దకు వచ్చింది పావురము.

పావురము ఏదో బాధతో తన వద్దకు వచ్చినట్టుందని గ్రహించిన ఆ కాకి ప్రేమతో సాదరంగా ఆహ్వానించి

“ఏంటి మిత్రమా! నన్ను వెతుక్కొంటూ ఇంత దూరం

# కథ

వచ్చావు?" అని అడిగింది.

పావురము బోరున ఏడుస్తూ

"మిత్రమా! నాకిప్పుడు నీ సహాయం కావాలి.నీసహాయం కోసమే నేను ఇందాకా వచ్చాను"అంది.

"నా సహాయమా...ఏంటో చెప్పు? నీ కోసం నేనేం చెయ్యాలి?" అడిగింది కాకి.

"మిత్రమా!నేను నివాసముంటున్న ఇంటి యజమాని క్రొత్త ఇల్లు కట్టుకోవటానికి తన పాత ఇంటిని పడగొట్టాడు. అందులో నా గూడూ పడిపోయింది. ఇప్పుడు నేను గూడు లేని దాననై నీ ఆశ్రయం కోరి ఇందాకా వచ్చాను. నన్ను కొన్నాళ్ళ పాటు నీ గూటిలో తల దాచుకో నివ్వు.నాకు అనువైన గూటిని నేను కట్టుకొంటూనే వెళ్ళి పోతాను" ప్రాధేయపడి అడిగింది పావురము.

మరు ఆలోచనకు తావివ్వని కాకి వెంటనే

"అలాగే! నువ్వు కొత్త గూడును కట్టుకునే వరకు ఇక్కడే నాతో నా గూటిలోనే వుండుపో!"అన్నది.

"ధన్యవాదాలు మిత్రమా!;అని, మనసులో "కాకి ఎంత గొప్పదో!తను రూపంలోనల్లగా వున్నా దాని మనసు వెన్నలా తెల్లనిది. నేను అందంగా వున్నానన్నమిడిసి పాటుతో దానిని అవమానించాను. కాని తను నన్ను ఎంతో ప్రేమతో ఆహ్వానించి ఆశ్రయమిచ్చింది. ఇకపై నేనూ నా అహాన్ని వీడి కాకిలా అందరి పట్ల ప్రేమతో, స్నేహంగా వుంటాను. నిజంగా ఇంత మంచి మనసున్న ఈ కాకి స్నేహం నాకు జీవితాంతం కావాలి అనుకొంది పావురము.

**-బొందల నాగేశ్వరరావు**

## బాల గేయం




చేత వెన్నముద్ద; చెంగల్వ పూదండ;

బంగారు మొలతాడు; పట్టు దట్టి;

సందె తాయత్తు; సరిమువ్వ గజ్జెలు;

చిన్నికృష్ణ! నిన్ను నే చేరికొలుతు.

చిన్ని కృష్ణుడు, బాల కృష్ణుడు. ఎంత ముద్దుగా ఉన్నాడంటే;– ఒక చేతిలో వెన్నముద్ద పట్టుకుని ఉన్నాడట;ఎఱ్ఱకలువపూల దండ అలంకరించారట;మొలకు బంగారపు మొలత్రాడు కట్టారట;చక్కటి పట్టుబట్ట గోచీపోసి కట్టారట;చేతి దండకు తాయత్తు కట్టారట;కాళ్ళ గజ్జలు గల్లుగల్లంటునాయట;

అలాంటి అద్భుతరూపంలో దర్శనమిస్తున్న ఆ కృష్ణభగవానుని దగ్గరకు చేరి సంతోషంగా నిన్ను సేవించుకుంటాను అని చెప్పుకుంటున్నారు.

# కథ



## అసూయ చాలా చెడ్డది

హరితారణ్యానికి రాజు కేసరి అనే సింహం.దానికి మంత్రి హస్తి అనే ఏనుగు.

హస్తి బాగా ముసలిది అయ్యాక కేసరిని అనుమతి అడిగి విశ్రాంతి తీసుకోసాగింది.

అడవిలో బాగా తెలివయిన వారెవరా అని ఆలోచించి కేసరి ఎలుగుబంటిని తనమంత్రి గా నియమించుకుంది.

ఎలుగుబంటిని మంత్రి గా నియమించుకున్నప్పటినుండి దాని మీద మిగిలిన అడవిజంతువులకంతా అసూయ ఎక్కువయిపోయింది.

ఒకరోజు తోడేలు కేసరిని కలిసి,'పోయి పోయి ఎలుగుబంటి ని మంత్రిగా చేసుకున్నారే!అదొక వికారి.వళ్ళంతా వెంట్రుకలే. అన్నది.

ఆ విషయం కేసరి ఎలుగుబంటితో అన్నది.

ఎలుగుబంటి ఆశ్చర్యపోయింది..

తోడేలు తనకు బాల్యమిత్రుడు.అతడే తనను అలా అన్నాడే అని బాధపడింది.

తరువాత కొద్దిరోజులకు కుందేలు కేసరినికలిసి ,'మీరేమిటీ ?ఎవరూ దొరకనట్టు ఎలుగుబంటిని మంత్రిగా పెట్టుకున్నారు.జాగ్రత్త!.సమయం చూసి ముంచేయగలదు'అన్నది..

ఆమాట కేసరి ఎలుగుబంటితో అన్నది.'అరే ఏమిటీ?కుందేలు అలా అన్నదా?కనపడగానే ఎలుగుమామాఅంటూ ఆప్యాయంగా పలకరిస్తుందే.'అని ఎలుగుబంటి బాధపడింది.

తరువాత జింక కేసరినికలిసి,'ప్రభూ!జాగ్రత్త!ఎలుగుబంటి అసలే మంచి జంతువుకాదు' అన్నది.ఈ విషయం కూడ కేసరిఎలుగుబంటితో చెప్పింది.

# కథ

సుమబాల
పిల్లల మాస పత్రిక



ఎలుగుబంటి బాధ అంతా యింతా కాదు.ఎందుకంటే తనను జింక చూసినప్పుడల్లా' అన్నా అంటూ ఆప్యాయత చూపిస్తుంది.

అలాంటి జింకే ఇలా అన్నదంటే ఏమనుకోవాలి ?'అనుకుంటూ    కనిపించిన జంతువుకల్లా తోడేలు,కుందేలు,జింక చేసిన పని చెప్పిబాధ పడసాగింది.

ఆ సంగతి కేసరికి తెలిసి,'ఎంత మనకు దగ్గరవారయినా మనకు ఏదైనా గొప్ప మేలు జరిగినపుడు అసూయపడడం సహజం

.ఆ అసూయ ద్వేషాన్ని కలిగించి చెడుగా మాట్లాడేటట్టు చేస్తుంది. అది విని మనం బాధ పడకూడదు.మన పని మనం చేసుకుంటూపోవాలి.అంతే తప్పవారి మాటలు గురించి ఆలోచించి మనసు పాడు చేసుకోకూడదు..నీకీ విషయం తెలియజేయడానికే  నిన్ను ఎవరేమన్నా వెంటనే నీకు చెప్పాను'అన్నది కేసరి.

మంచి పాఠం నేర్చుకున్నానని ఎలుగుబంటి  సంతోషించింది.

**-గంగిశెట్టి శివ కుమార్**



## కథ



# హితోక్తి

రామయ్య, సోమయ్యలు అన్నదమ్ములు. వాళ్ళ మాతృమూర్తి చనిపోయినందున స్మశానంలో ఖర్మ కాండలు చేయనారంభించారు. పంతులు గారు చెప్పినట్లు పిండాలు పెట్టి, వారి అమ్మగారికి ఇష్టమైన వంటలు ఒక విస్తరాకులో వేసి ఆచారం ప్రకారం కాకులకు పిండాల విందు పెట్టారు. కాకులు వాటిని ముట్టుకుంటే తమ అమ్మ ఆత్మకు శాంతిగా వారు భావించారు.

యమలోకంలో నరక బాధలు భరించే వారి బంధువులు అలా మరణించిన వారికి సమర్పించే పిండాలను కాకులు తిన్నప్పుడే వారికి తృప్తి కలుగుతుందని యముడు కాకులకు వరమిచ్చాడు. యముడే కాకి రూపంలో వస్తాడని విశ్వాసం. తమను చూసి వచ్చే కాకులు రాకుండా పోతాయని అక్కడున్న వారు దూర దూరంగా జరిగారు.

కొద్ది సేపటి తర్వాత ఎక్కడినుంచో ఓ రెండు కాకులు వచ్చి చుట్టూ పరికించ సాగాయి. 'కావ్.. కావ్.. ' అంటూ వాటి పరిభాషలో ధ్వనులు చేయ సాగాయి. 'హమ్మయ్య.. కాకులు వచ్చాయి. అంతే చాలు.. ' అంటూ అక్కడ ఉన్న బంధుమిత్రులు అందరూ ఊపిరి పీల్చుకుని మరింత దూరంగా జరిగారు. చూసీ.. చూసీ ఆ రెండు కాకులు ఆ విస్తరాకు మీద వాలాయి. అందరూ నిశ్శబ్దంగా చూడసాగారు. అలా వాలిన ఆ కాకులు 'కావ్..కావ్..' అని బిగ్గరగా పదేపదే అరవసాగాయి.

వాటి అరుపులు విని ఎక్కడినుంచో చాలా కాకులు వచ్చి సమిష్టిగా ఆ పిండాలను ఆరగించ సాగాయి. రామయ్య, సోమయ్యలు వారి బంధు మిత్రులతో తృప్తిగా వెనుదిరిగారు. అలా వెనుదిరిగిన రామయ్య, సోమయ్యల భుజాన్ని తట్టి వారి మేనమామ చంద్రయ్య 'అల్లుళ్ళూ! ఆ కాకులను చూస్తే మీకు ఏమనిపిస్తుందిరా? ' అని అడిగాడు. వారికేమీ అర్థం కానట్టు మొహం పెట్టారు.

చంద్రయ్యనే వివరంగా చెప్పాడు.. 'తమకు దొరికిన విందును ఏ విధమైన స్వార్థాపేక్ష లేకుండా సమిష్టిగా ఆరగించి ఆనందించాయి నోరు లేని ఆ జీవాలు. మరి మీరు వేరు వేరు సంసారాలు పెట్టి, స్వార్థంతో మీ మీ సంపాదన ఎక్కడ తరిగి పోతుందేమోనని కన్నతల్లిని సైతం వంతులు వేసుకుని సాకారు. మీరు విడి విడిగా

# కథ

ఉంటున్నారు కదా అని నా వంటి మీ శ్రేయోభిలాషులు మీ మీ ఇళ్లకే రావడం మాని వేశారు. అలా కలిసి ఉండటంలో ఉన్న ఆనందం ఆ కాకులను చూసి నేర్చుకోండిరా.. ఇక నుంచి మీ అమ్మ మాసికాలు ప్రతి నెలా కలిసి ఉమ్మడిగా పెట్టండి. అప్పుడే మీ అమ్మ ఆత్మకు శాంతి కలుగుతుంది. '

మేనమామ చెప్పిన హితోక్తికి కించిత్తు అపరాధ భావనతో తలలు వంచుకున్నారు రామయ్య, సోమయ్యలు.

**- పంతంగి శ్రీనివాస రావు,**

# పంచతంత్రంకథలు

## అల్లరి కోతి


. ఒకరోజు ఒక ఋషి అడవి గుండా వెళుతుండగా, రెండు బంగారు పొట్టేళ్లు (బిల్లీ మేకలు) ఒకదానితో ఒకటి పోరాడుతుండటం చూశాడు.



పోరాట మేకలు మరియు నక్క – పంచతంత్ర కథా చిత్రం రెండూ గాయపడి, వాటి తలలు మరియు శరీరాల నుండి రక్తం కారుతున్నప్పటికీ, అవి పోరాటం ఆపకుండా ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నాయి.

అదే సమయంలో, ఆకలితో ఉన్న ఒక నక్క అటుగా వెళుతోంది. అతను రక్తమంతా చూసినప్పుడు, అతను పోరాట పొట్టేళ్లను పట్టించుకోకుండా నేల నుండి రక్తాన్ని నాకడం ప్రారంభించాడు.ఇదంతా చూస్తూ, ఋషి తనలో తాను ఇలా అనుకున్నాడు, "ఈ నక్క ఒక మూర్ఖుడు, ఎందుకంటే అది రక్తపు వాసనకు అత్యాశగా మారింది. పోరాట పొట్టేళ్ల మధ్యకు వస్తే, అది ఢీకొని తనను తాను గాయపరచుకుంటుంది".

ఆ ఋషి ఆలోచించేలోపే, మరింత రక్తం కోసం ఆరాటపడే నక్క పోరాడుతున్న పొట్టేళ్ల గ్గరికి వచ్చి, వాటి పోరాటం మధ్యలో చిక్కుకుంది.



రెండు పొట్టేళ్లు పొరపాటున అతనిని ఢీకొన్నాయి. అతని తలపై దెబ్బలు తగిలాయి, తీవ్రంగా గాయపడినందున అతను కింద పడిపోయాడు.

నీతి :దురాశ కారణంగా రాబోయే ప్రమాదాన్ని గ్రహించలేము



# గోతిలో నీతులు

లేళ్ళపల్లి గ్రామంలో రంగయ్య అనే రైతు ఉండేవాడు. తనకు ఉన్న రెండు ఎకరాల మాగాణికి తోడు మరో రెండు ఎకరాల పొలం కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసేవాడు. ప్రకృతి వైపరీత్యాలవల్ల నైతేనేమి, నకిలీ విత్తనాల కారణంగా నైతేనేమి, పంటలు సరిగా పండక ఆదాయం అంతంత మాత్రంగానే ఉండేది.

రంగయ్య కొడుకు సూర్యం పదవ తరగతి చదివి, తండ్రికి వ్యవసాయంలో సాయంచేస్తుండేవాడు. ఆ ప్రాంతంలో ఆడపిల్లల తల్లిదండ్రులు తమ కూతుళ్ళకు భర్తలుగా ఉద్యోగస్థులకే ప్రాధాన్యతను ఇస్తుండేవారు. అందువల్ల పాతికేళ్ళు వచ్చినా సూర్యం అవివాహితుడిగానే ఉండిపోయాడు. అడపాదడపా ఏవైనా సంబంధాలు వచ్చినా— సూర్యం వాటి గురించి రహస్యంగా స్నేహితులతో చెప్పుకునేవాడు.

దాంతో ఎవరో ఒకరు అతనికంటె ముందే వెళ్ళి ఆ సంబంధం ఖాయం చేసేసుకునేవారు. అలాగే పలువిషయాలలో జరిగేది. కొడుకు తెలివితక్కువతనానికి తండ్రి మందలించేవాడు. ఐనా సూర్యం తన అలవాటును మార్చుకోలేకపోయాడు.

ఓసారి పొలంలో పనిచేస్తుంటే రంగయ్యను త్రాచుపాము కరచింది. సమయానికి వైద్యుడు ఊళ్ళో లేకపోవడంతో సరైన వైద్యం అందలేదు. తాను చనిపోవడం ఖాయం అనుకున్న రంగయ్య, కొడుకుతో "నీకు పెళ్ళిచేయకుండానే వెళ్ళిపోతున్నానే అని బాధగా ఉంది నాకు. భూమిని నమ్ముకున్నవాళ్ళం మనం. ఎట్టి పరిస్థితులలోనూ వ్యవసాయాన్ని విడవకు. ఇకపైన సలహాలు ఇచ్చేందుకు నేను ఉండను. తెలివిగా మసలుకుని వృద్ధిలోకి రా. మీ అమ్మను జాగ్రత్తగా చూసుకో" అన్నాడు. "నేను పోయాక మన ఇంటి పెరటిలో ఉన్న జామిచెట్టు మొదలులో తూర్పు వైపున త్రవ్వి చూడు. నీకు మేలు జరుగుతుంది," అంటూ కన్ను మూసాడు.

తండ్రి హఠాన్మరణం సూర్యాన్ని కృంగదీసింది. కొద్దదినాల తరువాత, తండ్రి చెప్పినట్లే జామిచెట్టు వద్ద త్రవ్వాడు. అక్కడ ఓ గొయ్యి, అందులోంచి ఓ చిన్న డబ్బా

# కథ

బైటపడ్డాయి. ఆ డబ్బాలో ఓ చీటీ ఉంది. అందులో ఇలా రాసివుంది – 'రహస్యాన్ని బాహాటంగానూ... బాహాటంగా చెప్పదగిన దాన్ని రహస్యంగానూ చెప్పు'.

తండ్రి ఆంతర్యం అర్థంకాని సూర్యం, 'నాన్న నాకోసం ఇక్కడ నిధులేవో దాచియుంటాడనుకున్నాను. కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్టు, ఈ గోతిలోని నీతులా!?' అనుకుని నిరుత్సాహం చెందాడు.

ఇలా ఉండగా ఓ రోజున సూర్యం తమ పొలంలో అరక దున్నుతుంటే లంకెబిందె ఒకటి బైటపడింది. అందులో నగలూ, బంగారు నాణేలూ ఉన్నాయి. ఆనందంతో వాటిని ఇంటికి తీసుకువెళ్ళి తల్లికి చూపించాడు. "ఈ విషయం బైటకు పొక్కితే వీటిని ప్రభుత్వం వశం చేసుకుంటుంది. ఎవరికీ చెప్పకు" అందామె.

కాని, తరువాత తాను వాటిని ఖర్చుచేసుకుంటుంటే అందరికీ అనుమానం రాకతప్పదనిపించింది సూర్యానికి. ఆలోచిస్తుంటే, గోతిలోని నీతులు గుర్తుకు వచ్చాయి. రచ్చబండ దగ్గర కూర్చుని, "నా పొలంలో బంగారం పడింది" అంటూ అడిగినవారికి, అడగనివారికీ కూడా చెప్పనారంభించాడు.

"లంకెబిందులు ఏవైనా దొరికాయేమిట్రా అల్లుడా?" అని ఎవరో మేళమాడితే, "సరిగా ఊహించావు, మామా! లంకెబిందే దొరికింది" అని జవాబిచ్చాడు సూర్యం. అతని మాటలకు నవ్వుకున్నారేతప్ప, ఎవరూ పట్టించుకోలేదు. 'నిజంగానే లంకెబిందెలు దొరికితే గప్ చిప్ గా దాచుకుంటారే తప్ప, అలా చాటింపు వేసుకోరు' అన్నది వారి ఆలోచన.

తరువాత సూర్యం కొందరు బంధుమిత్రుల వద్దకు వెళ్ళి, 'తనకు ఓ లాటరీలో పది లక్షల రూపాయల బహుమతి వచ్చిందనీ, ఆ సంగతి తెలిస్తే దొంగలు దోచుకుపోయే ప్రమాదం ఉందనీ' రహస్యంగా చెప్పాడు. దాన్ని నమ్మారంతా. ఐతే అతను కొందరికే రహస్యంగా చెప్పిన సమాచారం ఆ గ్రామమే కాక చుట్టుపక్కల గ్రామాలకు కూడా ప్రాకిపోయింది. అంతా అతన్ని అభినందించారు. తండ్రి ముందుచూపుతో రాసిపెట్టిన 'గోతిలోని నీతుల' సారం ఇప్పుడు పూర్తిగా బోధపడింది సూర్యానికి.


కొద్ది నెలలు ఆగి, లంకెబిందెలోని నాణేలను కొద్దికొద్దిగా పట్టణంలో మార్చుకుంటూ వ్యవసాయానికి వినియోగించాడు సూర్యం. లాటరీలో వచ్చిన సొమ్మును ఖర్చుచేస్తున్నాడనుకున్నారంతా. ప్రభుత్వాన్ని మోసగించానే అన్న ఆలోచన మదిని దొలుస్తుంటే, తిరుమలకు వెళ్ళి అపరాధ రుసుముగా అందులోంచి కొంత సొమ్మును దేవుడి హుండీలో వేసి చెంపలు వాయించుకున్నాడు సూర్యం.

ఆధునిక పనిముట్లను కొనుగోలుచేసి సాగుచేయడంతో అతని వ్యవసాయం బాగా వృద్ధి చెందింది. కొంత పొలం కూడా కొన్నాడు... సూర్యం గురించి ఆలకించిన పొరుగూరికి చెందిన ఓ భూస్వామి తన కుమార్తెనిచ్చి పెళ్ళిచేసి అతన్ని తన అల్లుణ్ణి చేసుకున్నాడు.

**-విశ్వమోహిని**

సుమబాల
పిల్లల మాస పత్రిక







# గెలీలియో

ఆధునిక భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయస్థాయిలో ఇనుమడింపజేసిన వ్యక్తుల్లో సర్ సీవీ రామన్ (CV Raman) అగ్రగణ్యుడు. వైజ్ఞానిక ఆవిష్కరణల్లో భారతీయులకు నోబెల్ (Nobel) రావడం గగనం.. అలాంటిది సర్ సీవీ రామన్ ఆ ఘనత సాధించి సరికొత్త చరిత్రను లిఖించారు. అంతేకాదు, భౌతిక శాస్త్రంలో నోబెల్ ( Physics Nobel) అందుకున్న మొట్టమొదటి ఆసియా వాసిగా రికార్డు నెలకొల్పారు. పరిశోధనల కోసం భారతీయులు విదేశాలకు వెళ్లడమేంటి?. విదేశీయులే.. పరిశోధనల కోసం ఇక్కడకు రావాలని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి రామన్.

సీవీ రామన్ ముందు వరకూ సైన్స్‌లో నోబెల్ బహుమతులు పాశ్చాత్య దేశాలకు చెందిన శాస్త్రవేత్తలకే దక్కేవి. కానీ, రామన్ అచ్చమైన భారతీయునిగా (Indian) ఈ గడ్డపైనే చదువుకుని, తలమానికమైన పరిశోధనలు జరిపి సైన్స్‌లో దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి తెలియజేసి.. భారత్‌కు నోబెల్ సాధించిపెట్టారు. 'నా మతం సైన్సు.. దానినే జీవితాంతం ఆరాధిస్తా..' అని చెప్పి తుదిశ్వాస వరకూ శాస్త్రాన్వేషణలోనే గడిపిన దార్శనికుడు ఆయన.

సీవీ రామన్‌గా పేరుగాంచిన ప్రముఖ భౌతికశాస్త్రవేత్త చంద్రశేఖర్ వెంకటరామన్.. 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ను కనుగొనడంతో ఆ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా (National Science Day) జరుపుకుంటున్నాం. భౌతికశాస్త్రంలో రామన్ చేసిన అపారమైన సేవలకు గుర్తింపుగా ఆయన గౌరవార్థం రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజును జాతీయసైన్స్ దినంగా భారత ప్రభుత్వం ప్రకటించింది.1888 నవంబరు 7న తమిళనాడులోని తిరుచిరాపల్లిలో చంద్రశేఖర్ అయ్యర్, పార్వతి అమ్మాళ్ దంపతులకు రామన్ జన్మించారు. విశాఖపట్నంలో ప్రాథమిక విద్యను పూర్తిచేసిన రామన్ చిన్ననాటి నుంచే విజ్ఞాన శాస్త్ర విషయాలపై అమితమైన ఆసక్తిని ప్రదర్శించేవారు. తండ్రి కూడా భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు కావడంతో దానిపై ఆయన మరింత కుతూహలం పెంచుకున్నారు. తెలివైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్న రామన్ 12 ఏళ్లకే మెట్రిక్యులేషన్ పూర్తి చేసి ఫిజిక్స్‌లో బంగారు పతకాన్ని సాధించారు. ఆ తర్వాత

గెలీలియో ఒక ఇటాలియన్ శాస్త్రవేత్త మరియు పండితుడు, ఆయన ఆవిష్కరణలలో టెలిస్కోప్ కూడా ఉంది. ఆయన ఆవిష్కరణలు ఆధునిక భౌతిక శాస్త్రం మరియు ఖగోళ శాస్త్రానికి పునాది వేసాయి..గెలీలియో ఒక ఇటాలియన్ ఖగోళ శాస్త్రవేత్త, గణిత శాస్త్రవేత్త, భౌతిక శాస్త్రవేత్త, తత్వవేత్త మరియు ప్రొఫెసర్, అతను భౌతిక శాస్త్ర అధ్యయనానికి దీర్ఘకాలిక చిక్కులతో ప్రకృతి యొక్క

# సైన్స్ కథలు ..

మార్గదర్శక పరిశీలనలు చేశాడు.

అతను ఒక టెలిస్కోప్‌ను కూడా నిర్మించాడు . సూర్య-కేంద్రీకృత సౌర వ్యవస్థను సమర్థించే కోపర్నికన్ సిద్ధాంతానికి మద్దతు ఇచ్చాడు. గెలీలియో తన నమ్మకాల కోసం చర్చి ద్వారా రెండుసార్లు మతవిశ్వాశాల ఆరోపణలు ఎదుర్కొన్నాడు .

గెలీలియో గెలీలీ ఫిబ్రవరి 15, 1564న ఇటలీలోని డచీ ఆఫ్ ఫ్లోరెన్స్‌లోని పిసాలో జన్మించాడు.ప్రముఖ సంగీతకారుడు మరియు సంగీత సిద్ధాంతకర్త విన్సెంజో గెలీలీ. గియులియా అమ్మనాటి దంపతులకు జన్మించిన ఆరుగురు పిల్లలలో గెలీలియో మొదటివాడు. 1574లో, కుటుంబం ఫ్లోరెన్స్‌కు తరలివెళ్లింది, అక్కడ గెలీలియో వల్లోంబ్రోసాలోని కమల్డోలీస్ ఆశ్రమంలో తన అధికారిక విద్యను ప్రారంభించాడు. 1583లో, గెలీలియో వైద్యశాస్త్రం చదవడానికి పిసా విశ్వవిద్యాలయంలో ప్రవేశించాడు . అద్భుతమైన తెలివితేటలు మరియు చురుకుదనంతో సాయుధుడైన అతను త్వరలోనే అనేక విషయాలపై, ముఖ్యంగా గణితం మరియు భౌతిక శాస్త్రాలపై ఆకర్షితుడయ్యాడు.

పిసాలో ఉన్నప్పుడు, గెలీలియో ప్రపంచాన్ని అరిస్టాటిల్ దృక్పథానికి గురయ్యాడు , అప్పట్లో అది ప్రముఖ శాస్త్రీయ అధికారం మరియు రోమన్ కాథలిక్ చర్చి ఆమోదించిన ఏకైక దృక్పథం.

మొదట్లో, గెలీలియో తన కాలంలోని ఇతర మేధావుల మాదిరిగానే ఈ అభిప్రాయాన్ని సమర్థించాడు మరియు విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ కావాలనే తపనతో ఉన్నాడు. అయితే, ఆర్థిక ఇబ్బందుల కారణంగా, గెలీలియో 1585లో డిగ్రీ పొందే ముందు విశ్వవిద్యాలయాన్ని విడిచిపెట్టాడు.

విశ్వవిద్యాలయం నుండి బయటకు వచ్చిన తర్వాత గెలీలియో గణిత శాస్త్రాన్ని అభ్యసించడం కొనసాగించాడు, చిన్న చిన్న బోధనా పదవులతో తనను తాను పోషించుకున్నాడు.

ఈ సమయంలో అతను చలనంలో ఉన్న వస్తువులపై తన రెండు దశాబ్దాల అధ్యయనాన్ని ప్రారంభించాడు మరియు చిన్న పరిమాణాలను తూకం వేయడం యొక్క హైడ్రోస్టాటిక్ సూత్రాలను వివరించే ది లిటిల్ బ్యాలెన్స్‌ను ప్రచురించాడు , ఇది అతనికి కొంత కీర్తిని తెచ్చిపెట్టింది. దీని వలన అతనికి 1589లో పిసా విశ్వవిద్యాలయంలో బోధనా పదవి లభించింది.

అక్కడ ఉన్నప్పుడు, గెలీలియో పడిపోతున్న వస్తువులతో తన కల్పిత ప్రయోగాలు నిర్వహించాడు మరియు తన మాన్యుస్క్రిప్ట్ డు మోటు (చలనంపై) ను రచించాడు , ఇది చలనం మరియు పడిపోయే వస్తువుల గురించి అరిస్టాటిల్ అభిప్రాయాల నుండి నిష్క్రమణ. గెలీలియో తన పని గురించి అహంకారాన్ని పెంచుకున్నాడు మరియు అరిస్టాటిల్‌పై అతని కఠినమైన విమర్శలు అతనిని తన సహచరులలో ఒంటరిగా ఉంచాయి. 1592లో, పిసా విశ్వవిద్యాలయంతో అతని ఒప్పందం పునరుద్ధరించబడలేదు.

గెలీలియో త్వరగా పాడువా విశ్వవిద్యాలయంలో జ్యామితి, మెకానిక్స్ మరియు ఖగోళ శాస్త్రాలను బోధించే కొత్త స్థానాన్ని సంపాదించాడు . ఈ నియామకం అదృష్టవశాత్తూ జరిగింది, ఎందుకంటే అతని తండ్రి 1591లో మరణించాడు, తద్వారా తన తమ్ముడి సంరక్షణ బాధ్యతను గెలీలియోకు అప్పగించాడు.

పాడువాలో తన 18 సంవత్సరాల పదవీకాలంలో, అతను వినోదాత్మక ఉపన్యాసాలు ఇచ్చాడు మరియు పెద్ద సంఖ్యలో అనుచరులను ఆకర్షించాడు, అతని కీర్తిని మరియు లక్ష్య భావాన్ని మరింత పెంచుకున్నాడు.

జూలై 1609లో, గెలీలియో డచ్ కళ్ళజోడు తయారీదారులు నిర్మించిన ఒక సాధారణ టెలిస్కోప్ గురించి తెలుసుకున్నాడు మరియు త్వరలోనే తన స్వంతంగా ఒకదాన్ని అభివృద్ధి చేశాడు. ఆగస్టులో, అతను దానిని కొంతమంది వెనీషియన్ వ్యాపారులకు ప్రదర్శించాడు, వారు నావిగేషన్ మరియు నౌకలను గుర్తించడంలో దాని విలువను చూశారు. వాటిలో చాలా వాటిని తయారు చేయడానికి వ్యాపారులు గెలీలియోకు జీతం ఇచ్చారు.

గెలీలియో ఆశయం అతన్ని మరింత ముందుకు తీసుకెళ్లింది, మరియు 1609 శరదృతువులో అతను తన



ఆచార్య ఇరపని మాధవి

# జరద్గవం కథ

.భాగీరథి నది ఒడ్డున కల పెద్ద జువ్వి చెట్టు తొర్రలో జరద్గవమనే ముసలి గుడ్డి గద్ద నివసిస్తుంది. ఆ చెట్టు మీద నివసించే మిగిలిన పక్షులు దానికి తాము తెచ్చుకున్న ఆహారంలో కొంత పెట్టేవి. అది ఆవిధంగా జీవనం సాగిస్తుంది. ఒకరోజు దీర్ఘకర్ణమనే పిల్లి పక్షిపిల్లలను తినాలని ఆ చెట్టు దగ్గరకు చప్పుడు చేయకుండా వచ్చింది. ఆ పిల్లి రావటం చూసిన పక్షిపిల్లలు భయంతో కూయసాగాయి. ఆ శబ్దాలు విని జరద్గవం ఎవరో పరాయివారు వచ్చారని భావించి ఎవరక్కడ అని బిగ్గరగా అరిచింది. అప్పుడా పిల్లి గద్దను చూచి భయపడి " హా! చచ్చితిని, చాలా దగ్గరగా వచ్చాను, తిరిగిపోలేను, తప్పించుకొనే ఉపాయం లేదు. సమయం మించింది, ఇప్పుడు వెనుదీయకూడదు. ఏది జరగాలనుంటేఅది జరగక మానదు. రోట్లో తల పెట్టి రోకట్ పోటుకు భయపడకూడదు. ఇప్పుడు మంచితనం నటించి దీనికి నమ్మకం కలిగిస్తాను" అని ఆలోచించి గద్ద ఎదురుగా వచ్చి నిలబడింది.

పిల్లి గద్దతో "అయ్యా! నమస్కారం" అంది. దానికి గద్ద ఎవరునువ్వని అడుగగా తన పేరు దీర్ఘకర్ణమని, తానొక పిల్లినని చెప్పింది. వెంటనే గద్ద " నువ్వు వెంటనే ఇక్కడ నుంచి దూరంగా పో, పోకపోతే నీ ప్రాణాలు నీవి కావు, చూడు నా దెబ్బ" అంది. దానికి పిల్లి " అయ్యా! ముందు నా మాట వినండి, నేను చంపదగినవాడనో, కాదో విచారించండి, తర్వాత మీకు తోచినట్లు చెయ్యండి. గుణదోషాలనుబట్టి వీడు పూజింపదగినవాడు, వీడు వధింపదగినవాడని నిర్ణయించాలి కాని జాతినిబట్టి నిర్ణయించవచ్చా?" అంది. దానికి గద్ద నువ్వు వచ్చిన పనేంటి అని అడిగింది. దానికా పిల్లి " నేను రోజూ ఈ గంగానదిలో స్నానం చేస్తూ, మాంసాహారం వదిలి, బ్రహ్మచారిగా ఉంటూ చాంద్రాయణ వ్రతం చేస్తున్నాను. ఇక్కడి పక్షులు మీరు ధర్మజ్ఞులని, మంచివారని అనుకుంటుంటే విని చాలా రోజుల నుంచి మీ దర్శనం చేసుకోవాలని అనుకుంటున్నాను. ఆ కోరిక ఈరోజుకి తీరింది. మీరు విద్యావంతులు, పెద్దవారు కనుక మీ

# నీతి చంద్రిక కథలు

నుండి ధర్మాలు వినాలని కూడా అనుకుంటున్నాను. ధర్మం తెలిసిన మీరే ఇంటికి వచ్చిన వాడిని చంపటానికి ప్రయత్నించారు. గృహస్థ ధర్మం ఇదేనా? ఇంటికొచ్చిన శత్రువుకైనా ఆతిథ్యం ఇవ్వాలి, డబ్బు లేకపోతే మంచి మాటలతోనైనా సత్కరించాలి, ఇంటికి వచ్చిన అతిథి ఉస్సూరని వెళ్లకూడదు, అది పాపం కలిగిస్తుంది" అని అంది.

అప్పుడు గద్ద " పిల్లులకు మాంసమంటే చాలా ఇష్టం కదా, ఇక్కడ నా పక్షిపిల్లలున్నాయి, అందుకే అలా చెప్పాను" అంది. దానికా పిల్లి కృష్ణ కృష్ణ అంటూ రెండు చెవులు మూసుకొని" ఎంత పాపం చేసి ఈ పిల్లి జన్మ ఎత్తానో, ఇది చాలక ఈ పాపం కూడా కట్టుకోవాలా? ఎంత మాట వినవలసి వచ్చింది. ధర్మశాస్త్రాలు విని ఏ కోరికలు లేనివాడనై, చాంద్రాయణ వ్రతం చేస్తున్న నేను ఇలాంటి పాపం చేస్తానా?


ధర్మ శాస్త్రాలన్నీ అహింసే పరమ ధర్మమని చెబుతున్నాయి. ఏ హింసా చేయకుండా ఇతర జీవుల పట్ల దయ చూపే వారికి స్వర్గం లభిస్తుంది. భూతదయ కలవాడే సర్వ ధర్మాలను ఆచరించినవాడు, అది లేనివాడు ఇంక ఏ ధర్మం ఆచరించినా ఆచరించనివాడే అవుతాడు. మనం చేసిన ధర్మమే మనకు సహాయమవుతుంది కానీ మిగిలినవేవీ ఈ లోకంలో సహాయపడవు. ముందు ఇవన్నీ తెలియక చెడిపోయాను, తెలిసి ఇంక చెడతానా? అడవిలో దొరికే ఏ కూరగాయలతోనో ఆకలి తీర్చుకోవచ్చు.

ఈ పాడుపొట్ట కోసం అంత పాపం చేస్తానా?ఎంత మాటన్నారు" అని ఎంతో బాధ నటించింది. దానికి గ్రద్ద " కోపగించుకోకు, కొత్తగా వచ్చినవారి స్వభావం రాగానే ఎలా తెలుసుకోగలం? అప్పుడు తెలియక అన్న మాటను తప్పుగా అనుకోకు.


పోయినమాట పోనివ్వు. ఇంక నువ్వు నా ఇష్టమైనట్లు రావచ్చు, పోవచ్చు, నా దగ్గర ఉండవచ్చు, నీకింక ఏ అడ్డం లేదు" అని చెప్పింది. పిల్లి గ్రద్దతో కలిసి స్నేహంగా ఉంటూ ఆ తొర్రలోనే నివసించటం మొదలుపెట్టింది. ఇలా కొన్ని రోజులు గడిచిన తర్వాత పిల్లి అర్ధరాత్రి సమయంలో చప్పుడు చేయకుండా చెట్టెక్కి పక్షిపిల్లల గొంతు కొరికి తెచ్చి తొర్రలోనే పెట్టుకొని తినసాగింది. అక్కడి పక్షులు తమ పిల్లలు కనిపించక ఏడుస్తూ అంతా వెదకటం ప్రారంభించాయి. అది తెలిసి పిల్లి తొర్రను వదిలి పారిపోయింది. పక్షులు వెదుకుతూ వచ్చి తొర్రలో తమ పిల్లల ఎముకలు చూచి ఈ గద్దే మన పిల్లలను తిన్నదని నిశ్చయించి ఆ గద్దను గోళ్లతో రక్కి, ముక్కులతో పొడిచి చంపాయి.

కాబట్టి కొత్తగా వచ్చిన వారిని నమ్మకూడదు. మనల్ని పొగిడారని, నోటికొచ్చిన ధర్మాలు చెప్పారని వారి ప్రవర్తన చూడకుండానే మంచివారిగా ఎవరినీ భావించకూడదు. నమ్మినా ఎంత స్వేచ్ఛ ఇవ్వాలో అంత వరకే ఇవ్వాలి. లేకపోతే దుష్టులని నమ్మిన కారణంగా ప్రాణాలే పోగొట్టుకోవలసి వస్తుంది అనే నీతి ఈ కథ చెబుతుంది. ఇంకా ఈ కథలో కనిపించే విశేషం ముసలిదైన గద్దను మిగిలిన పక్షులు పోషించటం. అహింసను మించిన ధర్మం లేదని కూడా ఈ కథ తెలియజేస్తుంది.

**-ఆచార్య ఇరపని మాధవి**



# రాము - రోబో







రాము చదివే స్కూల్ దగ్గర రోజు ఒక అతను బండి మీద ఐస్ క్రీమ్స్ అమ్ముతూ ఉంటాడు .

అతను ఐస్ క్రీమ్స్ తో పాటు చాక్లెట్స్ లో  పిల్లలకు గంజాయి వంటి మత్తు పదార్థాలు కుడా అమ్ముతూ ఉంటాడు .

వాటిని తిన్న పిల్లల ఆరోపోగ్యం పాడయ్యి జబ్బుల పాలు అయ్యేవాళ్ళు .

# రోబో కథలు




ఒకరోజు రాము ఐస్ క్రీం బందియా తను పిల్లలకు మత్తు చాక్లెట్లు అమ్మటం కళ్ళారా చుస్తాడు .ఎలాగైనా అతన్ని పోలీసులకు పట్టించాలి అనుకున్నాడు .



అదే విషయాన్ని తన స్నేహుతుడైనా రోబోకు చెప్పాడు . రోబో వెంటనే అతని సంగతి తేలుద్దాం అని చెప్పి , ఇద్దరు కలసి పోలీస్ లను తీసుకుని ఐస్ కరీం బండి దగ్గరకు వెళ్ళారు .




రోబో ఐస్ క్రీం బండి దగ్గరకు వచ్చి తన ఎక్స్ రే కళ్ళతో స్కాన్ చేసి బండిలో ఉన్న మత్తు పదార్ధాలన్నితిని పోలీసులకు చూపించింది .

వెంటనే పోలీసులు ఐస్ క్రీం బండి అతన్ని అరెస్టు చేసి రాముకు , రోబోకు అభినందనలు తెలిపారు .

# విక్రమార్క భేతాళ కథలు






## ఆస్తీకుని జననం

పట్టువదలని విక్రమార్కుడు మరలా స్మశానం చేరుకుని చెట్టుపైన ఉన్న బేతాళుని బంధించి తనభుజంపైన చేర్చుకుని మౌనంగా నడవసాగాడు.

శవాన్ని ఆవహించిఉన్నబేతాళుడు "భళా విక్రమార్క నీపట్టుదల మెచ్చదగినది. నాకు ఆస్తీకుని జననం గురించి తెలుసుకోవాలనిఉన్నది సకలకళావల్లభుడవైన నీవు నాకు తెలియజేయి తెలిసిచెప్పకపోయావో మరణిస్తావు "అన్నాడు.

" బేతాళా జరాత్కారుడు బ్రహ్మచర్య నియమంతో తపోదీక్షకొనసాగిస్తూ అరణ్యాలలో పయనిస్తుండగా,కొందరు ఒక చెట్టుకొమ్మకు తల్లకిందులుగా వేళ్లాడుతూ కనిపించారు.వారివద్దకువెళ్లి "ఎవరుమీరు ఎందుకు ఇలాఉన్నారు" అన్నాడు.

"నాయనా మేము నీపూర్వీకులం నీవు వివాహం చేసుకుని సంతానాన్ని పొందితే మాకు స్వర్గం ప్రాప్తిస్తుంది"అన్నారువాళ్లంతా.

"మీకు ఈబాధ త్వరలో తప్పుతుంది.నాపేరు కలిగిన యువతినే వివాహం చేసుకోవాలి అనె నియమం కలిగిఉన్నాను "అంటూ తనపేరు కలిగిన యువతిని అన్వేషిస్తూ ఉన్నాడు.

# భేతాళ కథలు



ఒక రోజు ఓ యువతి తో వచ్చిన యువకుడు జరత్కారుని దర్శించి నమస్కరించి"మహానుభావ నేను నాగజాతి రాజును నాపేరు వాసుకి ఈమెనాసోదరి "జరత్కారువు" తమరు నాసోదరిని వివాహంచేసుకుని ఇరువంశాలను ఉద్ధరించండి"అన్నాడు వినయంగా.

అంగీకరించి ఆమెను వివాహం చేసుకున్నజరత్కారుడు మెదటిరోజు"దేవి నేటినుండి నామనసు కువ్యెతిరేకంగా,నన్నునొప్పించేలా నీవు ప్రవర్తిస్తే ఆక్షణమే నిన్ను వదలి వెళతాను"అన్నాడు.

"అలాగే స్వామి "అన్నది ఆమె.కాలక్రమంలో జరాత్కారువు గర్భవతి అయింది. ఒక రోజు బాగా అలసిన జరత్కారుడు ఓచెట్టునీడన తనభార్య తొడపై తలపెట్టి ,సాయంకాలం ఆదమరచి నిద్రపోసాగాడు. కొంతసేపటికి సూర్యుడు పడమటికనుమల కు చేరువకాబోతున్నాడు.అదిచూసినఆమె తనపతి సంధ్యాసమయంలో జరుపవలసిన వేదవిహిత కర్మలకు ధర్మ లోపంఏర్పడుతుంది.కాని నిద్రలేపితే కోపగించుకుంటారని భయపడుతూనే జరత్కారుని నిద్రలేపింది.

సుఖ నిద్రకు భంగంవాటిల్లడంతో కోపంగా"నాకు నిద్రాభంగం ఎందుకు కలిగించావు" అన్నాడు."స్వామి సంధ్యాసమయం అయింది.తమరు విధ్యుక్తకర్మలు జరపాలి కదా"అన్నది.

"వెర్రిదానా నేనునిద్రపోతుండగా అస్తమించడానికి సూర్యునికి ఎన్నిగుండెలుకావాలి! నాభార్యవై ఉండి ఈమాత్రం గ్రహించలేకపోయి నన్ను అవమానించావు. కనుక నానియమం ప్రకారం నిన్ను వదలివేస్తున్నాను. అయితే యింతకాలం నీవు నాపట్లచేసిన సేవలు నాకెంతోసంతోషాన్నికలిగించాయి.నీకు సూర్యసమప్రభావుడైన పుత్రుడు జన్మిస్తాడు వానికి ఆస్తీకుడు అనేపేరుపెట్టు ఉభయుల వంశాలను ఉద్ధరిస్తాడు.నువ్వు నీఅన్నవద్దకువెళ్లు"అనిచెప్పి తనదారిన తానువెళ్లిపోయాడు.

అలాజన్మించిన ఆస్తీకుడు జనమేజయ మహారాజు ఆరంభించిన సర్పయాగాన్ని ఆపి తనతల్లి తరపు బంధువులైన నాగజాతిని రక్షించాడు " అన్నాడు విక్రమార్కుడు.

అతనికి మౌనభగంకావడంతో శవంతోససహ మాయమైన బేతాళుడు మరలా చెట్టుపైకిచేరాడు.

పట్టువదలని విక్రమార్కుడు బేతాళునికై మరలా వెనుతిరిగాడు.

★★★★



## కథ



# పిచ్చమ్మ పంపకం

పెరవలి గ్రామం లో ఉండే పిచ్చమ్మ కి రెండు ఎకరాల కొబ్బరి తోట, రెండు గేదెలు ఉన్నాయి.. కష్టపడే తత్వం పిచ్చమ్మ ది. ఎంతో పొదుపుగా ఉంటూ అరెకరం కొబ్బరి తోట ని రెండెకరాల కి పెంచింది.పిచ్చమ్మ కి పిల్లలు లేరు.. తన అవసరాలకు ఖర్చు పెట్టుకోగా మిగిలిన ఆదాయాన్ని కొంత దానధర్మాలకు కొంత అనాథ ఆశ్రమాలకు విరాళాలుగా ఇచ్చేది. ఈమధ్య పిచ్చమ్మ ముసలిది అయిపోవడంతో తన తర్వాత కొబ్బరి తోట ఎవరికి ఇవ్వాలి? తన తోటను పుచ్చుకున్న వాళ్ళు నిజాయితీగా కష్టించి పని చేసి దానిని వృద్ధి చేస్తారో లేదో. వచ్చిన ఆదాయంలో కొంత భాగాన్నైనా దానధర్మాలు చేస్తారో లేదౌఅనే దిగులు పట్టుకుంది . ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చింది. బంధువులు ఎవరు తన ఆస్తిని కాపాడలేరు అని నిర్ణయించుకుని తన దగర నమ్మకంగా పనిచేసే పెద్దయ్య, చిన్నయ్య లను పరీక్షించి వారిద్దరిలో ఒకరిని తోటకు యజమానిని చెయ్యాలని అనుకుంది.

ఒకరోజు వారిద్దరిని పిలిచి" ఊరవతల నున్న శివాలయానికి ఓ స్వామీజీ వచ్చారు. ఆయన దర్శనం కోసం వెళ్ళినప్పుడు మన తోటలో నిధి ఉందని, అందులో నగలు, నాణేలు ఉన్నాయని చెప్పారు. నిధి కోసం తవ్వే పనిని మీ ఇద్దరికీ అప్పగించాను. రేపు ఉదయాన్నే వచ్చి సాయంత్రానికి పనిపూర్తి చేస్తే టౌన్ లో సినిమా చూడడానికి డబ్బులు ఇస్తాను. పని మొదలెట్టండి"అని చెప్పింది.

సినిమా అనేసరికి ఉత్సాహంగా చిన్నయ్య, పెద్దయ్య గునపాలు, పారలు పట్టుకుని తోటకు బయలుదేరారు. మధ్యాహ్నం వరకు తోటంతా ఉత్సాహంగా తవ్వారు. ఎక్కడా నిధి కనబడలేదు. ఇంకా తవ్వాలని చెప్పింది పిచ్చమ్మ. సాయంత్రం అయ్యే సరికి నిధి దొరకలేదు సరికదా వాళ్ళిద్దరూ నీరస పడ్డారు. చిన్నయ్య మనసు సినిమా మీదకి పోయింది. పిచ్చమ్మ దగ్గరకు వెళ్లి నిధి కనబడలేదు. సాయంత్రం అయిపోయింది. సినిమా కి డబ్బులు ఇస్తారా అన్నాడు. "అయ్యో అవునా మరి స్వామీజీ నిధి ఉంది అన్నారు కదా అంటూ ఇద్దరి డబ్బులు చిన్నయ్య

కే ఇవ్వబోయింది పిచ్చమ్మ. తనకు రావలసినవి మాత్రమే తీసుకుని వెళ్ళిపోయాడు చిన్నయ్య. పెద్దయ్య మాత్రం చీకటి పడ్డా తవ్వుతూనే ఉన్నాడు. ఇంతలో గునపానికి ఠంగుమన్న శబ్దం రావడంతో మరింత లోతుగా తవ్వాడు .అక్కడ మూత బిగించి ఉన్న రాగి బిందె కనబడింది. దాన్ని తెచ్చి ఇచ్చాడు పిచ్చమ్మ కి." అమ్మా ఇదిగో ఇది దొరికింది. నాకు రావలసిన డబ్బులు ఇవ్వండి."అన్నాడు.పిచ్చమ్మ అతనికి రావాల్సిన డబ్బులు ఇచ్చింది. "అమ్మా తోట తవ్వేటప్పుడు చాలా కొబ్బరికాయలు రాలాయమ్మా శివాలయంలో ఇచ్చి రమ్మంటారా అక్కడ స్వామి దర్శనానికి వచ్చే వారికి చేసే వంటలలో ఉపయోగిస్తారు కదా" అన్నాడు. సరేనంది పిచ్చమ్మ. నిజానికి చిన్నయ్యకి కష్టపడే తత్వం ఉన్నా జల్సాల మీద  ధ్యాస ఎక్కువ. కానీ పెద్దయ్య అప్పగించిన పని అయ్యేవరకు అతని ధ్యాస పనిమీదే ఉంటుంది. అంతేకాక ఎంతో కొంత దానం చేసే బుద్ధి కూడా ఉంది అతనికి.రాగి బిందె లో రాళ్ళు నింపి స్వామీజీ పేరు చెప్పి తానే తోటలో పాతి పెట్టించినా అందులో ఏముందో కూడా చూడకుండా నిజాయితీతో పాటు, కష్టపడి పనిచేసి నిధిని తెచ్చి ఇచ్చిన పెద్దయ్య కే కొబ్బరి తోట బాధ్యతను అప్పగించి నిశ్చింతగా ఉంది పిచ్చమ్మ. పాడి గేదెల బాధ్యతను మాత్రం చిన్నయ్యకు  అప్పగించింది.


**-గంటి ఉషాబాల**

★★★

## చూపించాల్సిన సినిమా

ఇవాల్టి రోజున ఎటువంటి సినిమాలు వస్తున్నాయో అందరికి తెలిసిందే , వాటి వాటిని చూసి పిల్లలు ఏమి నేర్చుకుంటున్నారో కూడా అందరికి తెలుసు . సినిమా చెడ్డది కాదు .మంచి సినిమా పిల్లలకు చూపిస్తే దానివల్ల ఎంతో ప్రయోజనం కుడా ఉంటుంది . అందుకే ఇక్కడ మంచి సినిమాలను పరిచయం చేస్తున్నాము .

. పాపం పసివాడు వి. రామచంద్రరావు దర్శకత్వంలో 1972 సెప్టెంబరు 29న విడుదలైన చిత్రం. ఇందులో ఎస్. వి. రంగారావు, దేవిక, మాస్టర్ రాము ముఖ్యపాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని అట్లూరి శేషగిరిరావు శ్రీలక్ష్మీ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మించాడు. కథ, చిత్రానువాదం, మాటలు గొల్లపూడి మారుతీరావు అందించాడు. చెళ్ళపిళ్ళ సత్యం సంగీతం దర్శకత్వం వహించాడు.1969లో దక్షిణాఫ్రికా చలన చిత్రమైన లాస్ట్ ఇన్ ది డెసర్ట్" (Lost in the Desert [en]) అనే చిత్రానికి ఇది పునర్నిర్మాణం. విదేశాల్లో చికిత్స కోసం పైలట్ అయిన మేనమామతో కలిసి ఛార్టర్ విమానంలో బయలు దేరిన ఒక చిన్న పిల్లవాడు, విధివశాత్తూ విమానం కూలిపోయి ఎడారి పాలవుతాడు. ఆ విపత్కర పరిస్థితులను ఎదుర్కొని తిరిగి తన తల్లిదండ్రులను ఎలా చేరుకున్నాడన్నది ఈ చిత్ర కథాంశం.




ఆగర్భ శ్రీమంతుడైన వేణుగోపాలరావు, జానకి దంపతులకు సంతానం లేనిది ఒకటే లోటు. అదే కుటుంబంలో వేణుగోపాలరావు తమ్ముడు నరసింహం బాధ్యతలు తెలియకుండా తిరుగుతుంటాడు. మరో వైపు ఆయన అక్కయ్యలుగా చెప్పుకునే దుర్గమ్మ, సుబ్బమ్మ తమ పిల్లలతో సహా ఆ ఇంట్లోనే తిష్టవేసుకుని కూర్చుని ఉంటారు. వీళ్ళందరికీ వేణుగోపాలరావు ఆస్తి మీద కన్ను ఉంటుంది. జానకి తమ్ముడైన పతి వీరందరి ప్రవర్తన గురించి వేణుగోపాలరావుకు చెప్పి హెచ్చరిస్తూనే ఉంటాడు. కొంతకాలానికి జానకి గర్భవతి అవుతుంది. ఆ బిడ్డ కడుపులో ఉండగానే చంపాలని వీరందరూ కలిసి ప్రయత్నాలు చేస్తారు. అలా ఒక ప్రయత్నంలో జానకి మెట్ల మీద నుంచి పడిపోతుంది. కానీ వైద్యులు ఆమెను, బిడ్డనూ బతికిస్తారు. కానీ జానకిని మాత్రం జాగ్రత్తగా చూసుకోమనీ, ఆమెను చలి ప్రదేశాలకు తీసుకువెళ్ళకూడదని చెబుతాడు వైద్యుడు.ఆ దంపతులు తమ కొడుక్కి గోపి అని పేరు పెట్టుకుని గారాబంగా పెంచుకుంటూ ఉంటారు. ఇంతలో హఠాత్తుగా ఆ పిల్లవాడికి క్షయ వ్యాధి ఉందని తెలుస్తుంది. వైద్యులు అతన్ని మంచి వైద్య సదుపాయాలున్న స్విట్జర్లాండుకు తీసుకువెళ్ళమని చెబుతాడు. జానకి అక్కడికి వెళ్ళే వీలులేకపోవడంతో పతి తన మేనల్లుడిని తీసుకుని ఛార్టర్ విమానంలో ముందుగా ఢిల్లీ వెళ్ళి అక్కడి నుంచి స్విట్జర్లాండుకు వెళ్ళాలని అనుకుంటారు. కానీ ఢిల్లీ వెళ్ళక మునుపే పతికి గుండె నొప్పితో విమానాన్ని ఒక ఎడారి ప్రాంతంలో అత్యవసరంగా దింపేసి మరణిస్తాడు. ఈ ప్రమాదాన్ని గురించి తెలుసుకున్న వేణుగోపాలరావు విమానం పడిపోయిన ప్రదేశం గురించి తెలుసుకోవడానికి ప్రయత్నిస్తుంటాడు. విమానం ప్రమాదవశాత్తూ కాలిపోవడంతో గోపి తనతో ఉన్న కుక్కపిల్లను తీసుకుని తనకు తోచిన దారిన బయటకు వెళ్ళాలని ప్రయత్నిస్తాడు. దారిలో అతనికి అనేక ఆటంకాలు ఎదురవుతాయి. ఒక పాము విషం చిమ్మడంతో అతను కంటి చూపు కోల్పోతాడు. తర్వాత ఒక తేలు కాటేయడంతో స్పృహ తప్పి పడిపోతాడు. ఆ స్థితిలో కొంతమంది కోయదొరలు తమ గూడేనికి తీసుకెళ్ళి చికిత్స చేసి బతికిస్తారు.బాబు దొరికాడన్న సంగతి నరసింహానికి తెలిసి ఎలాగైనా అతన్ని అంతమొందించాలని అన్నకు చెప్పకుండా బయలుదేరతాడు. ఈ విషయం ఆలస్యంగా తెలుసుకున్న వేణుగోపాలరావు భార్యతో కలిసి వెళ్ళి తమ బిడ్డను కలుసుకుంటారు. అతన్ని చంపాలనుకున్న నరసింహం ప్రమాదవశాత్తూ కార్చిచ్చులో చిక్కుకుని మరణిస్తాడు.



# వండర్ కిడ్స్





## వండర్ కిడ్స్

మెడ నిండా మెడల్స్ .. ఇంటి నిండా మెమెంటోలు, ఎటూ చూసినా ప్రశంసా పత్రాలు ఇవన్ని ఆ బుడతడి ప్రతిభకు దక్కిన పురస్కారాలు. ముద్దుగా కనిపిస్తున్న ఈ బాలుడు కాదు కాదు.. వండర్ కిడ్ పేరు విరాజ్. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని భవనీనగర్ కు చెందిన నీటి పారుదల శాఖ ఉద్యోగి శ్రీధర్, శ్రావణి దంపతుల కుమారుడు విరాజ్. ఈ బుడ్డోడు 2021 సెప్టెంబర్ 7న జన్మించాడు. విరాజ్ పెరిగి మాటలు నేర్చుకుంటున్న సమయంలో తల్లిదండ్రులు చెప్పిన మాటలను అలాగే తిరిగి చెప్పేవాడు. దీంతో తల్లిదండ్రులు విరాజ్‌కు పద్యాలు, ఇంగ్లీషు పదాలు నేర్పించడం స్టార్ట్ చేశారు. అయితే వారు చెప్పిన పద్యాలు, పదాలను గుర్తుపెట్టుకొని కరెక్ట్‌గా చెప్పేవాడు విరాజ్. దీంతో విరాజ్ ఐక్యూను గుర్తించిన తల్లిదండ్రులు పద్యాలు, కథలు నేర్పించారు. నిద్రలో అడిగినా గుర్తు పెట్టుకుని నేర్చుకున్నవి తిరిగి చెప్పడంతో.. తల్లదండ్రులు వివిధ సంస్థలను సంప్రదించారు. అక్కడ విరాజ్ జ్ఞాపక శక్తిని పరీక్షించిన సదరు సంస్థలు అనేక అవార్డులు, జ్ఞాపికలు అందించారు. ఇలా కేవలం మూడున్నరేళ్ల వయస్సులోనే విరాజ్ అనేక పురస్కాలు అందుకొని ఇందూరు వండర్ కిండ్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక ఈ బుడ్డోడి నైపుణ్యాన్ని గుర్తించిన ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు విరాజ్‌ను పరీక్షించారు. వారు పెట్టిన టెస్ట్‌లో విరాజ్ 16 శ్లోకాలు, 14 ఆంగ్ల పద్యాలు, 20 ఆంగ్ల పదాలు, మానవ శరీరంలోని భాగాల పేర్లు, 13 చిహ్నాలు, 11 రంగులు, 22 యాక్షన్స్, పండ్లు, కూరగాయలు, పక్షుల పేర్లు, జంతులవు పేర్లు, నెలలు, వారాల పేర్లును అవలీలగా చెప్పేశాడు. దీంతో మూడేళ్ల 2నెలల వయస్సులో ఇండియన్ బుక్ ఆఫ్ రీకార్డులో చోటు దక్కించుకున్నాడు. ఇదే కాకుండా శ్లోకాలు, జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలకు కూడా అవలీలగా సమాధానం చెప్పి బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులోనూ చోటు సంపాధించాడు. అసాధారణ జ్ఞాపకశక్తితో కలాం వరల్డ్ రికార్డును సైతం చెజిక్కించుకున్నాడు.

కేవలం మూడున్నరేళ్ల వయస్సు ఉన్న విరాజ్ గత ఐదు నెలల వ్యవధిలో అనేక పురస్కారాలు, ప్రశంసా పత్రాలు అందుకున్నాడు. ఇదే కాకుండా తన అసాధారణ జ్ఞాపకశక్తితో విరాజ్ సూపర్ కిడ్ అవార్డును కూడా దక్కించుకున్నాడు. ఇంటర్నేషనల్ స్టార్ కిడ్,. టీటీహెచ్ నేషనల్ లెవల్ కాంటెస్టులోను పాల్గొని ప్రతిభ కనబరిచాడు. శ్లోకా కాంటెస్టులో.. సాంస్కతిక కళాక్షేత్రం విరాజ్‌ను ప్రథమ బహుమతితో సత్కరించింది. చిన్న వయస్సులో తమ కుమారుడు విరాజ్ సాధించిన విజయాలు చూసి.. తల్లిదండ్రులు ఊబ్బితబ్బె పోతున్నారు. తన జ్ఞాపకశక్తితో సూపర్ కిడ్ గా గుర్తింపు సాధించడం గర్వంగా ఉందని చెబుతున్నారు. ★★★




# అంగదుడు

రామాయణంలో అంగదుడు ఒక ముఖ్య పాత్ర. ఇతను వానరుడైన వాలి కుమారుడు. ఇతని తల్లి తార. వాలిని రాముడు చంపాక సుగ్రీవుడు రాజు అయినప్పుడు అంగదుడు యువరాజయ్యాడు. అంగదుణ్ణి రావణుని వద్దకు చివరి రాయబారిగా పంపుతారు. అంగద రాయబారం రామాయణంలో ఒక ముఖ్య ఘట్టం. రామరావణ యుద్ధంలో ఇతడు రావణుని సేనాధిపతి అయిన మహాకాయుడు అనే రాక్షసుని చంపాడు. జగన్నాధ మహాత్మ్యం అనే కావ్యంలో శ్రీరాముని ఆజ్ఞ వల్ల అంగదుడు ద్వాపర యుగం లో కృష్ణావతార కాలంలో బోయ వాడుగా పుట్టాడు. ఇతడు వేసిన బాణం ములికి పాదం లో గుచ్చుకొని శ్రీ కృష్ణ నిర్యాణం జరిగింది. వాలిని నిష్కారణంగా చంపిన పాపం శ్రీ రాముడికి కృష్ణావతారంలో ఈ రకంగా శాపమైంది.

వాల్మీకి రామాయణంలో అంగదుని పాత్రను ఎంతో వీరుడు, శూరుడు, కార్య నిర్వాహకుడు, కర్తవ్య దీక్షాపరునిగా చిత్రించాడు. సీతను వెతకడానికి దక్షిణ దిశకు వెళ్ళిన జాంబవంత, హనుమదాధి మహావీరుల బృందానికి అంగదుడు నాయకుడు. అన్వేషణ దాదాపు విఫలమైందని భావించి, ప్రాయోపవేశానికి సిద్ధమైనపుడు మాత్రం నిస్పృహతో అంగదుడు సుగ్రీవుని విమర్శిస్తాడు. అది తప్పితే మిగిలిన అన్ని సందర్భాలలోను అతని రాజ భక్తి, రామకార్యం పట్ల నిరతి చాలా దృఢంగా ప్రదర్శించాడు.

యుద్ధానికి ముందు చివరి యత్నంగా రావణుని వద్దకు రాయబారిగా రాముడు అంగదుని పంపాడు. సీతను రామునికి అప్పగించి యుద్ధం మానుకొని తన వంశాన్ని రక్షించుకోమని అంగదుడు రావణునికి చెప్పాడు కాని రావణుడు సమ్మతించలేదు. నలుగురు రాక్షసులు అంగదుని పట్టుకొనబోగా అంగదుడు వారిని తన బాహువులలో బిగబట్టి వారితో సహా పైకెగిరి, రావణుని సౌధాగ్రాన్ని కాలితో తన్ని ఎగిరి కపిసేన మధ్యకు వచ్చిపడ్డాడు.దీనినే అంగద రాయబారం అంటారు.

లంకా యుద్ధంలో అంగదుడు అసమానమైన ధైర్య పరాక్రమాలను ప్రదర్శించాడు. అనేక రాక్షసులను హతమార్చాడు. విపత్కాలంలో వానర సేనకు ధైర్యం చెప్పాడు. గొప్ప రాక్షస మహావీరులు అంగదుని చేత హతమయ్యారు. రెండవరోజు యుద్ధంలో వజ్రదంష్ట్రుడు అనే రాక్షస వీరుడు భీకరంగా వానరసేనపైబడి వారిని

# ధారావాహిక

చంపేయసాగాడు. అపుడు అంగదుడు అతనిని నిలువరించాడు. వారిద్దరూ భీకరంగా యుద్ధం చేశారు. చివరకు అంగదుడు వజ్రదంష్ట్రుని తల నరికేశాడు.

కుంభకర్ణుడు యుద్ధం చేసేటపుడు వానరసేన కకావికలై పోతుండగా వారికి ధైర్యం చెప్పి అంగదుడు యుద్ధానికి ప్రోత్సహించాడు. స్వయంగా కుంభకర్ణుని నిలువరించడానికి ప్రయత్నించాడు. అంగదుడి పిడి దెబ్బకు కుంభకర్ణుడు మూర్ఛిల్లాడు కాని అంతలోనే తేరుకొని అంగదుడిని ఒక్కపోటు పొడిచాడు. దానితో అంగదుడు తెలివి తప్పిపడిపోయాడు. తరువాత కుంభకర్ణుడు రామలక్ష్మణుల బాణాలతో మరణించాడు. కుంభకర్ణుడి మరణం తరువాత త్రిశిరుడు, దేవాంతకుడు, నరాంతకుడు, అతికాయుడు వంటి మహారాక్షస వీరులు యుద్ధానికి బయలుదేరారు. వారిలో నరాంతకుడు అంగదునితో భీకరమైన యుద్ధం చేసి అంగదునిచేత మరణించాడు. ఇంద్రజిత్తు మరణం తరువాత యుద్ధానికి వచ్చిన మహాపార్శ్వుడు కూడా అంగదునిచేతనే మరణించాడు. రామ రావణ సంగ్రామం లో అంగదుడు వీరోచితంగా పోరాడాడు. రావణ సేనాధి పతిని మహా కాయుడిని అంగదుడు హత మార్చాడు. సైన్యం బలహీనమై పోతుండగా రావణుడు మహా హోమం చేయటం ప్రారంభించాడు. ఇది తెలుసుకొన్న రాముడు అంగదుడు మొదలైన వారిని హోమ భంగం చేయమని పంపాడు. రావణుని అంతఃపురానికి వెళ్ళిన అంగదుడు అతిగా దుఃఖిస్తున్న రావణ పత్ని మండోదరి జుట్టు పట్టుకొని ఈడ్చి తెచ్చి రావణుని ముందు పడేశాడు. విచలితుడైన రాక్షస రాజు హోమం మానేసి భార్యను రక్షించుకోవాలన్న తపనతో మళ్ళీ యుద్ధానికి వచ్చాడు. రావణ సంహారం అయిన తర్వాతా సుగ్రీవుడు



శ్రీరాముని తో అయోధ్యకు వెళ్లాడు అప్పుడు అంగదుడే కిష్కింధకు రాజైనాడు .

వచ్చే నెల మరో వీరుడి కథ తో కలుద్దాం ...



సుమబాల
పిల్లల మాస పత్రిక



# శివాజీ

1666లో ఔరంగజేబు తన యాభయ్యవ పుట్టినరోజు సందర్భంగా శివాజీని, అతని ఆరేళ్ళ కొడుకు శంభాజీని ఆగ్రాకు అహ్వానించాడు. సభలో శివాజీని సైనికాధికారుల వెనుక నిలబెట్టి అవమానపరిచాడు. ఇది సహించలేని శివాజీ బయట వెళ్తుండగా భటులు చుట్టుముట్టి శివాజీ ఉంటున్న అతిథి గృహానికి తీసుకెళ్ళి అక్కడే బందీ చేశారు.

ఔరంగజేబు మొదట శివాజీని చంపాలనుకున్నా, దానివల్ల మరాఠాలు ఒక్కసారిగా చెలరేగుతారని తెలుసుకొని శివాజీని బందీగా ఉంచాలని నిశ్చయించాడు. తన కొడుకుతో బందీగా ఉన్న శివాజీ ఎలాగయినా తప్పించుకోవాలని ప్రయత్నించసాగాడు. ప్రతిరోజు తాను ఏరికోరి సమకూర్చిన పళ్ళను ఆగ్రాలోని సాధువులకు, గుడులకు, ఫకీర్లకు పంపించేలా అనుమతి తీసుకున్నాడు. కొన్ని నెలలపాటు పళ్ళ బుట్టలు పంపించిన తర్వాత తాను పనిమనిషిగా మారువేషం వేసుకొని కొడుకును బుట్టలో పెట్టుకొని తప్పించుకున్నాడు. శివాజీ, శంభాజీ ఇద్దరూ పళ్ళబుట్టల్లో దాక్కుని తప్పించుకొన్నారని ఒక వాదన.

తప్పించుకున్న తర్వాత శివాజీ రాయఘర్ చేరుకున్నాడు.ఆ తర్వాత రెండు సంవత్సరముల వరకు శివాజీ మోఘులులపై ఎటువంటి సైనిక చర్యకు దిగకుండా పురంధర్ సంధికి కట్టుబడి ఉన్నాడు.మువ్వాజం అనే దక్కన్ రాష్ట్ర పాలకుడి సలహా మేరకు ఔరంగజేబు, శివాజీ ని రాజుగా గుర్తించాడు.కొన్ని రోజులకు ఈ శాంతి ఒప్పందం పటాపంచాలైనది.మొఘులు సైనాధిపతులు మహాబత్ ఖాన్,బహుదూర్ ఖాన్, దిలేవార్ ఖాన్ లు మూకుమ్మడిగా శివాజీ పై దాడి చేశారు కానీ వారి ఎత్తులు పారలేదు. శివాజీతో యుద్ధంలో వారు ఘోర పరాజయం పొందారు. శివాజీ జీవిత చరిత్రలో ముఖ్యమైన విజయంగా దీన్ని పేర్కొనవచ్చు.

అప్పటికే శివాజీ ప్రాబల్యం తగ్గడం వల్ల, మొఘులులు మరిన్ని యుద్ధాలలో పాల్గొంటూ ఉండడంవల్ల ఔరంగజేబు శివాజీనుండి ముప్పు ఉండదని భావించి పెద్దగా పట్టించుకోలేదు. శివాజీ ఎక్కువ ప్రాచుర్యంపోందేలా కాకుండా రహస్యంగా తన కార్యకలాపాలు నిర్వహించడం మొదలుపెట్టాడు. 1674 నాటికి లక్ష మంది సుశిక్షితులయిన సైన్యాన్ని, ఆయుధాలు, అశ్వాలు, నౌకా వ్యవస్థను సమకూర్చుకున్నాడు. 1670 జనవరి

# ధారావాహిక

నుండి మొఘల్ కోటల పైన దాడులు చేసి సొంతం చేసుకోవడం మొదలు పెట్టాడు. అలుపెరగని యుద్ధాలతో అలసిపోవడం, సరి అయిన సైన్యం లేకపోవడం, ఖజానా ఖాళీ కావడంతో మొఘల్ సైన్యం శివాజీని ఎదుర్కొనలేకపోయింది.

శివాజీ ఎన్నో కోటలను సులువుగా స్వాధీనం చేసుకున్నా, పూణే దగ్గర ఉన్న కొండన కోట స్వాధీనం కాలేదు. ఆకోటను ఉదయ్‌భాన్ రాథోడ్ అనే రాజపుతృడు పరిరక్షిస్తుండడమే కారణం. దుర్భేధ్యమయిన ఆ కోట చుట్టూ ఎప్పుడూ సైనికులు పహారా కాస్తుండడంతో శివాజీ తనదగ్గర అత్యంత గొప్ప సైనికాధికారిగా పేరు తెచ్చుకొన్ని తానాజీ మలుసారేకి ఆ కోట స్వాధీనం చెసుకొని బాధ్యత అప్పగించాడు.

తానాజీ తన అనుచరులతో రహస్యంగా ఆ కోటను కొద్దిరోజులపాటు క్షుణ్ణంగా అధ్యయనం చేసాడు. అన్ని ప్రధాన ద్వారాల్లో కట్టుదిట్టమయిన సైన్యం ఉంది. చివరగా కోటకు ఒకవైపు ఉన్న ఒక కొండ తానాజీని ఆకర్షించింది. ఆ కొండ చాలా ఏటవాలుగా ఉండడంతో సైన్యం ఆ కొండ ఎక్కడం అసాధ్యం. అప్పుడు తానాజీ 'యశ్వంతి ' అనే పేరుకల ఉడుముకు తాడు కట్టి కొండ పైకి విసిరాడు. తాడు సహాయంతో పైకి వెళ్ళినవారు అందించిన తాళ్ళను పట్టుకొని సైన్యం కోటలోకి చేరుకొంది. చరిత్రలో యుద్ధంలో ఉడుమును ఉపయోగించడం ఇదే ప్రథమం అనుకోవచ్చు.

అంతలో తానాజీ సోదరుడు సూర్యాజీ కోట ముఖద్వారంపైన దాడి చేసాడు. మారాఠాలకు రాజపుత్రులకు జరిగిన భీకరపోరులో మరాఠాలు గెలిచినా తానాజీ మరణించాడు. ఈ వార్త విన్న శివాజీ 'కోటను గెలిచాము కానీ సింహాన్ని పోగొట్టుకొన్నాము ' అన్నాడు. సింహంవలె పోరాడిన తానాజీ గౌరవార్థం కొండన కోట పేరును సింహఘడ్‌గా మార్చాడు. జూన్ 6, 1674న రాయఘడ్ కోటలో వేద పఠనాల మధ్య శివాజీని క్షత్రియరాజులందరికీఅధిపతిగా కీర్తిస్తూ 'ఛత్రపతి ' అని బిరుదును ప్రదానం చేసారు. కొన్నాళ్ళకు 50,000 బలగంతో దక్షిణ రాష్ట్రాల దండయాత్రచేసి వెల్లూరు, గింగీలను సొంతం చేసుకున్నాడు. 27 ఏళ్ళపాటు యుద్ధాలలో గడిపి హిందూ రాజులకు ఆదర్శంగా నిలిచి సువిశాల మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పిన ఛత్రపతి



శివాజీ మూడు వారాలు తీవ్ర జ్వరంతో బాధపడి ఏప్రిల్ 3, 1680 న మధ్యాహ్నం 12 గడియలకు రాయఘడ్ కోటలో మరణించాడు.

శివాజీ పెద్దకొడుకయిన శంభాజీ తర్వాత రాజ్యాన్ని చేపట్టి మొఘలులను సమర్థవంతంగా ఎదుర్కొని పరిపాలించాడు.

వచ్చే వారం మరో వీరుని కథ తో కలుద్దాం ...



# తరగతి గదే ఒక ప్రయోగశాల

మీలో  చాల మంది చక్కగా ప్రయోగ శాలలో  సైన్సు ప్రయోగాలను విద్యార్థులకు సులభంగా వివరిస్తూ ఉంటారు . వాటిని అక్షరబద్ధం చెయ్యండి . ఒకటి రెండు బొమ్మలు( ఫోటో తీసి ) కలిపి మాకు పమపండి .ఉత్తమమైన ప్రయోగాన్ని ప్రచురించటమే కాక బహుమతి కూడా గెలుచుకొండి .

మీ పేరు :

పాఠశాల చిరునామా :

ప్రయోగం పేరు :

ప్రయోగం వివరణ :

ప్రయోగం బొమ్మలు :



చివరగా ప్రయోగం మీ సొంతమని హామీ పత్రం తప్పనిసరి . ఎదో ఒక బొమ్మలో మీరు ఉండేటట్లు చుడండి .

మీలో  చాల మంది చక్కగా ప్రయోగ శాలలో  సైన్సు ప్రయోగాలను విద్యార్థులకు సులభంగా వివరిస్తూ ఉంటారు .మీరు కనుక మీ పాఠశాలలో సైన్సు ఎక్సిబిషన్ నిర్వహించే ఉద్దేశ్యం ఉంటె మాకు తెలియ చెయ్యండి . మీకు ప్రోత్సాహం ఇవ్వటమే కాకుండా , మీ ప్రదర్శనకు సంబంధించిన వార్తలను ఫోటోలతో  ఉచితంగా పత్రికలో ప్రచురిస్తాము .

మీ విద్యార్థులకు  ఆధునిక సాంకేతిక అంశాలపై అవగాహనా లేదా ?అటువంటి కార్యక్రమం నిర్వహించాలని అనుకుంటున్నారా ? అయితే మాకు రాయండి , కృత్రిమ మేధ, రాకెట్ ప్రయోగాలు , బయోటెక్నాలజీ ..ఇలా వివధ రంగాలలో నిష్ణాతులైన వారిచే ఉచితంగా అవగాహనా కార్యక్రమం నిర్వహిస్తాము .పూర్తిగా ఉచితం ..ఎటువంటి  రుసుము అవసరం లేదు .

# ప్రయోగశాల

అగ్నిపర్వతం ఎలా తయారు చేయాలి?

మీరు తయారు చేయబోయే అగ్నిపర్వత నమూనా కేవలం ప్రకృతి యొక్క హింస మరియు శక్తి యొక్క అత్యంత ఆకట్టుకునే ప్రదర్శనలలో ఒకదాని యొక్క అనుకరణ మరియు జీవితానికి సాపేక్షంగా తక్కువ ప్రమాదాన్ని కలిగిస్తుంది. అయితే, మీరు సైన్స్ పేరుతో మీ కార్పెట్ మరియు దుస్తులను త్యాగం చేయడాన్ని చూడటానికి సిద్ధంగా లేకుంటే, సాధారణ జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమం. పాఠశాల ప్రాజెక్ట్ కోసం అగ్నిపర్వత నమూనా కోసం దశలవారీగా వివరణాత్మక విధానం క్రింద ఇవ్వబడింది.

పదార్థాలు

పెద్ద ప్లాస్టిక్ శీతల పానీయాల సీసా (మూత తీసివేయబడింది, అందులోని పదార్థాలు వినియోగించబడ్డాయి)

దాదాపు పది చుక్కల ద్రవ డిటర్జెంట్

కొంచెం గోరువెచ్చని నీరు (ఎప్పుడూ, ఎప్పుడూ మరిగే నీటిని ఉపయోగించవద్దు)

చాలా పాత వార్తాపత్రికలు మరియు కొన్ని వాల్‌పేపర్ జిగురు

కొన్ని బేకింగ్ సోడా (బైకార్బోనేట్ ఆఫ్ సోడా)

కొన్ని ఎరుపు ఆహార రంగులు

బలమైన మాల్ట్ వెనిగర్ బాటిల్

విధానం

వార్తాపత్రికను చిన్న ముక్కలుగా చీల్చి, జిగురులో ముంచి, ఫలితంగా వచ్చే పేపియర్ మాచేని ఉపయోగించి అగ్నిపర్వత ఆకారాన్ని నిర్మించండి, బాటిల్ బేస్ నుండి ప్రారంభించి, మీరు ఒక కోన్‌ను సృష్టించే వరకు నిర్మించండి. ఆరనివ్వండి. (మీ అగ్నిపర్వతానికి పెయింటింగ్ వేయడం సిఫార్సు చేయబడింది.)

బాటిల్‌లో సగం గోరువెచ్చని నీటితో నింపి, అంతే మొత్తంలో రెడ్ ఫుడ్ కలరింగ్

జోడించండి.

పది చుక్కల ద్రవ డిటర్జెంట్ జోడించండి.

బేకింగ్ పౌడర్ పుష్కలంగా పోయాలి.

ఆ ప్రాంతం స్పష్టంగా ఉందో లేదో మరియు విలువైన ఏదైనా (దుస్తులు, తివాచీలు, ఫర్నిచర్) రక్షించబడిందో లేదో తనిఖీ చేయండి.


మీ అగ్నిపర్వతం పేలుతున్నప్పుడు చాలా వెనిగర్ పోసి దాక్కోండి.





# బొమ్మకు కథ

ఈ క్రింది బొమ్మకు కథ రాసి పంపండి ఉత్తమమైన కథకు రూ 116 /-బహుమతి పొందండి నిబంధనలు :పది సంవత్సరాల పిల్లలకు మాత్రమే ,కథ కనీసం ప్రింటులో ఒక పేజి రావాలి కథ యుని కోడ్ లో టైపు చేసి పంపాలి ,చేతి రాత కథలు స్వీకరించబడవు పంపవలసిన చిరునామా sumathibalapatrika@gmail.com ఆఖరు తేది :15-02-2026



## బొమ్మలు వేసి పంపండి

### అంశం : దేవాలయం

నిబంధనలు :పది సంవత్సరాల పిల్లలకు మాత్రమే ,A4 సైజు పపెర్ మీద గీసి ఫోటో తీసి పంపండి

తల్లి తండ్రులు , ఉపాధ్యాయులు పిల్లలను పోటిలకు ప్రోత్సహించండి .పోటిలో గెలిచిన వారి ఫోటతో పాటు వారి తల్లి తండ్రుల , ఉపాద్యాయుల వివరాలు కుడా ప్రచురిస్తాము

పంపవలసిన చిరునామా

sumathibalapatrika@gmail.com

ఆఖరు తేది :15-03-2026

## పజిల్:

మూడు సింహాలు , మూడు మేకలు ఒక నది ఒడ్డున ఉన్నాయి .వాటిని పడవ ద్వారా నది అవతలి ఒడ్డుకు చేర్చాలి .

నియమాలు :1. మేకలకంటే సింహాలు ఎక్కువ ఉంటె సింహాలు మేకల్ని తింటాయి


2. పడవలో ముగ్గురు మాత్రమే ప్రయాణించవచ్చు


వివరంగా మీ సమాధానం రాయండి .ఉత్తమ సమాధానానికి 116/– బహుమతి పొందండి .

ఆఖరు తేది :15-03-2026



# అల్లాఉద్దీన్ అద్భుత దీపం





జాఫర్ తానని ఓ పెద్ద
మాంత్రికుడుగా మార్చమని
జినీ భూతాన్ని అడిగాడు



జాఫర్ మంత్రాలు
నేర్చుకుని పెద్ద
నాగు పాముగా
మారిపోయాడు
ఆ తరువాత భూతంగా
మారాడు





# బొమ్మల కథ

ఎవరైతే భూతంగా మారుతారో
వాళ్ళు దీపానికి
బానిసలుగామారతారు
ఆ విషయం తెలియక జాఫర్
దీపంలో బందీగా
మారిపోయాడు





జాస్మిన్ అల్లావుద్దీన్ ను
ఇష్టపడుతున్నానని
తండ్రికి చెప్పగా వారిద్దరికీ
రాజుగారు పెళ్ళి చేసాడు



ఇంక జినీ తో అవసరం
లేక పోవటంతో జినీని
బంధ విముక్తుడిని
చేసాడు అల్లావుద్దీన్





దానితో జినీ హాయిగా
షికార్లు చెయ్యడం
మొదలెట్టాడు

అయిపోయింది

# తేడాలు కనిపెట్టండి



# తప్పులు  కనిపెట్టండి ..





# కనుక్కోండిచూద్దాం

కోతి అరటి పండు చేరుకోటానికి సాయం చెయ్యండి




## తెలుగు పదాలతో ఆట

ఎదురుగా ఉన్న గళ్ళలో సరి అయిన సా తో మొదలయ్యే తెలుగు పదాలతో పూరించండి

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| నెపము | సా | కు | | | | |
| పోలిక | సా | | | | | |
| సముద్రము | సా | | | | | |
| చక్రవర్తి | సా | | | | | |
| ధైర్యంగా చేసేపని | సా | | | | | |
| సమభావము | సా | | | | | |
| పనిముట్లు | సా | | | | | |
| నాసుడి | సా | | | | | |
| సంవత్సరము | సా | | | | | |

# రంగులు వేయండి

